తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 68 పేజీలు : 10+4 వెల : 8.00





## హైకోర్టు అనుమతి

తీసుకొని హిందీ ప్రశ్నాపత్రం బయటికి వెళ్లడానికి కారణమైన నేపథ్యంలో తనను 5 యేళ్ల పాటు డిబార్ చేస్తున్నట్టు డీఈవో ప్రకటించినట్టు విద్యార్థి తెలిపాడు. ఈ నేప థ్యంలో విద్యాశాఖ అధికారుల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విద్యార్థి హరీష్ తండ్రి హైకోర్టులో శనివారం హౌజ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 4న జరిగిన హిందీ పరీక్ష సమయంలో పరీక్షా కేంద్రంలోనికి గోడదూకి వచ్చిన శివకృష్ణ.. పరీక్ష రాస్తున్న హరీష్‌ను భ యపెట్టి ప్రశ్నాపత్రం లాక్కొని.. తన మొబైల్ లో ఫోటో తీసుకున్నాడని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ తరువాత అతను వాట్సాప్‌లో ఇతరులకు పంపించడంతో అదికాస్త వైరల్ అయిందని గుర్తు చేశారు. తన కుమారుడిని భయ పెట్టి, బెదిరించడంతోనే ప్రశ్నాపత్రం ఇచ్చా డని.. తన కుమారుడు ఎలాంటి తప్పు చేయలేదని హరీష్ తండ్రి తన పిటిషన్‌లో వివరించారు. మిగిలిన పరీక్షలను రాయడానికి తన కుమారునికి అనుమతి ఇప్పించి.. తన కుమా రుడి భవిష్యత్‌ను కాపాడాలని కోర్టును అభ్యర్థించారు. పిటిషనర్ వాదనలు విన్న హైకోర్టు.. సోమవారం నుంచి జరిగే పరీక్షలకు హాజరయ్యేందుకు హరీష్‌కు అనుమతివ్వాలని విద్యాశాఖను ఆదేశించింది.

## సింగరేణిలో మహాధర్నా

సంస్థను ప్రైవేట్ పరం చేయడం కేంద్ర ప్రభుత్వానికి సాధ్యం కాదని కూడా చిలక పలుకులు పలికిన నరేంద్ర మోడీ మళ్లి తిరిగి బహిరంగ వేలం పాటలు పెట్టారని, కేంద్ర ప్రభుత్వకుటిలు బట్టబయలు చేశారని ఆయన వివరించారు. ప్రైవేటీకరణ చేస్తే కార్మికుల ప్రయోజనాలు పోయే అవకాశం ఉన్నందున కార్మికులు ఏ స్థాయిలో ఆందోళనలు, పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పుతూ ఎంతటి దీర్ఘ కాలిక పోరాటాలకైనా కార్మికులు సిద్దంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, నాయకులు వడ్డెపల్లి శంకర్, గండ్ర దామోదర్, ఐలి శ్రీనివాస్, శంకర్ నాయక్, మండ రమేష్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు పిటి.స్వామి, పాతపల్లి ఎల్లయ్య, సాగంటి శంకర్, మూల విజయారెడ్డి, అడ్డాల రామస్వామి, తానిపర్తి గోపాల్ రావు, తోడేటి శంకర్ గౌడ్, నడిపల్లి మురళీధర్ రావు, బొడ్డు రవీందర్, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, పెంట రాజేష్, అడ్డాల స్వరూప, రాకం వేణు తదితరులున్నారు. అలాగే కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య సాంస్కృతిక కళాకారులు తెలంగాణ ఉద్యమ పాటలతో ఈ ప్రాంతమంతా ఉత్సాహ పరిచారు.



శనివారం సికింద్రాబాద్‌లో వందేభారత్‌రైలును ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో ప్రధాని మోడీ



ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. చిత్రంలో గవర్నర్ తమిళిసై

# కలిసిరాని కుటుంబపాలన

గుప్పించారు. కేంద్రంలోకి తామొచ్చాక తెలంగాణలో భారీగా అభివృద్ధి జరిగిందని తెలిపారు. తెలంగాణకు కేంద్రం సహకరించడం లేదంటూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను మోడీ ఖండించారు. అభివృద్ధి పనుల్లో కేంద్ర ప్రభుత్వంతో..రాష్ట్రప్రభుత్వం కలిసి రావట్లేదని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర పనుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వ రాలేదన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు విఘాతం కలిగించవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ... దీనివల్ల తెలంగాణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, కేంద్రం అభివృద్ధి పనులు చేపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం బాధపడుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధిని కొందరు అడ్డుకుంటున్నారని అందుకు అభివృద్ధిలో ఆలస్యం జరుగుతోందని చెప్పారు. తెలంగాణలో కుటుంబ పాలన, ఆ కుటుంబ అవినీతి పెరిగిపోతుందని అన్నారు. కుటుంబపాలననుంచి తెలంగాణకు విముక్తి కలగాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ లక్ష్యమని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ప్రారంభమైందని అన్నారు. అవినీతిని అణచివేస్తున్న తనపై పోరాడటానికి అన్ని శక్తులు ఏకమయ్యాయని చెప్పారు. రాష్ట్రంలో కుటుంబ పాలన,అవినీతి రాజ్యమేలుతున్నాయని, తండ్రి,కొడుకు, కుమార్తె.. అంతాఅధికారంలో ఉంటారని, కుటుంబ పాలన కారణంగా అవినీతి పెరుగుతోందన్నారు. కుటుంబ పాలన,అవినీతి వేర్వేరు కాదని, కొంతమంది ప్రగతి నిరోధకులుగా మారారని పేర్కొన్నారు. ప్రజల సొమ్ము అవినీతిపరులకు చేరకుండా చర్యలు తీసుకుంటున్నామని, అవినీతిపరులపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిజాయతీగా పని చేసేవారంటే అవినీతి పరులకు భయం పట్టుకుందని వ్యంగ్యాస్త్రాలుసంధించారు.నిజాయతీగా పనిచేసేవారంటే ఈ కుటుంబ పాలకులకు నచ్చడం లేదని విమర్శించారు. తెలంగాణలో ఉన్న కుటుంబపాలన అన్ని వ్యవస్థలు తన గుప్పిట్లో ఉండాలని భావిస్తున్నారని మండిపడ్డారు.కొందరు వారి స్వలాభం మాత్రమే చూసుకుంటున్నారని, అవినీతి పరులకువ్యతిరేకంగా పోరాడాల్సిందేనని,అవినీతిని ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఎంత పెద్దవారైనా చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందేనని, చట్టపరమైన సంస్థల పనిని అడ్డుకోవద్దన్నారు. విచారణ సంస్థలను బెదిరిస్తున్నారని, అవినీతికి మద్దతు ఇచ్చే కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించగా,కోర్టు వాళ్లకు షాక్ ఇచ్చిందంటూ విచారణ సంస్థల తీరుపై విపక్షాలు సుప్రీంకోర్టుకు వెళ్లడాన్ని తప్పుపట్టారు. నాపై పోరాటానికి అన్ని శక్తులు ఏకమయ్యాయని ఆరోపించారు. నేరుగా రైతులు,విద్యార్థుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని, డిజిటల్ విధానం ద్వారా దళారీ విధానం లేకుండా చేశామన్నారు. అవినీతి పాలనకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందా? లేదా? అని ప్రశ్నించారు. దేశాన్ని అవినీతి నుంచి విముక్తి చేయాలా వద్దా? అవినీతి పరుల విషయంలో చట్టం తనపని తాను చేసుకోవాలా? వద్దా? అని ప్రజలను అడిగారు. ఎక్కడైతే కుటుంబ పాలన ఉంటుందో అక్కడ అవినీతి మొదలవుతుందని చెప్పారు. విచారణ సంస్థలను కూడా బెదిరించే స్థాయికి కుటుంబ పాలకులు వచ్చారని మండిపడ్డారు. కుటుంబ పాలనకు చరమగీతం పలుకుదామని పిలుపునిచ్చారు.సికింద్రాబాద్-తిరుపతి వందే భారత్ రైలు ద్వారా టెక్నాలజీ నుంచి ఆధ్యాత్మిక ప్రాంతానికి కనెక్టివిటీ పెరగనుందని పేర్కొన్నారు. మెట్రో, ఎంఎంటిఎస్ పనులు చేపట్టామని, హైదరాబాద్‌లో ఎంఎంటిఎస్ సేవలు విస్తరిస్తున్నామని తెలిపారు. ఈ రోజు 13 ఎంఎంటిస్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చామని, సామాన్యుల కష్టాలు తీర్చేందుకు ప్రారంభించినట్టు స్పష్టం చేశారు. సికింద్రాబాద్-మహబూబ్‌నగర్ రైల్వే డబ్లింగ్ పనులు పూర్తి చేశామని,తెలంగాణలో హైవే నెట్‌వర్క్‌ను వేగంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధి పనులతో రవాణా సమయం తగ్గడంతో పాటు ట్రాన్స్‌పోర్ట్ సులువుగా అయిందని, పట్టణాలకు కనెక్టివిటీ పెరిగిందన్నారు. హైదరాబాద్-బెంగుళూరు అనుసంధానాన్ని మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణాన్ని భారీగా పెంచుతున్నామన్నారు. తెలంగాణలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం కలిసి రావడం లేదని ఆరోపించారు. తెలంగాణలో 12 లక్షల మందికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం మమ్మల్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. దేశ వ్యాప్తంగా 7 టెక్స్‌టైల్ పార్కులను కేంద్రం ఏర్పాటు చేస్తోందని... తెలంగాణకు ఒకటి కేటాయించామని దీని వల్ల ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని మోడీ తెలిపారు. ఈ నవ భారతంలో దేశ ప్రజల కలలను నిజం చేయడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు. సబ్‌కా వికాస్,సబ్ కా ప్రయాస్,సబ్ కా సాథ్ అనే నినాదంతో సామాన్యులతోనే ఉండి దేశాభివృద్ధికి పాటుపడ్డామని ప్రధాని అన్నారు. 2014 తర్వాత ఈ దేశానికి సంకెళ్ల నుంచి విముక్తి లభించిందని, రాబోయే రోజుల్లో దేశంతో పాటు తెలంగాణకు కూడా మహర్ధశ ఉంటుందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నామని ప్రజలకు మోడీ వివరించారు. తెలంగాణలో అభివృద్ధి ఎలా చేయాలన్నది కేంద్రానికి తెలుసునని, రూ.11వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు.

## యుద్ధ గుర్రాలుగా మారండి

అరవింద్ మీనన్, ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దుగ్యాల ప్రదీప్‌కుమార్, బంగారు శృతి,ఉపాధ్యక్షులు చింతల రాంచంద్రారెడ్డి, డా.మనోహన్‌రెడ్డి,లక్ష్మినారాయణ, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, డా.పద్మ, వేముల అశోక్, ఆకుల విజయతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తరుణ్‌చుగ్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నందున పార్టీ కార్యాక్రమాలను సీరియస్‌గా తీసుకోవాలన్నారు. రాబోయే నవంబరు నుంచి మే వరకు రివర్స్ ప్లాన్ కార్యక్రమాలను రూపొందించుకునేలా రోడ్ మ్యాప్ రెడీ చేయాలన్నారు. అందులో భాగంగా 9,10, 11 తేదీల్లో వివిద మోర్చాలు సమావేశంకావాలన్నారు. మండల స్థాయిలో క్రియాశీలంగా పనిచేస్తున్న వాళ్లేవరు? అంటీముట్టనట్లుగా ఉన్నవాళ్లెవరనే వివరాలు సేకరించి తమకు అందజేయాలని సూచించారు. ఈనెల 15,16 తేదీలో మళ్లీ మోర్చాలతో సమావేశం అవుతామని స్పష్టం చేశారు. బిజెపిరాష్ట్ర అధ్యక్షులు సంజయ్‌కుమార్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పరేడ్ బహిరంగ సభ సక్సెస్ చేసిన వాల్లందరికి అభినందనలుతెలిపారు. కింది స్థాయి నుంచి మోర్చాలను బలోపేతం చేసే దిశగా రోడ్ మ్యాప్ రూపొందించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌లో అహంకారం పెరిగిందని, 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ప్రమాదంలో పడ్డా కనీసం నోరు విప్పడం లేదన్నారు. నిరుద్యోగుల పక్షాన మే నాటికి ఉమ్మడి జిల్లాల్లో భారీ ఎత్తున నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తామన్నారు. అతి త్వరలో 10వేల మందితో వరంగల్ జిల్లాలో నిరుద్యోగు మార్చ్ నిర్వహిస్తామన్నారు.

## వారం - వర్జ్యం

9-4-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
తదియ ఉ.09-09; విశాఖ మ.01-43
వర్జ్యం సా.05-38 ల 07-12
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. సంతాన ప్రాప్తి. రుణాలు లభిస్తాయి.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభాలుంటాయి.

**మిథునం:** విద్యార్థులకు శ్రమ అధికం. రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. రుణాలు తీరుస్తారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలు విడిపోతారు. రుణాలు చేస్తారు.

**కన్య:** వాహన యోగం. సాహితీ సభల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** రుణాలతో ఇబ్బందులుంటాయి. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. శారీరక శ్రమ అధికం.

**మకరం:** వ్యాపారులకు సామాన్యం. విద్యార్థులకు శ్రమ అధికం.

**కుంభం:** స్త్రీల వల్ల సమస్యలు ఎదురయ్యే ఆస్కారం. ఉద్యోగులకు అధిక వత్తిడి.

**మీనం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఆచి తూచి మాట్లాడటం మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:08/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 679284
2nd Prize Rs.7000/- 30818
3rd Prize Rs.3500/-
05339 14626 41481 43891 48887
58406 58887 63647 64362 66549
4th Prize Rs.200/-
0903 4395 5271 5281 5297 5446 6493
7749 9203 9792
5th Prize Rs.100/-
0350 1041 1224 1603 4627 5088 5950
6195 9305 9774
6th Prize Rs.50/-
0093 1392 2849 5210 6592 7727 8959
0265 1715 3274 5303 6725 7728 8984
0375 1792 3553 5486 6834 7789 8990
0471 1847 3585 5571 6975 7869 9106
0523 1945 3729 5587 7093 7872 9185
0561 1992 3770 5763 7109 7879 9215
0633 2145 3942 5782 7153 7962 9488
0659 2208 4011 5825 7277 8430 9555
0953 2242 4454 6062 7282 8588 9563
0966 2262 4501 6114 7345 8623 9828
0981 2288 4838 6180 7399 8656
1075 2324 4840 6350 7540 8675
1203 2506 4867 6486 7567 8775
1229 2603 5082 6515 7595 8799
1234 2645 5175 6576 7724 8942

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 524537
2nd Prize Rs.7000/- 97990
3rd Prize Rs.3500/-
07555 20982 27546 30191 37084
42039 48511 70174 95458 95989
4th Prize Rs.200/-
0346 1225 1565 1874 3413 6598 7491
7785 9020 9758
5th Prize Rs.100/-
3401 3469 3924 4157 4620 5737 5770
7578 9035 9861
6th Prize Rs.50/-
0100 1083 2199 3671 5468 7082 9308
0228 1271 2201 3683 5654 7168 9435
0264 1335 2403 3792 5703 7221 9601
0423 1346 2420 3837 5724 7385 9615
0491 1349 2673 3935 6248 7386 9694
0517 1379 2983 4010 6295 7579 9721
0555 1398 3013 4061 6351 7674 9732
0583 1511 3107 4077 6370 8057 9750
0699 1524 3126 4426 6420 8177 9855
0712 1625 3190 4596 6430 8227 9888
0721 1626 3271 4668 6437 8459
0745 1629 3388 4869 6699 8558
0756 1654 3520 4920 6849 8685
0810 1915 3529 4949 6886 8902
0841 2189 3603 5437 6978 9184

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:08/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 146749
2nd Prize Rs.7000/- 88020
3rd Prize Rs.3500/-
18165 19812 28117 50730 55552
66938 68138 70560 87910 89962
4th Prize Rs.200/-
0500 0643 1468 1630 2387 4357 4471
6558 8512 8624
5th Prize Rs.100/-
0963 1435 2598 3302 3530 3653 5050
6188 6989 9803
6th Prize Rs.50/-
0042 2025 2975 4853 6351 7445 8691
0129 2027 2980 4946 6360 7738 8700
0179 2227 3166 4968 6458 7773 8957
0229 2253 3256 5058 6465 7861 9020
0348 2259 3326 5102 6546 7885 9121
0443 2275 3648 5141 6700 7928 9395
1037 2528 3763 5270 6725 8137 9406
1436 2619 3814 5429 6770 8168 9522
1443 2640 4025 5451 7017 8245 9556
1496 2665 4093 5453 7059 8274 9685
1581 2692 4098 5620 7247 8284
1748 2767 4229 5659 7279 8408
1909 2881 4496 5719 7332 8458
1938 2898 4781 5882 7337 8640
2014 2932 4823 6237 7419 8653

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 863891
2nd Prize Rs.7000/- 72286
3rd Prize Rs.3500/-
08207 26395 52755 61780 69500
71168 85454 88589 91861 94614
4th Prize Rs.200/-
3153 3501 4509 4929 5573 5768 6107
7890 8598 9599
5th Prize Rs.100/-
0381 0849 0987 1559 2034 4403 4550
7152 8526 9992
6th Prize Rs.50/-
0024 2100 4185 5668 6782 8150 9279
0328 2171 4197 5699 6785 8181 9311
0366 2236 4257 5725 6888 8239 9322
0393 2285 4603 5770 6914 8244 9611
0660 2330 4628 5947 6924 8293 9640
0699 2515 4919 6095 6930 8453 9711
0851 2535 5003 6112 6978 8462 9758
0880 2824 5243 6134 7030 8493 9887
1190 2915 5316 6151 7204 8726 9908
1332 3163 5362 6193 7214 8908 9958
1477 3212 5481 6349 7270 8983
1480 3482 5651 6406 7370 9047
1591 3918 5653 6581 7406 9171
1801 3961 5656 6724 7586 9266
2053 3990 5660 6737 7632 9277

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:08/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 621852
2nd Prize Rs.7000/- 49123
3rd Prize Rs.3500/-
04061 07486 23292 28896 30253
36950 42844 49149 72949 93105
4th Prize Rs.200/-
1784 2969 2978 3174 3253 3532 3795
8137 8434 8655
5th Prize Rs.100/-
0648 1156 2498 5171 5337 6608 6689
7408 7730 9808
6th Prize Rs.50/-
0248 1712 3182 4481 6157 7872 9088
0403 2046 3262 4629 6219 7981 9190
0491 2148 3337 4683 6222 7993 9231
0575 2153 3415 4733 6500 8184 9466
0619 2201 3541 4810 6605 8185 9491
0636 2417 3550 4911 6944 8335 9590
0643 2502 3558 5219 6988 8377 9756
0667 2534 3789 5311 7108 8515 9880
0748 2582 3839 5498 7201 8554 9958
0794 2635 3903 5578 7389 8576 9975
0876 2707 3924 5691 7446 8648
1273 2819 3971 5751 7481 8669
1398 2897 4040 5864 7516 8967
1664 2973 4338 5974 7693 8996
1709 3070 4381 6144 7803 9037

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 469573
2nd Prize Rs.7000/- 90980
3rd Prize Rs.3500/-
04835 21621 27954 29282 41535
42528 46551 53415 55528 90995
4th Prize Rs.200/-
0181 0742 0750 0881 2529 3844 4014
4050 6463 9662
5th Prize Rs.100/-
0717 1993 2961 3183 6294 7245 7559
7946 8866 9857
6th Prize Rs.50/-
0306 1860 3413 4512 5889 7791 9168
0309 1896 3449 4736 6066 7814 9207
0394 1920 3452 4776 6191 7971 9227
0417 2540 3507 4916 6477 8035 9336
0548 2591 3558 5104 6654 8100 9598
0559 2628 3581 5143 6674 8182 9683
0622 2805 3588 5197 6858 8232 9826
0791 2869 3612 5234 6879 8278 9905
0898 2972 3671 5456 6974 8346 9920
0987 2974 3681 5460 6983 8397 9987
0996 3025 4000 5695 7052 8422
1381 3162 4052 5717 7502 8441
1415 3226 4216 5779 7562 8769
1603 3242 4395 5861 7665 8800
1820 3397 4438 5875 7667 8922

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:08/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 355238
2nd Prize Rs.7000/- 78725
3rd Prize Rs.3500/-
02250 26109 37537 38002 65106
66836 74282 80175 91584 97274
4th Prize Rs.200/-
0099 1350 2098 3085 4303 5654 5982
7956 8829 9421
5th Prize Rs.100/-
2272 2597 2635 3937 5117 5421 5903
6069 6480 8211
6th Prize Rs.50/-
0095 1906 4060 5290 6798 8132 9158
0318 2289 4095 5291 6874 8340 9174
0365 2865 4172 5320 6928 8353 9248
0612 2911 4180 5490 7084 8416 9389
0639 2944 4304 5653 7308 8547 9610
0676 2980 4333 5947 7337 8555 9651
0708 3186 4364 6170 7379 8565 9696
1006 3253 4719 6247 7431 8573 9746
1126 3361 4860 6311 7454 8752 9894
1169 3435 4882 6333 7566 8916 9897
1254 3656 4911 6432 7567 8981
1581 3693 5086 6456 7611 9003
1640 3711 5123 6461 7768 9004
1784 3732 5154 6663 7931 9040
1902 3923 5180 6725 8092 9119

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 578475
2nd Prize Rs.7000/- 78626
3rd Prize Rs.3500/-
14548 16351 20983 21604 24737
25610 35588 80019 96981 98461
4th Prize Rs.200/-
1416 1719 2258 4450 5391 5704 7198
7837 9812 9916
5th Prize Rs.100/-
0612 0961 3009 4832 6373 6697 7129
8803 9235 9378
6th Prize Rs.50/-
0060 1624 3136 5193 6049 7776 8967
0068 1673 3191 5241 6117 7798 9042
0217 1910 3350 5291 6227 8036 9269
0258 1994 3512 5299 6240 8051 9339
0300 2431 3517 5367 6370 8105 9397
0362 2480 3615 5463 6435 8295 9451
0580 2537 3644 5491 6483 8340 9459
0696 2676 3746 5509 6760 8436 9547
0868 2773 3758 5575 6842 8553 9695
1043 2859 3866 5827 7015 8744 9807
1107 2966 3870 5854 7153 8765
1148 2991 3982 5861 7241 8776
1310 2997 4210 5880 7295 8852
1529 3119 5013 5945 7536 8893
1584 3131 5151 5971 7649 8901

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:08/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 662925
2nd Prize Rs.7000/- 35389
3rd Prize Rs.3500/-
03724 04208 09348 25086 42306
42603 56039 73685 81134 89618
4th Prize Rs.200/-
0878 1452 5519 6083 6474 7774 9227
9499 9637 9747
5th Prize Rs.100/-
0251 1106 1825 4355 4960 6166 6189
7457 9053 9579
6th Prize Rs.50/-
0100 1584 2762 4455 6237 7661 8983
0302 1683 2770 4545 6291 7685 9015
0346 1701 3093 4754 6340 7716 9156
0401 1832 3337 4856 6414 7747 9190
0510 1842 3366 4888 6421 7781 9247
0513 1862 3495 5129 6462 7786 9249
0552 1872 3683 5171 6486 7829 9441
0631 2011 3714 5184 6578 8328 9632
0668 2038 3737 5458 6954 8408 9690
0716 2182 3742 5496 6969 8451 9700
0919 2259 4159 5674 6972 8600
1092 2362 4195 5685 7081 8608
1151 2559 4343 5714 7177 8657
1243 2689 4382 5986 7344 8780
1483 2739 4433 5987 7604 8949

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 432637
2nd Prize Rs.7000/- 82541
3rd Prize Rs.3500/-
06330 12371 25206 26676 31152
45382 46321 52319 61720 86393
4th Prize Rs.200/-
1639 3113 4132 5086 5198 6493 7357
8100 8564 9181
5th Prize Rs.100/-
1586 1775 2029 3218 4003 5761 6097
6610 6943 7076
6th Prize Rs.50/-
0004 1472 2098 3983 5376 7548 8869
0091 1488 2294 4013 5392 7607 9049
0159 1513 2437 4088 5456 7610 9058
0361 1573 2535 4185 5527 7758 9472
0373 1576 2542 4407 5809 7782 9511
0445 1614 2805 4493 5951 7839 9553
0460 1657 2929 4587 6105 8027 9571
0545 1743 3087 4618 6338 8065 9667
0588 1766 3274 4740 6711 8288 9932
0657 1841 3423 5157 6751 8467 9970
0718 1890 3505 5165 6876 8489
0758 1917 3559 5177 6931 8493
0824 1980 3618 5295 6954 8771
0834 1993 3780 5326 7155 8782
1013 2073 3857 5341 7398 8797

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:08/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 173776
2nd Prize Rs.7000/- 48583
3rd Prize Rs.3500/-
12795 25849 35902 37650 43751
58897 63482 74229 81352 96336
4th Prize Rs.200/-
0006 1018 1660 2141 4623 4719 5210
6239 7939 8199
5th Prize Rs.100/-
0493 0760 0812 2306 4116 6157 7790
7850 8615 9369
6th Prize Rs.50/-
0027 1511 2989 4828 6087 7615 8923
0071 1943 3064 4844 6171 7631 9195
0181 1981 3377 4875 6344 7634 9239
0191 2113 3378 4936 6371 7666 9278
0193 2184 3444 4987 6373 7730 9351
0322 2237 3477 5013 6464 7752 9354
0445 2289 3478 5041 6532 7762 9424
0455 2304 3522 5145 6698 7779 9469
0467 2369 3919 5265 6984 7973 9541
0795 2468 4091 5291 7091 8024 9841
0867 2525 4180 5507 7396 8428
0891 2576 4270 5576 7485 8441
0927 2659 4312 5702 7527 8592
1073 2696 4655 5986 7541 8875
1353 2748 4670 6014 7589 8886

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 237493
2nd Prize Rs.7000/- 94638
3rd Prize Rs.3500/-
17847 23683 36897 41245 58858
63585 69446 74689 82367 99792
4th Prize Rs.200/-
1246 1793 4956 5139 5178 6018 6640
8146 8891 9790
5th Prize Rs.100/-
0568 0854 1742 1788 2722 2743 3088
4312 4628 5104
6th Prize Rs.50/-
0031 1973 3374 4508 6969 7852 9292
0115 1995 3400 4758 7016 7898 9293
0117 2035 3498 5097 7022 8042 9336
0219 2037 3504 5362 7143 8069 9469
0511 2128 3735 5544 7146 8113 9664
0628 2368 3856 5838 7167 8114 9727
0889 2484 3880 5911 7332 8152 9734
1074 2625 3883 5954 7351 8228 9878
1137 2719 3974 6118 7477 8258 9914
1432 2947 4131 6131 7529 8351 9943
1506 3006 4252 6203 7536 8650
1715 3179 4357 6334 7586 8812
1722 3220 4401 6383 7682 8826
1724 3230 4445 6680 7713 9210
1902 3330 4458 6743 7851 9241

## 'లీక్' వీరులపై 11న సిట్ నివేదిక

దశలో డిఎ ఓ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజి బయటపడింది. ఈ కేసులో ఇద్దరిని శుక్రవారం అరెస్టు చేశారు. డిఎఓ పరీక్ష ప్రశ్నా పత్రం ప్రవీణ్ ఆరు లక్షల రూపాయలకు తనకు తెలి ని సాయి లౌకిక్ అనే వ్యక్తికి అమ్మినట్లు తేలింది. కాగా దీనిని లౌకిక్ తన ప్రియురాలు సాయి సుస్మిత కోసం ఖరీదు చేసినట్లు తేలింది. కాగా డిఎఓ పరీక్ష ప్రశ్నా పత్ర ం లీకేజి కేసులో శుక్రవారం అరెస్టయిన సాయి లౌకిక్, సాయి సుస్మిత మినహాయించి మిగతా 15 మందిని సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారించి అనేక విషయాలను వెలుగులోకి తెచ్చారు. ఇదే సమయంలో ఈ స్కాంలో గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లీకేజిలో మరికొందరు నిందితులు వుండే వీలుందని భావిస్తున్న సిట్ అధికారులు వారి కోసం సిరిసిల్లా జిల్లా మల్యాల మండలంలో విచారణ చేయసాగారు. వారం రోజులుగా సాగుతున్న ఈ విచారణ ఒకటి రెండు రోజుల్లో ముగిసే వీలుంది. ఈ ప్రాంతంలో 40 మందికి పైగా అభ్యర్థులు గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో వంద అంతకు ఎక్కువ మార్కులు సాధించి మెయిన్స్‌కు అర్హత సాధించడం సంచలనం రేపింది ఒకే ప్రాంతంలో గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో ఇంతమందికి వంద అంతకు పైగా మార్కులు రావడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి కావడంతో ఇందులో ఏదైనా గోల్‌మాల్ వు ందేమోనన్న కోణంతో సిట్ అధికారులు విచారణ చేయసాగారు. ఈ స్కాంలో కీలక నిందితుడైన రాజశేఖర్ ఇదే ప్రాంతానికి చెందిన వాడు కావడం, గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లీకేజిలో ఇతని హస్తం వుండడంతో సిట్ అధికారులు ఆ దిశగా విచారణ చేస్తున్నారు. సిరిసిల్లా జిల్లాలో సిట్ అధికారుల విచారణ పూర్తయితే గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లీకేజి కేసుకు సంబంధించిన దర్యాప్తు దాదాపు ముగిసినట్లుగానే చెప్పాలి. వాస్తవానికి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లీకేజి వ్యవహారం తరువాత గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో వంద అంతకు ఎక్కువ మార్కులు సాధించిన వంద మందికి పైగా అభ్యర్థులను సిట్ అధికారులు హిమాయత్‌నగర్‌లోని కార్యాలయంలో వారం రోజులకు పైగా విచారించా రు. ఈ సందర్భంగా సిట్ అధికారులు విచారించిన అభ్యర్థులలో ఎవరిపైనా ఎలాంటి అనుమానం రాలేదని సమాచారం. వీరంతా కష్టపడి పరీక్షలు రాసి మంచి మా ర్కులు సాధించారని తేలింది. మొత్తం మీద టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం విచారణ నెల రోజులుగా కొనసాగుతుండగా దీనిపై ఈ నెల 11వ తేదీన సిట్ అధికారులు హైకోర్టుకు నివేదిక అందజేయనున్నారు. ఈ నివేదిక పూర్తిస్థాయిలో కాకుండా ఇప్పటి వరకు జరిగిన విచారణలో వెలుగుచూసిన వివరాలు మాత్రం వుండే అవకాశాలు న్నాయి. ఈ కేసులో అరెస్టయిన 17 మంది వివరాలు, వారి పాత్ర ఏమిటీ...? అనేదానిపై సిట్ అధికారులు హైకోర్టుకు నివేదిక ఇవ్వనున్నారు. దీంతో పాటు టిఎస్‌పి ఎస్‌సిలో సంస్థాగతంగా వున్న వైఫల్యాలు, అధికారుల నిర్లక్ష్యం, సిబ్బందిపై అధికారుల అజమాయిషీ లేమి వంటి అంశాలపైనా సిట్ అధికారులు హైకోర్టుకు నివేదించే వీలుంది.



అసోంలోని తేజ్‌పూర్‌లో శనివారం సుఖోయ్ యుద్ధవిమానంలో ప్రయాణించిన రాష్ట్రపతి ముర్ము

## 'సుఖోయ్'లో రాష్ట్రపతిప్రయాణం

**గువాహతి, ఏప్రిల్ 8:** నిరంతరం సాంప్రదాయ చీరకట్టులో కనిపించే రాష్ట్రపతి ద్రౌపదిముర్ము హటాత్తుగా వైమానికదళానికి చెందిన సుఖోయ్ యుద్ధవిమానం పైలట్‌డ్రస్‌లో కనిపించారు. అంతేకాకుండా సుఖోయ్ యుద్ధవిమానం ఎక్కి అందులోకొంతసేపుప్రయాణంచేసారు. అసోం పర్యటనలో ఉన్న రాష్ట్రపతిద్రౌపది ముర్ము ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో పైలట్ దుస్తుల్లోకనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. త్రివిధ దళాలకు సుప్రీం కమాండర్‌గా రాష్ట్రపతి వ్యవహరిస్తారు. అందుకే అసోంలోని తేజ్‌పూర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో యుద్ధవిమానం సుఖోయ్‌లోప్రయాణించారు.టేకాఫ్ అయిన కొద్దిసేపటికే రాష్ట్రపతి ముర్ముప్రయాణించిన సుఖోయ్‌విమానం స్టేషన్‌లో సురక్షితంగా ల్యాండ్ అయింది. భారత వైమానికదళానికి చెందినయుద్ధవిమానంలోప్రయాణించిన రెండవ మహిళా రాష్ట్రపతిగా ముర్ము నిలిచారు. మొదటిసారి మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ సుఖోయ్‌లోప్రయాణించిన సంగతి తెలిసిందే. 2009లో పూణె ఎయిర్‌ఫోర్స్ బేస్‌నుంచి సుఖోయ్ ఫైటర్‌జెట్‌లోప్రయాణించారు.

## కొత్త కేసులు 6155

వెలువరించింది. రోజువారి పాజిటివిటీరేటు 5.63శాతంగా ఉంది. అదే వారం ప్రాతిపదికన చూస్తే 3.47శాతంగా ఉన్నట్లు వెల్లడి అయింది. అలాగే గడచిన 24 గంటల్లో 3253 మంది రోగులు రికవరీ అయ్యారు. గత 24 గంటల్లో 1963 వ్యాక్సిన్ డోసులు వేసినట్లు తేలింది. దేశంలో ఇప్పటివరకూ 92.26 కోట్ల పరీక్షలునిర్వహించారు. గత 24 గంటల్లోనే 1,09,378 మందికి పరీక్షలునిర్వహించినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. దేశంలో ఇప్పటివరకూ 220.66 కోట్ల కరోనా టీకాలువేసినట్లు బులిటెన్‌లో వివరించింది.

## 100 పెళ్లిళ్లు..
## 14 దేశాలకు అల్లుడు!

**వాషింగ్టన్, ఏప్రిల్ 8:** పెళ్లంటే ఆషామాషీ కాదు. ఇద్దరు మనుషులు ఒక్కటే నిండు నూరేళ్ల కలిసి జీవించాల్సి ఉంటుంది. అందుకే వివాహాల విషయంలో పెద్దలు ముందు వెనుక ఆలోచించి అడుగులు వేస్తుంటారు. ఈ రోజుల్లో యువకులు ఒక్క పెళ్లి చేసుకోవడానికి నానాతంటాలు పడుతుంటే ఓ వ్యక్తి ఏకంగా వందకుపైగా పెళ్లిళ్లు చేసుకుని ఔరా అనిపించాడు. ఇందులో మరో ఆశ్చర్యకరమైన విషమేమిటంటే, అతను తన భార్యలలో ఒకరికి కూడా విడాకులు ఇవ్వలేదు. ఇందుకు సంబంధించిన వీడియోను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ కూడా ట్విటర్‌లో షేర్ చేసింది. ఈ వ్యక్తి పేరు గియోవన్నీ విగ్లియోటో. అతను ఏప్రిల్ 3, 1929న సిసిలీలోని సిరాకుసాలో జన్మించిడు. విచారణ సమయంలో అతను తన అసలు పేరు నియోక్ పెరుస్కో అని వెల్లడించాడు. అతని నిజమైన గుర్తింపు ఫ్రెడ్ జిప్ అని కూడా పేర్కొన్నాడు. అతను 1949, 1981 మధ్య 105 మంది స్త్రీలను వివాహం చేసుకున్నాడు. అతను భార్యలకు ఒకరి గురించి మరొకరికి తెలియకుండా జాగ్రత్త పడేవాడు. ఈ పరంపరలో అమెరికాలోని రాష్ట్రాలతో పాటు 14 ఇతర దేశాలలోని యువతులను పెళ్లి చేసుకున్నాడు. ప్రతిసారీఫేక్ పత్రాలతో నకిలీ పేర్లతో యువతులతో పరిచయం పెంచుకునేవాడు. కొన్ని రోజుల తర్వాత వారికి ప్రపోజ్ చేసి పెళ్లి చేసుకునేవాడు. పెళ్లయిన అనంతరం తాను చాలా దూరంలో జాబ్ చేస్తున్నానని, ఉద్యోగ నిమిత్తం తప్పనిసరి వెళ్లాలి అంటూ భార్యకు చెందిన విలువైన వస్తువులను, ఆభరణాలు, డబ్బు తీసుకుని పరారయ్యేవాడు. ఇదే ట్రెండ్‌ను జరిగినంత కాలంకొనసాగించాడు. చివరికి విగ్లియోట్టో పోలీసుల చేతికి చిక్కాడు. న్యాయస్థానం అతనికి మొత్తం 34 ఏళ్ల జైలు శిక్షతో పాటు 336,000డాలర్ల జరిమానా విధించింది. ఎన్నో పెళ్లిళ్లు చేసుకుని ఎంతో మంది అమ్మాయిలను మోసం చేసిన అతను 1991లో 61 సంవత్సరాల వయసులో మెదడు రక్తస్రావంతో మరణించాడు.


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 68 పేజీలు : 10+4 వెల : 8.00



సుఖోయ్ యుద్ధ విమానంలో రాష్ట్రపతి ప్రయాణం 2లో

గంజాయి సాగను చట్టబద్ధం చేస్తున్న హిమాచల్ 5లో


# తెలంగాణకు కలిసిరాని కుటుంబపాలన



## అంతా అస్తవ్యస్తమే



శనివారం సికింద్రాబాద్ పెరేడ్‌గ్రౌండ్స్ బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

### అభివృద్ధి పనుల్లో దూరమవుతున్న సర్కార్

### అవినీతికి మద్దతిచ్చే వారికి సుప్రీంకోర్టులో పెద్దషాక్

### విచారణ సంస్థలను బెదరించేవారికి తగిన గుణపాఠం

### డిజిటల్‌తో దళారీ విధానానికి స్వస్తి

### పెరేడ్‌గ్రౌండ్స్ బహిరంగ సభలో ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్8:** తెలంగాణ అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను తీసుకొచ్చిందని... అయితే ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం సహకరించడం లేదని ప్రధాని మోడీ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వల్ల కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు దూరమవుతున్నాయని విమర్శించారు. కుటుంబ పాలన ఉంటే ఇలాగే జరుగుతుందని చెప్పారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సికింద్రాబాద్-తిరుపతి మద్య వందేభారత్ రైలును ప్రారంభించిన అనంతరం పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన బహిరంగసభలో మోడీ ప్రసంగించారు. ప్రియమైన సోదర,సోదరీమణులారా.. మీఅందరికీ నా హృదయ పూర్వక నమస్కారాలు అంటూ తెలుగులో ప్రసంగాన్ని మొదలు పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ప్రతి ప్రాజెక్టులో తమ వారి స్వార్థాన్ని ఇక్కడి పాలకులు చూస్తున్నారంటూ పరోక్షంగా ముఖ్యమంత్రి కెసిఆర్‌పై విమర్శలు ≫2

## 11,360 కోట్ల అభివృద్ధి పనులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్8:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల ముంగిట ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్ర పర్యటన ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శనివారం ఉదయం 11-30 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి వచ్చిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి ఘన స్వాగతం లభించింది. ≫9

శనివారం సికింద్రాబాద్‌లో వందేభారత్ రైలును ప్రారంభించిన ప్రధాని మోడీ. చిత్రంలో గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రులు తదితరులు

## సికింద్రాబాద్ - తిరుపతి వందేభారత్‌కు పచ్చజెండా

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** సికింద్రాబాద్...తిరుపతి మధ్య నడువనున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను శనివారం ప్రధాన మంత్రి నరేంద్రమోది సికింద్రాబాద్ స్టేషన్‌ల్లో జెండా ఊపి ప్రారంభించారు. 10వ నెంబర్ ప్లాట్‌ఫాం వద్ద ఆయన ట్రేన్‌ను ప్రారంభించారు. అదేవిదంగా ప్రధాని సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనులకు, ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్‌లో భాగంగా 13 ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్లను ప్రారంబించారు. మొత్తం రూ. 11వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని స్వీకారం చుట్టారు. బేగంపేట్ విమానాశ్రయం నుంచి సికింద్రాబాద్ స్టేషన్‌కు ≫9



డిబార్ విద్యార్థి పరీక్షకు

## హైకోర్టు అనుమతి

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** 10వ తరగతి హిందీ ప్రశ్నాపత్రం బయటికి వచ్చిన ఘటనలో 5సంవత్సరాలపాటు డిబార్ అయిన విద్యార్థి హారీష్‌కు సోమవారం నుంచి జరగబోయే పరీక్షలకు అనుమతించాలనిన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు విద్యా శాఖను ఆదేశించింది. ఈ నెల 4న జరిగిన హిందీ ప్రశ్నాపత్రం హన్మకొండ జిల్లాలోని కమలాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్ బాలుర స్కూల్‌లో జరిగిన పరీక్షా కేంద్రంలో బయటికి వచ్చిన ఘటనలో విద్యార్థిహారీష్ నుంచి నిందితుడు శివకృష్ణ ప్రశ్నాపత్రం బలవంతంగా తీసుకుని ఆ తరువాత వాట్సాప్ ద్వారా బయటికి పంపించాడు. అనంతరం జరిగిన పరిణాల్లో ఈ నెల 6న విద్యార్థి హారీష్ ఇంగ్లీష్ పరీక్ష రాయడానికి వచ్చిన సందర్భంలో తన హాల్ టికెట్ ≫2

## 'లీక్' వీరులపై 11న సిట్ నివేదిక



### ఎఇ, గ్రూప్-1 ప్రిలిమ్స్, డిఎఓ ప్రశ్న పత్రాలు మాత్రమే బయటకు వెళ్లినట్లు గుర్తింపు

### ముగింపు దశకు చేరిన సిట్ విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంపై సిట్ విచారణ ముగింపు దశకు చేరింది. ఈ స్కాంలో మొత్తం 15 పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు బయటకు వచ్చినా ఏఈ, గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌తో పాటు డిఎఓ ప్రశ్నా పత్రాలు మాత్రమే చేతులు మారినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఈ స్కాంలో కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ పిఎ ప్రవీణ్, సిస్టం అడ్మినిస్ట్రేటర్‌గా వున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రా జశేఖర్‌లు కీలకంగా వ్యవహరించడం తెలిసిందే. వీరిద్దరే మొత్తం గోల్‌మాల్‌కు సూత్రధారులుగా తేలగా వీరికి మహబూబ్‌నగర్ జిల్లా గురుకుల పాఠశాల హిందీ టీచర్ రేణుక, వికారాబాద్ జిల్లాలో డిఆర్‌డిఎ ఉద్యోగిగా వున్న ఆమె భర్త డాక్యా నాయక్‌లు సహకరించినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ నలుగురి ద్వారానే టిఎస్‌పిఎస్‌సి పేప ర్ లీక్ స్కాం జరిగిందని సిట్‌తేల్చింది. కాగాఇదే సమయంలో ఈ స్కాంలో మరో 13 మంది కూడా భాగస్వాములయ్యారు. వీరిలో టిఎస్‌పిఎస్‌సిలో సెక్షన్ ఆఫీసర్ గా వున్న షమీం, కమిషన్ సభ్యుడు లింగారెడ్డి వద్ద పిఎగావున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సురేష్, గతంలో ఇక్కడ పనిచేసి మానేసిన సురేష్‌లు ముఖ్యులుగా తేలిం ది. ఈ ముగ్గురు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష రాసి మంచి మార్కులతో మెయిన్స్‌కు అర్హత సాధించారు. మొత్తం మీత ఈ స్కాంలో ఏఈ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజి లో 10 మంది అరెస్టవగా డిఎఓ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజిలో ఇద్దరు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లీకేజిలో ఐదుగురు అరెస్టయ్యారు. ఈ స్కాంపై విచారణ చివరి ≫2

# సింగరేణిలో మహాధర్నా

### ప్రైవేటీకరణ రద్దు చేసే వరకు ఆందోళన తప్పదు


### కార్మిక వ్యతిరేక విధానాలకు బిజెపి తగిన మూల్యం చెల్లిస్తుంది

### పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థను ప్రైవేటీకరణ చేసే కుట్రలు మానుకోకపోతే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భాజాప ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సింగరేణిలో ప్రైవేటీకరణ ఆపివేయాలనే పోరాటం సింరగేణి కార్మికుల ఆర్థిక పోరాటం మాత్రమే కాదు, ఆత్మగౌరవ పోరాటం అని మంత్రి అన్నారు. శనివారం నాడు గోదావరిఖని పట్టణ ప్రధాన చౌరస్తాలో జరిగిన మహాధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి సుదీర్ఘంగా ప్రసంగం చేశారు. సింగరేణి సంస్థ వలన ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు ఒక లక్ష కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల ఫలితంగా సింగరేణి కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మంత్రి అన్నారు. సింగరేణి సంస్థలో గడిచిన రెండు దశాబ్దాల కాలంగా ప్రతి సంవత్సరం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను ఏటేటికి అధిగమించి వేల కోట్ల రూపాయల లాభాలు ఆర్జిస్తుందని మంత్రి ఉదహరించారు. అలాంటి లాభాల బాటలో ఉన్న సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం ఎందుకు చేయాల్సి వస్తుందని మంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ముఖ్యమైన సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేసి పచ్చని తెలంగాణ రాష్ట్రంలో చిచ్చు పెట్టే కుట్రలు బంద్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు గత ఇరవై రెండు సంవత్సరాల కాలంగా ప్రతి కార్మికుని నుంచి అధికారులు అందరూ ప్రతీ సంవత్సరం వేలాది రూపాయలు అదనంగా లాభాల వాటా తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. అలాగే అన్ని ప్రభుత్వం రంగ పరిశ్రమల కంటే భిన్నంగా ఉచిత విద్య, వైద్యం, ఉచితంగా గ్యాస్, కరెంట్ ఇలా అనేక సౌకర్యాలు సింగరేణి కార్మికులు పొందుతున్నారని మంత్రి వివరించారు. ఒక వేళ సింగరేణి సంస్థ ప్రైవేటీకరణ చేస్తే ఇలా వర్తిస్తున్న సౌకర్యాలు రద్దవుతాయని, ఆ తర్వాత వారసత్వ ఉద్యోగాలు లాంటి ప్రధాన పథకాలు కూడా రద్దు చేస్తారని ఆయన చెప్పారు. సింగరేణి కార్మికుల ఆస్తిత్వం దెబ్బ తీసే ఇలాంటి ప్రైవేట్ ఆలోచనలు కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని మంత్రి కొప్పుల డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ తగ ఆరు నెలల క్రితం ఇక్కడ ఆర్ఎఫ్‌సిఎల కర్మాగారం జాతికి అంకితం చేయడానికి వచ్చిన సందర్భాలలో కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేసే ఆలోచనలు లేవని, అయినా సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కన్నా తక్కువ శాతం వాటా కలిగి ఉంది, పరిపాలన బాధ్యతలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఇలాంటి ≫2



గోదావరిఖనిలో శనివారం సింగరేణి మహాధర్నాలో మంత్రి కొప్పుల ఈశ్వర్



ఒక్కరోజులో కొత్త కేసులు

## 6155

### విజృంభిస్తున్న కరోనా

### మృతులు -11

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** భారత్‌లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 6155 కేసులునమోదుకాగా క్రియాశీల కేసులు ఇపుడు మొత్తం 31,194కి పెరిగాయని కేంద్ర ఆరోగ్యశాఖప్రకటించింది. భారత్‌లో కొవిడ్‌కేసులు ఇపుడు మొత్తంగా 4,47,51,259కి పెరిగాయి. మరణాలు కూడా 11 సంభవించడంతో మొత్తం మృతుల సంఖ్య 5,30,954కి చేరింది. కేరళలో రెండువీటిలో ఉన్నాయి.క్రియాశీలకేసులు మొత్తం వైరస్‌కేసుల్లో 0.07శాతంగా ఉన్నాయి. జాతీయస్థాయిలో కరోనారికవరీరేటు 98.74 శాతం కాగా మరణాలు 1.19శాతంగా ఉన్నాయి. మొత్తం రికవరీ అయిన బాధితులు 4,41,89,111 మందివరకూ ఉన్నట్లు ఆరోగ్యశాఖ బులిటెన్ ≫2

తమిళనాడుకో రూలు..

## తెలంగాణకు మరొకటా!



### బొగ్గు గనుల వ్యవహారంపై మండిపడిన మంత్రి కెటిఆర్

### కేంద్రం ద్వంద్వ విధానం అనుసరిస్తున్నదని ధ్వజం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్8:** తెలంగాణలోని నాలుగు బొగ్గు గనులను వేలం జాబితా నుంచి తొలగించాలని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మరోసారి డిమాండ్ చేశారు. ఆ గనులను ప్రైవేటీకరించకుండా సింగరేణి సంస్థకు నేరుగా కేటాయించాలని ఆయన కోరారు. తమిళనాడుకు చెందిన మూడు లిగ్నైట్ గనులను వేలం నుంచి తొలగించిన నేపథ్యంలో ట్విట్టర్ ద్వారా ఆయన స్పందించారు. సింగరేణి కాలరీస్ కోసం తాము కూడా ఇదే డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. తమిళనాడు గనులను వేలం జాబితా నుంచి తొలగించినట్లు ఓ ఆంగ్ల పత్రికి రాసిన వార్తను... ట్వీట్‌కు జత చేశారు. ఒకే దేశంలో ఉన్న రాష్టాలకు వేర్వేరు నిబంధనలు ఎందుకని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం లేదా ప్రైవేటు కంపెనీలు ఏవైనా సరే ఈ వేలంలో టెండర్లు దాఖలు చేసుకోవచ్చని... ఈ విధంగా బొగ్గు గనులు సొంతం చేసుకోవాల్సి ఉంటుందని కేంద్రం మరోసారి స్పష్టం చేసిన విషయం తెలిసిందే.తెలంగాణలో సహా పలు రాష్ట్రాల్లోని 101 బొగ్గు గనులను వేలం వేయడానికి కేంద్ర ప్రభుత్వం గత నెల 29న నోటిపికేషన్ విడుదల చేసింది.ఈ గనులపై ఈనెల 12న ప్రీబిడ్ సమావేశం నిర్వహిస్తామని, ఆసక్తి గల ప్రభుత్వం లేదా ప్రైవేటు కంపెనీలు హాజరై టెండరు ప్రక్రియ వివరాలు తెలుసుకోవాలని కేంద్ర బొగ్గు శాఖ తాజాగా మరో నోటిఫికేషన్ జారీ చేసింది. కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్టానికే లాభదాయకమైన... దేశంలోనే అత్యధిక లాభాలను ఇచ్చే బొగ్గు గనిని రాష్ట్ర ప్రభుత్వానికే కేటాయించాలని డిమాండ్ చేసింది. అందులో భాగంగానే శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిరసనలు తెలియజేశామన్నారు. అదే విధంగా ఆ నాలుగు బొగ్గు గనులను ప్రైవేటీకరించకుండా... సింగరేణి కాలరీస్‌కే కేటాయించాలని కెటిఆర్ అన్నారు.



శనివారం హైదరాబాద్‌లో మీడియాతో తరుణ్‌చుగ్, బండి సంజయ్

## యుద్ధ గుర్రాలుగా మారండి

### ఇక యేడాదిలో ఎన్నికలు

### రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకుందాం: తరుణ్‌చుగ్

### 10వేల మందితో వరంగల్ జిల్లాలో త్వరలో నిరుద్యోగుల మార్చ్: బండి సంజయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** ఎన్నికల యేడాదిలో ఉన్నాం, మీరంతా యుద్ధంలో పాల్గొనే గుర్రాలామారాలని, ఇప్పుడు పెండ్లీ ఊరేగింపు గుర్రాలతో పెద్దగా ప్రయోజనం ఉండదని బిజెపిరాష్ట్రవ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన వివిధ మోర్చాల నాయకుల సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్, జాతీయ కార్యదర్శి ≫2

## వచ్చే 8 నెలలు అవిశ్రాంతంగా పనిచేయాలి

### పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

### గాంధీభవన్‌లో కీలక సమావేశం



**హైదరాబాద్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాబోయే ఎనిమిది నెలల పాటు అవిశ్రాంతంగా పనిచేయాలని, ఇది చాలా కీలకమైన సమయం అని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.రాష్ట్ర వ్యవహారాలఇంచార్జ్ మణిక్‌రావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, నదీమ్ జావిద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, వారికి కేటాయించిన బాధ్యతలను పకడ్బందీగా పనిచేయాలన్నారు. ప్రసార మాధ్యమాలలో మన వాదన బలంగా వినిపించేందుకు ప్రతి నాయకులు సిద్దంగా ఉండాలన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఎవరు ఎవరికోసం పనిచేస్తున్నాయో ప్రజలకు వివరించాలన్నారు. పని విభజన చేసాం, ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడం చాలా కీలకం అన్నారు.

# పేపర్ లీకేజీలతో విద్యార్థులు, నిరుద్యోగుల్లో టెన్షన్


నాగమణీంద్ర పల్లాపు

తెలంగాణ రాష్ట్రంలో పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ కావడం, టెన్త్ వార్షిక పరీక్షల ప్రశ్నపత్రాలు పరీక్ష ప్రారంభమైన తరువాత బయటికి రావడంతో పోటీ పరీక్షలకు సిద్ధమైన నిరుద్యోగులు, వార్షిక పరీక్షల కోసం కష్టపడి చదివిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్రమైన టెన్షన్ పడుతున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, తిండి తిప్పలు మాని పోటీ పరీక్షలకు సిద్ధమైన నిరుద్యోగులు ఇప్పుడు వారురాసిన పరీక్షలు ముందే లీకైనట్టు తెలియడంతో ఎంతో నిరాశతో ఉన్నారు. ఇక 10వ తరగతి విద్యార్థులు అయితే వారి పరీక్షల కోసం రాత్రి, పగలు కష్టపడి భయంతో పరీక్షలు రాసిన విద్యార్థులకు వారు పరీక్షలు రాస్తుంటే ప్రశ్నపత్రాలు బయటికి రావడంతో ఇటు విద్యార్థులు, అటు వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కష్టపడి చదివిన వారికి కష్టపడకుండా ప్రశ్నలు తెలుసుకున్న వారికి ఒకేలాగా మార్కులు వస్తే తాము కష్టపడి చదివి ఏమీ ఉపయోగమని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. దేశంలోనే నంబర్ 1 పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా చెప్పుకునే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఇంటి దొంగలే పోటీ పరీక్షలకు సంబంధించిన పేపర్లను కాజేసి వాటి ద్వారా ఆదాయ మార్గాలను వెతుక్కోవడం చరిత్రలో మాయని మచ్చగా మారింది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలా కమిషన్‌లో పనిచేసే ఉద్యోగుల మూలంగా పేపర్ లీకేజీలు జరిగిన సంఘటనలు లేవని గతంలో పోటీ పరీక్షలకు హాజరైన వారు చెబుతున్నారు. టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు రాష్ట్రానికి అత్యున్నతమైన గ్రూప్–1 ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం నుంచి ఇతర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించినదాదాపు అన్ని పోటీపరీక్షల ప్రశ్నపత్రాలను దొంగిలించి ఆర్థికలబ్ధి పొందడమే కాకుండా స్వామికార్యం స్వకార్యం అన్నట్టు గ్రూప్–1 ప్రిలిమ్స్‌లో ఎక్కువ మార్కులు సాధించి మెయిన్స్‌కు అర్హత సాధించారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ స్కామ్ తవ్వుతున్న కొద్దీ కొత్త విషయాలు బయటికొస్తున్నాయి. ఇప్పటివరకు టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ స్కామ్‌లో 17 మందిని అరెస్టు చేశారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా కమిషన్ కార్యదర్శి అయిన ఐఏఎస్ అధికారిని సైతం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)కు చెందిన అధికారులు ప్రశ్నించారు. చివరాఖరుకు రాష్ట్ర హైకోర్టు జడ్జితో సమానమైన హోదాలో ఉన్న కమిషన్ ఛైర్మన్ వాంగ్మూలం సైతం సిట్ అధికారులు విచారణలో భాగంగా తీసుకోవల్సిన పరిస్థితి ఏర్పడింది అంటే లీకేజీ వ్యవహారం ఎంతవరకు దారితీసిందో అర్థంచేసుకోవచ్చు. టీఎస్‌పీఎస్‌సీ గత ఏడాది ఏప్రిల్ 26న 503 గ్రూప్–1 పోస్టులకు నోటిఫికేషన్ నంబర్ 4ను జారీ చేసింది. అప్పటి నుంచి డిసెంబర్ డిసెంబర్ 28న 1365గ్రూప్–3 పోస్టులకు



జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 29 వరకు చూసుకుంటే ఒకే ఏడాది గ్రూప్–1, 2, 3, 4 తోపాటు వివిధ ప్రభుత్వ శాఖల్లోని పోస్టుల భర్తీ కోసం 22నోటిఫికేషన్లను 17,457 పోస్టుల కోసం జారీ చేసింది. ఇందులో గ్రూప్–1కి సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్షతోపాటు మరికొన్ని పరీక్షలను పూర్తిచేసింది. గత ఏడాదిలో టీఎస్‌పీఎస్‌సీ జారీచేసి ఇప్పటి వరకు నిర్వహించిన దాదాపు అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను కమిషన్ కార్యదర్శి పీఏగా వ్యవహారించిన ప్రవీణ్ దొంగిలించినట్టు సిట్ విచారణలో వెల్లడవుతోంది. సిట్ విచారణలో భాగంగా ఎన్నో విషయాలు బయటికి వస్తున్నాయి. మొదట ఒక్క ప్రశ్నపత్రం మాత్రమే హ్యాక్ చేశారని భావించి విచారించాలని పోలీసు కేసు నమోదు చేసిన టీఎస్‌పీఎస్‌సీ.. ఆ తరువాత తవ్వినకొద్దీ విషయాలు బయటికొస్తున్నాయి. కమిషన్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిలోనే 26 మంది గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్ష రాయడం, అందులో 8మంది మెయిన్స్‌కు అర్హత సాధించడం అందులో ఇద్దరికి 100కిపైగా మార్కులు రావడం ఇది గతంలో ఎప్పుడు ఏ కమిషన్ కార్యాలయంలోనూ జరగలేదు. కమిషన్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు పోటీ పరీక్షలకు హాజరవుతున్నారంటే ఇంకా ఆ కమిషన్‌కు సాంటిటీ ఏముంటుంది, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి నమ్మకం ఎలా కలుగుతుంది. ఇంతమంది పరీక్ష రాస్తున్నారంటే కమిషన్‌లో ఉన్న ఉన్నతాధికారులకు గానీ కమిషన్ సభ్యులకు గానీ అనుమానం రాలేదంటే లోపం ఎక్కడుందని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఇంటిలోనే దొంగలను పెట్టుకొని ఎక్కడో వెతికి ప్రయోజనం ఏముంటుందని నిరుద్యోగులు వాపోతున్నారు. ఎంతో కష్టపడి సంవత్సరాలుగా పోటీ పరీక్షలకు సిద్ధమైన వారు ఇప్పుడు పరీక్షలను రద్దు చేయడంతో వారు తీవ్రఆందోళనలో ఉన్నారు. మళ్లీ పరీక్షలు రాయాలని, అప్పుడు కూడా ఇలా జరగదనే గ్యారంటీ ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కాన్ఫిడెన్షియల్‌గా ఉండాల్సిన పోటీ పరీక్షల ప్రశ్నపత్రాల వ్యవహారం బయటికెలా వెల్లింది. వాటికి సంబంధించిన కాన్ఫిడెన్షియల్ పాస్‌వర్డ్, యూజర్‌నేమ్‌లు ఇతరులకు చెప్పాల్సిన పనేంటి అనేప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాన్ఫిడెన్షియల్‌గా ఉండాల్సిన యూజర్ ఐడీ, పాస్ వర్డ్ బయటికి వెళ్లడంవల్లనేప్రశ్నాపత్రాలు బయటికి వచ్చాయని సిట్‌విచారణలో వెల్లడైనట్టు అధికారులు చెబుతున్నారు. సిట్‌విచారణలో కుట్ర కోణంఉందా.. లేకపోతే కేవలం ఆర్థికంగా లబ్ధిపొందడం అలాగే ఉద్యోగాలు సంపాదించడం ఇవే ప్రధాన కారణాలా? అనే అంశంపై ఇంకా లోతుగా విచారణ చేపడుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన విచారణలో ప్రశ్నాపత్రాలను లీకేజ్ చేసిన నిందితులు ఆర్థికంగా లబ్ధి పొందడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా జరిగినట్టు తెలుస్తోంది. కుట్రకోణం ఏమైనా ఉందా? అనే అంశంపై కూడా సిట్ అధికారులు విచారిస్తున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈ నెల3నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. వాటి కోసం రాష్ట్రవ్యాప్తంగా 4,96,620 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎస్ఎస్‌సీవిద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం కోసం అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 2652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఈ నెల3న జరిగినతెలుగు ప్రశ్నపత్రం పరీక్ష ప్రారంభమైన 7నిమిషాలకే అంటే ఉదయం 9.37గంటలకే వాట్సాప్ ద్వారా బయటికి వచ్చింది. తాండూర్‌లోని ఒక ప్రభుత్వ పాఠశాలలోని పరీక్షా కేంద్రంలోని ఇన్విజిలేటర్ తన ఫోన్ ద్వారా ప్రశ్నపత్రాన్ని ఫోటో తీసి మరో పరీక్షా కేంద్రంలోని ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తికి వాట్సాప్ ద్వారా పంపించాడు. ఇదిఅంతా కూడా పోలీసు విచారణలో తేలింది. ఘటనపై జిల్లాకలెక్టర్ స్వయంగా విచారణ జరిపించి సాయంత్రం నలుగురిని సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. మరుసటి రోజు అంటే ఏప్రిల్ 4న హిందీ ప్రశ్నపత్రం కూడా ఉదయం 9.50 గంటలకు బయటికి వచ్చింది. ఇది ఎలా జరిగిందంటే హన్మకొండ జిల్లాలోని కమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి అంతస్తులో పరీక్ష రాస్తున్నవిద్యార్థి నుంచి చెట్టుపైకి ఎక్కిన ఒక వ్యక్తి బలవంతంగా ప్రశ్నపత్రం లాక్కొని ఫోటో తీసుకొని తిరిగి విద్యార్థికి ఇచ్చాడు. ఆ నిందితుడు తనకు తెలిసిన ఒక మాజీ జర్నలిస్టుకి వాట్సాప్ చేశాడు. ఆ మాజీ జర్నలిస్టు తనకు తెలిసిన మీడియా మిత్రులకు, కొందరు బ్యూరో చీఫ్‌లకు, రాజకీయ నాయకులకు కూడా హిందీ ప్రశ్నపత్రాన్ని వాట్సాప్ ద్వారా పంపించాడు. ఇది కూడా పోలీస్ కేసు నమోదు అయిన తరువాత పోలీసు విచారణలో బయటికొచ్చింది. ఈ ఘటన జరిగిన తరువాత హిందీ ప్రశ్నపత్రం బయటికి వెళ్లిన రూమ్‌లో ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వహిస్తున్న గణితం ఉపాధ్యాయురాలు సబియా మదాహత్‌ను సర్వీస్ నుంచి తొలగిస్తున్నట్టు డీఈవో ఉత్తర్వులిచ్చారు. మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ఆర్డర్స్ ఇచ్చారు. అలాగే తెలుగు ప్రశ్నపత్రం బయటికి రావడానికి కారణమైన ఇద్దరు ఉపాధ్యాయులను కూడా సర్వీస్ నుంచి తొలగిస్తున్నట్టు డీఈవో ఉత్తర్వులు ఇచ్చారు. ●

ఇక్కడ రెండు ప్రశ్నాపత్రాలు కూడా పరీక్ష ప్రారంభం కంటే ముందుగా బయటికి రాలేదు. పరీక్షలు ప్రారంభమైన తరువాతనే బయటికి వచ్చాయి. అంటే కేవలం భద్రతా వైఫల్యం వల్లనే ప్రశ్నపత్రాలు, పరీక్షలు ప్రారంభమైన తరువాత బయటికొచ్చాయి. మొదటి రోజు ఉపాధ్యాయులు సెల్‌ఫోన్స్ తీసుకెళుతున్నారో లేదో చెక్ చేయకుండా లోపలికి పంపించడం వల్ల, అలాగే రెండోరోజు జరిగిన ఘటనలో పాఠశాలకు చుట్టుపక్కల ఎలాంటి పరిస్థితులున్నాయి.. వాటి ద్వారా ఎటువంటి పరిస్థితులు ఎదురవుతాయనే అంచనా అనేది పరీక్షల నిర్వహణలో ఉండే స్థానిక అధికారులకు అవగాహన లేకుండా పోయింది. దీంతో పరీక్షా కేంద్రం ఉన్న పాఠశాల పక్కనే ఉన్న చెట్టుపైకి ఎక్కిన నిందితుడు తనకు కావల్సిన ప్రశ్నపత్రాన్ని విద్యార్థి నుంచి బలవంతంగా లాక్కొని ఫోటో తీసుకొని ప్రశ్నపత్రాన్ని బయ



టికి తీసుకొచ్చాడు. గతంలో ఇటువంటిఘటనలు జరిగిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొనివిధుల్లో ఉన్న ఉన్నతాధికారులు వాటిపై స్థానికంగా ఉండే వారిని అప్రమత్తం చేయాల్సిన అవసరం లేదా? అనే ప్రశ్నాలు తలెత్తుతున్నాయి. టీఎస్‌పీఎస్‌సీ పరీక్షలకు సంబంధించిన పేపర్ల లీకేజీ కావడానికి కాన్ఫిడెన్షియల్‌గా ఉండాల్సిన యూజర్ నేమ్, పాస్‌వర్డ్ బహిర్గతంకావడంకారణమైతే 10వ తరగతి ప్రశ్నపత్రాలు బయటికి రావడానికి పరీక్షా కేంద్రాల దగ్గర, పరీక్షల నిర్వహణలో భద్రతా వైఫల్యాలు కారణాలుగాకన్పిస్తున్నాయి. వీటిని అనుభవాలుగా తీసుకొని భవిష్యత్‌లో జరగబోయే పోటీపరీక్షలను వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యార్థులు, నిరుద్యోగులు, తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# పేర్లతో రణం!

ఎ.వి.వి ప్రసాద్

అరుణాచల్‌ప్రదేశ్

మన ఇంటిలో ఉన్న వస్తువులను ఎవరైనా వచ్చి తమవే అన్నా, వాటికి వారు ఏవో కొత్త పేర్లు పెట్టుకున్నా, ఎవరికైనా ఎలా ఉంటుంది! చైనా వ్యవహారం చూస్తుంటే భారత్‌కు కూడా ఇప్పుడు అలాగే ఉంది. అరుణాచల్‌ప్రదేశ్ విషయంలో చైనా తాడుతెగేదాకా లాగుతోందని ఇటీవల ఆ దేశం చర్యలను చూస్తే స్పష్టమవుతుంది. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం. భారత్ రాజ్యాంగం ప్రకారమే అక్కడ ఎన్నికలు జరుగుతున్నాయి. అక్కడి ప్రజలు భారత ప్రభుత్వానికే పన్నులు చెల్లిస్తున్నారు. ప్రభుత్వంకూడా ఇతర రాష్ట్రాల మాదిరిగానే అరుణాచల్‌కు కేటాయింపులు జరుపుతోంది. మరి ఈ చైనా జోక్యం ఏమిటి? కారణం చైనా సరిహద్దులో అరుణాచల్ ఉండడమే. ఈ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు తమవేనని ఒకసారి, మొత్తం రాష్ట్రమే చైనాలో అంతర్భాగమని మరోసారి ఆదేశం వాదిస్తోంది. ఇప్పుడు ఇంకొంచెం శ్రుతిమించి అరుణాచల్‌లోని 11 ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టి, వాటిని తమ మ్యాప్‌లో చూపడంతో అంతర్జాతీయంగా ఈవిషయం మళ్లీ వివాదాస్పదమవుతోంది. రాష్ట్రంలోని రెండు భూభాగాలు, రెండు జనావాసాలు, ఐదు పర్వతప్రాంతాలు, రెండునదులకు మొత్తం 11 ప్రాంతాలకు సొంత పేర్లు పెడుతూ చైనా పౌర వ్యవహారాల మంత్రిత్వశాఖ గతవారం ఆ జాబితాను విడుదల చేసింది. చైనా తెంపరితనానికి ఇదిపరాకాష్ఠ. చైనా అధికార వార్తా సంస్థ అయిన గ్లోబల్ టైమ్స్ గత సోమవారం హఠాత్తుగా ఈ జాబితాను విడుదలచేస్తూ ఇకనుంచి ఆ ప్రాంతాలను చైనా పేర్లతో పిలవడం జరుగుతుందని తెలిపింది. నిజానికి చైనా ఇలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలా రెండుసార్లు పేర్ల మార్పిడికి పాల్పడింది. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో అప్పట్లో కొంత వెనక్కి తగ్గి, ఇప్పుడు మరికొన్ని కొత్త పేర్లను ప్రకటించింది. అసలు అరుణాచల్‌ప్రదేశ్ పేరునే 'జాంగ్నాన్' గా మార్చేసింది. చైనా తన అధికార ప్రకటనలలో 'జాంగ్నాన్' అనే పిలుస్తూంటుంది. 1987లో అసోంను విభజించి అరుణాచల్‌ను ఏర్పాటు చేసినప్పటి నుంచి చైనా దుందుడుకు చర్యలు మరింత పెరిగాయి. ఈ రాష్ట్రంపై తనపట్టును ఎలాగైనా పెంచుకోవాలని తహతహలాడుతున్న చైనా అందుకే అరుణాచల్ ప్రాంతాలకు తమ పేర్లు పెట్టుకుంటోంది. దాదాపు రెండు వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనా ఇప్పటికే ఆక్రమించినట్లు ఆధారాలున్నాయి. దానికితోడు కొత్తగా ఈ పేర్ల మార్పిడి కొత్తసమస్యలు సృష్టిస్తోంది. చైనా దురాక్రమణవాదం ఈనాటిది కాకపోయినా, ఇటీవల మరింతగా పెరగడమే ఆందోళనకరమైన అంశం. అరుణాచల్‌ను దక్షిణ టిబెట్‌గా పరిగణిస్తూ, దానిపై సర్వహక్కులు తమవేనని చైనా ప్రకటించడం, దానిని భారత్ సమర్థవంతంగా తిప్పికొట్టడం గతంలో చాలా సార్లే జరిగాయి.



అరుణాచల్ మ్యాప్


బౌద్ధమతగురువు దలైలామా భారత్‌లో ఉంటూ టిబెట్‌లో తన కార్యకలాపాలను సాగిస్తుండడంతో దానిపై మరింత ఆగ్రహించి చైనా తనదుందుడుకు చర్యలను పెంచింది. 2017లో ఆరు ప్రదేశాలకు చైనా తన పేర్లుపెట్టి, అరుణాచల్‌లోని ఆ ప్రాంతాలపై తమదే అధికారమని చైనా ప్రభుత్వం ప్రకటించింది. అమెరికా, మరికొన్ని దేశాల మద్దతుతో భారత్ చైనా ప్రయత్నాలను అప్పట్లో గట్టిగానే వ్యతిరేకించింది. అయినా రెండేళ్ల క్రితం మళ్లీ 15 ప్రాంతాలకు చైనా భాషలో డ్రాగన్ ప్రభుత్వం పేర్లు పెట్టింది. ఇప్పుడు మరో 11 ప్రాంతాలకు మళ్లీ తన పేర్లు పెట్టుకుంది. ఇలా మొత్తం అరుణాచల్ ప్రాంతాలన్నీ తమవే అని చెప్పుకొనడానికి చైనా వ్యర్థ ప్రయత్నాలు చేస్తోంది. భారత్ ఇరుగుపొరుగు దేశాలన్నిటిని తన అధీనంలోకి తెచ్చుకొని, తద్వారా భారత్‌పై పెత్తనం చెలాయించాలనే చైనా దురాక్రమణవాదానికి ఈ పేర్లమార్పిడి మరింత ఊతమిస్తుందనే చెప్పాలి. చైనా రూపొందించిన కొత్త సరిహద్దు చట్టంపట్ల భారత్ ఇప్పటికే తన నిరసనను ప్రకటించింది కానీ అది చైనా దుందుడుకు చర్యలను నిరోధించలేకపోతున్నదనే చెప్పాలి. ఈ కొత్త చట్టం పరిధిలోకి అరుణాచల్‌ను తీసుకురావడానికి చైనా గట్టిగా ప్రయత్నిస్తోంది. చైనా అప్పుడప్పుడు తనవిగా ప్రకటించిన ఇతర దేశాల భూభాగాలను స్వాధీనం చేసుకొనడానికి ఈ కొత్త చట్టం చైనా ప్రభుత్వానికి అధికారం ఇస్తోంది. చైనా తన ఇష్టం వచ్చినట్లుగా అందుకే చొరబాట్లకు పాల్పడుతోంది. కొద్ది నెలల క్రితం తవాంగ్ సెక్టార్‌లోని ఒక సైనిక పోస్టును చైనా దురాక్రమించుకొని సరిహద్దులను మార్చివేయడానికి ప్రయత్నించింది. అంతేగాక చైనా, భారత్ సరిహద్దు ప్రాంతంలో కొన్ని శాశ్వత నిర్మాణాలు చేపట్టి క్రమంగా ముందుకు కదులుతోంది. భారత్ సార్వభౌమాధికారాన్ని పట్టించుకోకుండా చైనా పాల్పడుతున్న ఈ దుందుడుకు చర్యలను అంతర్జాతీయ సమాజం అనేకసార్లు ఖండించింది. కానీ డ్రాగన్ మాత్రం తన దుర్మార్గబాటలోనే సాగుతోంది. చైనా అంతర్గతంగా ఏ దేశానికి ఏపేరు పెట్టుకున్నా, ఏ దేశంలోని ఏ ప్రాంతానికి ఏ పేరు పెట్టుకున్నా వచ్చిన నష్టమేమీలేదు. కానీ తాను పేరు పెట్టుకున్న ప్రాంతాలన్నీ తమవే అనడమే హాస్యాస్పదంగా ఉంది. గతంలో లడఖ్‌లోని దెమ్‌చోక్ ప్రాంతం తమదే అని ప్రకటిస్తూ దానికి పరిగాన్ అని పేరు పెట్టినప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించి ఐక్యరాజ్య సమితి దృష్టికి తీసుకు వెళ్లింది. అమెరికా, సమితి చేసిన కృషితో చైనా అప్పట్లో కొంతవెనక్కి తగ్గింది. చైనా తెంపరితనాన్ని నిలువరించడంలో భారత్ విఫలమైతే అది చాలా ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తుంది. త్వరలో జరిగే షాంఘై సహకార సంస్థ సదస్సులో భారత్ దీనిపై గట్టి చర్యలు తీసుకొనకపోతే మరిన్ని ప్రమాదాలను స్వాగతించినట్లవుతుంది. కేంద్ర నాయకత్వం పటిష్టమైన వ్యూహాన్ని రూపొందించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●

# రష్యా పొరుగుదేశాలకు 'నాటో' భరోసా!

గన్ని మోహన్

బెల్జియం

ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు దిగి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా ఇపుడు ఉక్రెయిన్ లాంటి దండయాత్రల భయాలు తమకు కూడా భవిష్యత్తులో ఎదురవుతాయన్న ముందస్తు వ్యూహంతో కొన్ని యూరోపియన్ చిన్నదేశాలు నాటో కూటమిలో చేరేందుకు ఉత్సాహం చూపిస్తున్నాయి. ఉక్రెయిన్ రష్యా వివాదం నాటో కూటమిలో చేరిక నుంచే ప్రారంభం కావడంతో ఇతరత్రా చిన్నదేశాలు కూడా ఇపుడు నాటో కూటమిలో చేరడం ద్వారా తమ సైనిక మద్దతును పెంచుకోవచ్చని భావిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఈ వారం సుదీర్ఘకాలంగా నాటోలో చేరేందుకు యత్నిస్తున్న చిన్నదేశం ఫిన్‌ల్యాండ్ ఎట్టకేలకు నాటోలో చేరగలిగింది. ఫిన్‌ల్యాండ్‌ను నాటో కూటమిలోకి స్వాగతిస్తున్నట్లు నాటో ఛీఫ్ స్టోల్టెన్‌బర్గ్ ప్రకటించడంతో ఇపుడు ఫిన్‌ల్యాండ్‌కు నాటో కూటమిలో సభ్యత్వం లభించినట్లయింది. మరో చిన్నదేశం స్వీడన్ కూడా నాటోలో చేరిక కోసం దరఖాస్తు చేసింది. గడచిన 200 ఏళ్లుగా ఇతర పాశ్చాత్య సైనిక కూటమిలో చేరని స్వీడన్ ఇపుడు ఉక్రెయన్ రష్యా యుద్ధంతో నాటోలో చేరేందుకు దరఖాస్తు చేసింది. ఈ దరఖాస్తును టర్కీ, హంగరీ దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. నాటోలో చేరాలన్న దేశం పట్ల కూటమిలోని ఏ ఒక్కదేశం అభ్యంతరం చెప్పినా ఆ దేశం నాటోలో చేరడం వాయిదాపడుతూ వస్తుంటుంది. ఇప్పటికి అలా పలు పర్యాయాలు ఈ రెండు దేశాల చేరిక వాయిదా పడింది. ఇపుడు ఫిన్‌ల్యాండ్‌కు లైన్‌క్లియరవడంతో ఇక స్వీడన్ వంతు వచ్చింది. ఫిన్‌ల్యాండ్ చేరికతో ఇపుడు నాటోకూటమిలో సభ్యదేశాల సంఖ్య 31కి పెరిగింది. రెండోప్రపంచ యుద్ధంలో సోవియట్ సేనల చేతిలో ఓటమి చెందినప్పటినుంచి ఫిన్‌ల్యాండ్ తటస్థవైఖరితోనే కొనసాగింది. అయితే ఉక్రెయిన్‌పై దండయాత్రతో రష్యానుంచి ఎప్పటికైనా ముప్పుతప్పదన్న భావనతో ఇపుడు ఆదేశం నాటో కూటమిలో చేరింది. 1949 నాల్గవ తేదీ నాటో ఆవిర్భావం జరిగింది. 74వ వార్షికోత్సవం రోజున ఫిన్‌ల్యాండ్ నాటోలో చేరడాన్ని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు స్వాగతించాయి. ఫిన్‌ల్యాండ్‌తో పాటు ఇపుడు ఉత్తర యూరోప్‌లోని దేశాలుసైతం నాటోలో చేరికకు ఉత్సాహం చూపుతున్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అవుతున్న ఫిన్‌ల్యాండ్‌లో సంకీర్ణ కూటమి కూడా నాటో నైతిక మద్దతుతో సరిహద్దును అంగుళం కూడా పోనివ్వకుండా కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేసింది. రష్యాతో ఫిన్‌ల్యాండ్‌కు 1340 కిలో మీటర్ల సరిహద్దు ఉంది. ఎప్పటికైనా మళ్లీ తమపైకి దాడికి రావచ్చన్న భావనతో నాటోలో చేరాలనే దృఢ సంకల్పానికి వచ్చింది. ఫిన్‌ల్యాండ్ పార్లమెంటు కూడా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. 1939 ఆ తర్వాత 1940ప్రాంతాల్లో ఫిన్‌ల్యాండ్‌కు తక్కువ సైనిక బలగం ఉందని గుర్తించి రష్యా దాడికి దిగింది.



నాటో

వింటర్‌వార్‌గా చెప్పుకునే ఈ యుద్ధంలో కొంతభూభాగం కోల్పోయినా ఫిన్నిష్ బలగాలు రష్యాసేనలను తిప్పి కొట్టాయి. అప్పటి నుంచి సైనిక బలగాలను పెంచుకుంటున్న ఫిన్‌ల్యాండ్‌కు ఇపుడు 2.80 లక్షలమంది సైనిక బలగం ఉంది. ఇపుడు నాటోలో చేరడంద్వారా 5.5 మిలియన్ల జనాభా ఉన్న ఈ చిన్నదేశం అన్ని రంగాల్లోను రక్షణ వ్యవస్థను పెంచుకున్నట్లయింది. అంతేకాకుండా 1995నుంచి యూరోపియన్ యూనియన్ సభ్యదేశంగా కూడా ఉంది. నాటో కూటమి విస్తరణను ముందు నుంచీ వ్యతిరేకిస్తున్న రష్యా ఇపుడు ఆ కూటమి చర్యలను తీవ్రంగా ప్రతిఘటి స్తామని చెపుతోంది. సైనిక చర్య, లేదా దౌత్యపరం గాను, మిలిటరీ, టెక్నికల్ ఇతర అన్ని మార్గాల్లోనూ ప్రతీకారం తీర్చుకుంటామని చెపుతోంది. నాటోలోనికి ఫిన్‌ల్యాండ్‌ను ఆహ్వానించడం వల్ల తమ దేశ సరిహద్దు చుట్టూ నాటో కూటమి విస్తరించేందుకు కుట్రలు చేస్తోందని, ఎంతమాత్రం ఆమోదించబోమని చేసిన రష్యా హెచ్చరికలను కూడా నాటో లక్ష్య పెట్టలేదు. భూగోళంపై ఎదురవుతున్న యుద్ధ సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థ (నాటో) విస్తరణ ప్రణాళికలు అమలు చేయాల్సిందేనని వాదిస్తోంది. ఫిన్‌ల్యాండ్ చేరడం వల్ల నాటో తన ఆయుధ సామగ్రి, స్థావరాలను, వైమానిక, నావికా స్థావరాలను కూడా ఆ సరిహద్దుల్లో మొహరించి తమకు యుద్ధ హెచ్చరికలను జారీచేసే ప్రమాదం ఉందని చెపుతోంది. రష్యాకు ఇప్పటికీ ఫిన్‌ల్యాండ్‌తో సరిహద్దు వివాదాలున్నాయి. ఇపుడు ఉక్రెయిన్‌పై దాడికి పూనుకున్నట్లే రష్యా ఫిన్‌ల్యాండపైకి వస్తే భద్రతకోసం ఆ దేశం కోరిన పక్షంలో భారీ సైనిక బలగాలు, ఆయుధ సామగ్రిని తరలిస్తామని చెప్పడం ద్వారా నాటో చీఫ్ ఇపుడు రష్యాకు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చినట్లయింది. నాటో సభ్యత్వం వల్ల ఫిన్‌ల్యాండ్ భద్రతకు కూటమి ఇనుపచట్రం లాంటి రక్షణ వ్యవస్థను కల్పించినట్లయిందని, అలాగే ఇక స్వీడన్‌ను కూడా అడ్డంకులన్నింటినీ అధిగమించి కూటమిలో చేర్చుకునేందుకు త్వరలోనే ముహూర్తం ఖరారవుతుందని చీఫ్ చేసిన వ్యాఖ్యలు ఇపుడు రష్యా యుద్ధవిస్తరణకు కొంత బ్రేకులు వేసినట్లయింది. అయితే నాటో కూటమిలో చేరాలన్న ఉక్రెయిన్ కాంక్ష ఇప్పటికీ అనిశ్చిత స్థితిలోనే ఉంది. అసలు ఈ నాటో సభ్యత్వం ప్రతిపాదనే ఇపుడు రష్యా ఆగ్రహానికి కారణం అయిందన్న వాదన కూడా ఉంది. ఇపుడు ఫిన్‌ల్యాడ్ చేరిక ద్వారా నాటో విస్తరణకు మార్గం మరింత సులువయింది. ఇప్పటికే నాటో ఉనికిని మరింత విస్తరిస్తామని, మరిన్ని కసరత్తులు చేస్తామని, నార్డిక్ ప్రాంతంలో తమ ఉనికి, పట్టు, స్థావరాలను మరింతగా పెంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని చీఫ్ చేసిన వ్యాఖ్యలు ఇపుడు నాటో సైనిక కూటమి మరింత విస్తరణ దిశగా ముందుకు పోతున్నదని నిస్సందేహంగా చెప్పగలం. ●

# కాలం చెల్లిన మార్గంలో మావోయిస్టులు!



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

తాజాగా జార్ఖండ్ రాష్ట్రంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు కీలక మావోయిస్టులు మరణించారు. వీరిలో ఇద్దరిపై రూ.25 లక్షల చొప్పున, మరో ఇద్దరిపై రూ.5 లక్షల చొప్పున రివార్డు ఉందని ఆ రాష్ట్ర డిజిపి అజయ్ కుమార్ సింగ్ చెప్పారు. ఈ సందర్భంగా రెండు ఎ.కె 47 తుపాకులు, రెండు నాటు తుపాకులు, మరికొన్ని ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో మరి కొందరు మావోయిస్టులు గాయపడి ఉంటారని కూడా చెప్పారు. ఏప్రిల్ ఒకటిన మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో లక్షరూపాయల రివార్డుగల ఓ మావోయిస్టు మరణించాడని పోలీసు అధికారులు ప్రకటించారు. మరుసటి రోజు ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో సముంద్ అలియాస్ సుమన్ సింగ్ సంజయ్ కుమార్ ఊసిండీ, పరాశరం ధన్‌గుల్ అనే కీలక మావోయిస్టులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వీరు పలు ప్రాంతాల్లో వాహనాలు దగ్ధం, పోలీసు ఇన్‌ఫార్మర్ల పేర అమాయకులను హత్య చేశారని తెలుస్తోంది. అలాగే పోలీసులే లక్ష్యంగా ఏర్పాటు చేసిన పెద్దమందు పాతరను పోలీసులు నారాయణ్‌పూర్ జిల్లాలో నిర్వీర్యం చేశారు. దాంతో ప్రమాదంతప్పింది. ఇది కేవలం మూడు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో మావోయిస్టులు హల్‌చల్, వారు ఎదుర్కొన్న ఎదురు దెబ్బలు. అంతేగాక ఇంకా ఎంతో నెత్తురు నేలపాలైంది. వీటిని పరిశీలిస్తే ఇవి కాలానుగుణమైన కార్యక్రమాలేనా? అన్న ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. కాదు, కానేకాదు అన్న సమాధానం స్పష్టాతిస్పష్టంగా కనిపిస్తోంది. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజల సాధికారతను కాపాడుతూ వారి సంక్షేమం, అభివృద్ధికి పాటుపడాలి. అది వారి ధర్మం, లక్ష్యం. మావోయిస్టుల కార్యాచరణ, ఆలోచన ఇందుకు పూర్తి భిన్నంగా కొనసాగడం విషాదం. దశాబ్దాలుగా ఇదే వ్యవహారం కొనసాగిస్తే అదెలా ఆమోదయోగ్యమవుతుంది? వారి చర్యలపై ప్రశ్నాచిహ్నాలు తప్పక తలెత్తుతాయి. తలెత్తాలి కూడా. వారి హింసాకాండ, ఆయుధాల ప్రదర్శన కారణంగా చాలా మంది మౌనం వహించడం, నోరు మెదపకపోవడమంటే సమాజం మద్దతు తమకుందని మావోయిస్టులు తమకు తాము భావించుకుని చెలరేగిపోతే అదెలా సబబు అనిపించుకుంటుంది? ఓవక్క ప్రపంచం కుంచించుకుపోయి చిన్న దవుతుంటే, సాంకేతిక పరిజ్ఞానం విశ్వరూపంతో సరి హద్దులు చెరిగిపోతుంటే డిజిటల్ టెక్నాలజీ పల్లెలకు సైతం పాకి, ఇంటర్‌నెట్ సౌకర్యం ఇంటింటికి అందు తూ ఉంటే కొత్త తరాలు తమ ఆకాంక్షల కనుగుణంగా తమ జీవితాలను పండించుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటే, అటు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ఇటు గుజరాత్ నుంచి ఈశాన్య రాష్ట్రాల వరకు దేశమంతా ఓ సరికొత్త జోష్‌తో, గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని వీక్షిస్తూ, ఆస్వాదిస్తూ అనుభవిస్తూ తమశక్తి సామర్థ్యాల మేరకు ఎదుగుతూ దేశ పురోభివృద్ధిలో తాము ఓ సమిధలా మారుతున్న వైనం స్పష్టంగా కనిపిస్తున్న వేళ మావోయిస్టుల ఈ నిరర్థక హింసాకాండ, హత్యాకాండ, కాలం చెల్లిన మార్గంలో రక్తం చిందించడం నిందనీయం. ప్రపంచమంతా ప్రజాస్వామ్యం ఇరుసుపై తిరుగుతోంది. ప్రజల చుట్టూనే సమస్తం కొనసాగుతోంది. దీన్ని తమ సౌకర్యార్థం విస్మరించి ఇది పెట్టుబడి దారుల ప్రపంచం, సామ్రాజ్యవాద శక్తులువిజృంభిస్తున్న సందర్భం అంటూ వారి నివారణ పేర, వారిని నిలువరించే మిషతో ఇలా ఆయుధాలు పట్టి అరణ్యాలలో తిరిగితే ప్రయోజనం ఉంటుందా? ఫలితం వస్తుందా? ఇది కోటి రూకల ప్రశ్న. ఫలితం శూన్యమని చరిత్ర చర్విత చరణంగా చాటిచెబుతూనే ఉంది. చివరకు మావో ఏ చైనాలో భూతలస్వర్గం సృష్టిస్తానని, కష్టజీవుల నియంతృత్వ పాలనలో సమసమాజం ఏర్పడుతుందని నమ్మి పోరాడారో ఆ చైనా ఇప్పుడు ఎలా ఉంది? మావో ఆలోచనల్ని ఆయన మరణం తరువాత పూర్తిగా పక్కన పెట్టి, సంపద సృష్టికీలకం అన్న ఏకైక సూత్రంతో మావో అనుచరులు ముందడుగు వేశారు. వారిలో



డెంగ్ జియావో పింగ్ ప్రాతఃస్మరణీయుడు. గత 45 ఏళ్లలో చైనా రూపురేఖలు సమూలంగా మారిపోయాయి. ఈ అద్భుతం ఎలా జరిగింది? మావో సిద్ధాంతాలు, మార్క్స్ సూత్రాల వల్ల మాత్రం కాదని భారత మావోయిస్టులకూ తెలుసు. అయినా ఇక్కడ ఆ కాలం చెల్లిన మార్గంలోనే ప్రయాణించ బూనుకోవడంలో ఏమైనా అర్థం ఉందా? ఇది ప్రజలను వంచించడం కాదా? వారి ఆకాంక్షల్ని అభివృద్ధిని కాలరాయడమవదా? అందరూ నిశితంగా ఆలోచించవలసిన అంశమిది. కేవలం తమ మనో కామనను సంతృప్తి పరుచుకోవడానికి, తాము పట్టిన కుందేలుకు మూడేకాళ్లు అంటూ వాదిస్తూ పిడివాదంతో వాస్తవాలను పరిణామక్రమాన్ని, అత్యద్భుతంగా విరబూసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని, శ్రమశక్తిని ప్రత్యామ్నాయంగా యంత్రశక్తి, కృత్రిమ మేధాశక్తి పెద్దఎత్తున ఆవిర్భవించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ముతకరీతిలో వ్యవహారాలు నడవడం, శాస్త్రీయమంటూ అశాస్త్రీయంగా ఆలోచించడం, వింతైన పోకడ తప్ప, ప్రజోపయోగ పోరాటమవదు. శ్రమ దోపిడీ నిర్వచనం సంపూర్ణంగా కనుమరుగైన సందర్భంలో దానిపేరసాయుధ పోరాటమంటూ దండకారణ్యంలో సైన్యం ఏర్పాటునకు సిద్ధపడటం ఏమైన విజ్ఞత అనిపించుకుంటుందా? మానవ వనరులు, ఇతర వనరులు పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి వారి కొత్త తరాల్లో సమకాలీన జ్ఞానవృద్ధికి వెచ్చిం చడంలో అర్థం ఉంటుంది కాని, తమ రాజ్యకాంక్ష రాజ్యాధికార దాహం లాలసకోసం కోట్లాది మంది ప్రజలను పణంగా పెట్టడం 21వ శతాబ్దంలో క్షమించరాని నేరమే అవుతుంది తప్ప గొప్ప త్యాగం అనిపిం చుకోదు. ప్రపంచమంతా ఇప్పుడు భారతదేశం వైపు చూస్తోంది. అగ్రరాజ్యాలు సైతం సాధించ లేని ఆర్థిక ప్రగతిని దేశం సాధిస్తోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, ఎగుమతులు పెరుగుతున్నాయి. సేవలరంగంలో నెంబర్ వన్‌గా నిలిచాం. ఆవిష్కరణల్లో స్టార్టప్ సంస్కృతిలో అగ్రభాగాన ఉన్నాం. దేశవ్యాప్తంగా టెలి కమ్యూనికేషన్స్, రోడ్లు, రవాణా అనూహ్యరీతిలో అభివృద్ధిని సాధించాయి. వందేభారత్ రైళ్లు ఇందుకు తాజా నిదర్శనం. పల్లెల్లోనూ ప్రగతి ఫలాలు కనిపిస్తున్నాయి. చివరకు ఆదివాసీ గూడాల్లోనూ ఆ ఛాయలు అగుపిస్తున్నాయి. ఆశించినంత జరగ లేదన్న అసంతృప్తి ఉండటం వేరు, అసలేం జరగడం లేదని వాపోవడం వేరు. మావోలు అలా వాపోతూ ఆయుధాలు పట్ట మంటున్నారు. పిండికొద్దీరొట్టె అన్న మాట అభివృద్ధికి అతికినట్టు సరిపోతుంది. మరింత వేగంగా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే మరింత సంపద సృష్టి అవసరం. అటువైపే అడుగులు బలంగా పడుతున్నాయి. అందుకే చైనా స్థాయికి చేరు కోవాలన్న స్పర్థ అన్ని రంగాల్లో కనిపిస్తోంది. ఇవి ఉత్తమాటలు కాదు. ఆచరణలో గణాంకాల రూపంలో కనిపిస్తున్న వాస్తవాలు. చివరికిప్పుడు డాలర్‌కు ప్రత్యామ్నాయం రూపాయి కాబోతుందన్న మాట బలంగా నిపుణులనోట వినబడుతోంది. అంటే ఏమిటి అర్థం? సంపద పెరుగుతోందనేగా? అగ్రరాజ్యమైన బ్రిటన్‌కు చెందిన 72 ఉపగ్రహాలను ఇటీవలి ఇస్రో అంతరిక్షంలోకి ప్రవేశ పెట్టి ఘనతను సాధించడమేగాక పెద్దమొత్తంలో వేలకోట్ల ఆదా యం ఆర్జించింది. ఇది కేవలం మచ్చుకు ఒక విషయం మాత్రమే. ఈ గ్రోత్, పంథా మావోయిస్టులకు నచ్చడం లేదు. తమ సిద్ధాం తాల ప్రకారం జరగాలంటున్నారు. వారి సిద్ధాంతాలను అటు చైనా, రష్యా, కాంబోడియా, వియత్నాం తూర్పు యూరప్‌దేశాలు, తాజాగా నేపాల్ మావోలు సైతం పక్కన పెట్టారన్న విషయం మరిచి ఇంకా వందయాభై ఏళ్ల వెనక్కి వెళ్లి మార్క్స్ కాలపు సూత్రాలు, సిద్ధాంతాలు, సమీకరణాలనే ఆదర్శంగా తీసుకుని ఆయుధాలతో రెచ్చిపోయి, అడవులను ఎర్రబార్చి, వనరులను ధ్వంసం చేసి, పాత వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించి దాని స్థానంలో నూతన వ్యవస్థ సమసమాజాన్ని ఏర్పాటు చేస్తామని పదేపదే కలవరిస్తూ కల్లోలం సృష్టించడం నిజంగా దురదృష్టకరం. ఆ విప్లవాల యుగం గతించిందని తెలిసినా పునఃప్రతిష్టిస్తామని వీరంగం వేయడం మహావిషాదం. ఇది డిజిటల్ విప్లవాల కాలం. కృత్రిమ మేథశాసిస్తున్న సందర్భం. పొలాల్లో కార్ఖానాల్లోనూ ఇదే దర్శనమవుతోంది. చివరికి మావోయిస్టుల చేతుల్లో ఆధునిక కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు కనిపిస్తాయి. అయినా సుత్తి కొడవలి, ఎర్రజెండా ఎర్రకోటపై ఎగరేస్తామని పంతం పట్టి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టడం ఏరకంగానూ ప్రసాంగికం కాదు. కాబట్టి మావోలు ఆత్మపరిశీలన, ఆత్మవిమర్శ చేసుకుని సరైన మార్గంలో పేదలను నడిపిస్తారని విశ్వసిద్దాం. ●

# ఒక్కరోజులో కరోనా కేసులు 6153, మృతి 9 మంది

## దేశంలో మొత్తం బాధితులు 4,47,51,259

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 6153 కేసులు నమోదయ్యాయి. మృతి 9 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,51,259 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,89,111 మంది కోలుకోగా 31,194 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనాకారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,954కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.74 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,48,599కి చేరగా, 79,95,655 మంది వరకు కోలుకున్నారు. 1,48,457మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,46,302కి చేరింది. అందులో 67,64,047మంది కోలుకున్నారు. 71,646మందిమరణించారు. కర్ణాటకలో పాజిటీవ్ కేసులసంఖ్య40,79,258కిచేరింది. అందులో 40,37,332 మంది కోలుకున్నారు. 40,330మంది మరణించారు. తమిళ నాడులో బాధితుల సంఖ్య35,98,320కి చేరగా అందులో 35,58,740 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.



బిజెపిలో చేరిన రాజగోపాలచారి మునిమనవడు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** భారతదేశ తొలి గవర్నర్ జనరల్ సి.రాజగోపాలచారి మునిమనవడు, కాంగ్రెస్ మాజీనేత సిఆర్ కేశవన్ శనివారం బిజెపిలో చేరారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీలో తనకు చోటుకల్పించినందుకు బిజెపి పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని కేశవన్ ఈసందర్భంగా వ్యాఖ్యానించారు. తనను పార్టీలోకి తీసుకోవడం ద్వారా సి.రాజగోపాలచారితో సహ దేశ నిర్మాణంలో పాలుపంచుకున్న మహనీయులపట్ల బిజెపికి ఉన్న గౌరవానికి నిదర్శనమని కేశవన్ అన్నారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధానాలు, అవినీతిరహిత పాలన కోసం చేస్తున్న కృషి తనను ఆకర్షించాయని ఆయన తెలిపారు. బిజెపిలో చేరడానికి ముందు కేశవన్..కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తన రాజీనామాకు కారణాలను అందులో వివరించారు. రెండు దశాబ్దాలుగా పార్టీ కోసం పని చేయడానికి తనను ప్రోత్సహించిన విలువలు ప్రస్తుతం ఏమాత్రం కనిపించడం లేదన్నారు. పార్టీలో ఇప్పటివరకు వివిధ పదవులు ఇచ్చినందుకు సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని లేఖలో పేర్కొన్నారు..తనుపుడు తన నూతన పంథాను నిర్మించుకోవాల్సి ఉన్నదన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్‌దే హవా: శరద్ పవార్

**బెంగుళూరు, ఏప్రిల్ 8:** కర్ణాటకలో వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీ అధినేత శరద్ పవార్ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే హవా అని ధీమాగా చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని నమ్మకంగా చెప్పారు. అయితే ఈ ఎన్నికలను వచ్చే ఏడాది జరుగనున్న జాతీయ ఎన్నికల కోణంలో చూడలేం. కానీ బిజెపి మాత్రం ఎన్నికల ప్రచారంలో జాతీయ అంశాలను రాష్ట్ర సమస్యలతో ముడిపెట్టే యత్నం చేస్తోంది. నా అంచనా ప్రకారం కర్ణాటకలో రెండు రకాలు ఎన్నికలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం దృష్టిలో ఇవి జాతీయ ఎన్నికలు కానీ రాష్ట్రాలకు సాధారణ ఎన్నికలే. అయితే రాష్ట్ర ఎన్నికల్లో వేరే గేమ్ స్ట్రాటజీ ఉంటుంది. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో బిజెపి ప్రభుత్వాలు కావు, అందువల్ల కర్ణాటకలోఖచ్చితంగా కాంగ్రెస్ గెలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అలాగే రాష్ట్రాలలో బిజెపియేతర పార్టీలు అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా గెలుపొందాయో అందరికీ తెలుసు కాబట్టి రాష్ట్ర ఎన్నికల విషయానికి వస్తే వాస్తవ పరిస్థితులు విభిన్నంగా ఉంటాయి. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఎమ్మెల్యేలు విడిపోయి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ రాజస్థాన్, ఢిల్లీ, పంజాబ్, పశ్చిమబెంగాల్ వంటి అనేక రాష్ట్రాల్లో బిజెపియేతర పార్టీలే అధికారంలో ఉన్నాయి. వచ్చే ఏడాది జరగనున్న జాతీయ ఎన్నికల గురించి ప్రతిపక్షాలు కలిసి ఏదో ఒకటి చేయాలని లేకుంటే బిజెపిని ఓడించడం కష్టం. అందరూ ఐక్యంగా ఉండిచేస్తే గానీ బిజెపిని మట్టికరిపించలేం అని పవార్ అన్నారు. కాగా, ప్రస్తుతం కర్ణాటకలో బిజెపి అధికారంలో ఉంది. 2008లో దేశంలో దక్షిణాది ప్రాంతంలో తొలిసారిగా అధికారంలోకి రావడంతో అదే రాష్ట్రంలో మరో దఫా విజయం సాధించాలని బిజెపి గట్టిగా యత్నిస్తోంది.

# 68.49 కోట్లకు పెరిగినకేసులు

## 68.37 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 8:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అటు ఇన్‌ఫ్లుయేంజా కేసులతోపాటు ఇపుడు వైరస్ ఉపవేరియంట్లు రాజ్యమేలుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా భారత్‌లో 68.49కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.37 లక్షలమందిచనిపోయారు. మరో 39,706మంది పరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 65.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 24.81కోట్ల మందికికరోనా సోకివారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6428 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 12.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 16.24 లక్షలమంది చనిపోయారు. మరో 6976 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.73 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.56 కోట్లకుపైగాకరోనా కేసులు రాగా 15.42 లక్షలమంది చనిపోయారు. మరో 15,510 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20లక్షలకుపైగానమోదుకాగా మరో 1.41 కోట్లకు పైగా ఇప్పటికీ బాధితులు వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో10,171 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,29,548 మందిపరిస్థితి విషమంగా ఉంది.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,672 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,707 మందిపరిస్థితి మరింత విషమంగా ఉన్నట్లుతేలింది. 19 ద్వీప కల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 26,792 మందిచనిపోయారు. రికవరీలు1.38కోట్లకుపైగా నమోదుకాగా మరో1,50,277మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.

# అదానీ అంశంలో ప్రతిపక్షాలతో విభేదించిన శరద్‌పవార్

## జెపిసి డిమాండ్ అర్థరహితమన్న ఎన్‌సిపి నేత

## అదానీ, అంబానీ సంస్థలు దేశానికి చేసిన సేవల్ని కూడా గుర్తించాలని వ్యాఖ్య



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** అదానీ అంశంలో సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జెపిసి)తో దర్యాప్తు జరిపించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌తో తాను విభేదిస్తున్నానని ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో సంఖ్యాబలం ప్రాతిపదికన జెపిసి చైర్మన్‌గా నియమితులయ్యేది అధికార బిజెపి సభ్యుడే అయినందున దర్యాప్తునకు అర్థమే ఉండదని పవార్ అన్నారు. ఆరోపణలు వచ్చింది అధికార పార్టీపైనే అని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిటీ ఏర్పాటైనందున జెపిసి అవసరం లేదని పవార్ స్పష్టం చేశారు. మరో వైపు అదానీ గ్రూప్‌ను సమర్థించే వ్యాఖ్యలు కూడా పవార్ నుంచి రావడంతో ప్రతిపక్షాలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

అదానీ, అంబానీ అంటూ రాహుల్‌గాంధీ విమర్శించే తీరు సరైంది కాదని పవార్ అభిప్రాయపడ్డారు. తాను రాజకీయాల్లోకి ప్రవేశించిన కొత్తలో టాటా, బిర్లా అంటూ విమర్శించేవారిని చూశానని, ఆ తర్వాత ఆ సంస్థల వల్ల దేశానికి అందిన సేవలు చూసి ఆశ్చర్యపోయానని పవార్ అన్నారు. ఇప్పుడు ఆ సంస్థల స్థానంలో అంబానీ, అదానీ సంస్థలపై విమర్శలు సాగుతున్నట్లుగా అనిపిస్తోందని పవార్ అన్నారు. ఇప్పుడు ఈ రెండు సంస్థలు దేశ మౌలిక వసతుల కల్పనలో చేసిన కృషిని పరిగణనలోకి తీసుకోవాలని పవార్ అన్నారు. పెట్రో రసాయనాల విషయంలో అంబానీ కంపెనీలు, విద్యుత్ ఉత్పత్తి విషయంలో అదానీ కంపెనీలు కృషి చేశాయని పవార్ అన్నారు.

ఎన్‌డిటివికి పవార్ ఇచ్చిన ఇంట ర్వ్యూలో చేసిన పలు వ్యాఖ్యలు ఇప్పుడు ప్రతిపక్షాల మధ్య సుదీర్ఘ చర్చకు దారితీసే అవకాశాలున్నాయి. ఎన్‌డిటివి యాజమాన్యం ప్రస్తుతం అదానీ గ్రూప్ చేతుల్లోకి వెళ్లిందన్నది తెలిసిందే. ఇటీవలి పారి్లమెంట్ సమావేశాల్లో మిగతా ప్రతిపక్షాలతోపాటు తమ ఎన్‌సిపి కూడా జెపిసి డిమాండ్‌కు పట్టుపట్టిన విషయం వాస్తవమేనని పవార్ అంగీకరించారు. ఇప్పుడు తన వైఖరి మారిందని పవార్ చెప్పుకొచ్చారు. ప్రతిపక్షాలు అధికార పార్టీపై పోరాడేందుకు నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు లాంటివి అనేక అంశాలున్నాయని పవార్ పేర్కొన్నారు. అదానీ గ్రూప్ కంపెనీలు 2014 తర్వాత(మోడీ అధికారం చేపట్టిన తర్వాత) స్టాక్ మార్కెట్‌లో అనూహ్యంగా తమ షేర్ విలువల్ని పెంచుకున్నాయని అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడైన తర్వాత జరిగిన పరిణామాలు తెలిసిందే.

# ప్రధాని మోడీ, సిఎం స్టాలిన్ భాయిభాయీ!



**చెన్నై, ఏప్రిల్ 8:** తెలంగాణ పర్యటనలో పరోక్షంగా కెసిఆర్‌పైనా, పాలనపైనా విమ ర్శలుచేసిన ప్రధానిమోడీ చెన్నైలో మాత్రం అందుకు విరుద్ధంగా కనిపించారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఆయన్ను కలిసి చర్చలు జరిపారు. ప్రధాని మోడీతో కరచాలనం చేసి చెన్నై ఎయిర్‌పోర్టు టెర్మినల్‌లో ఉన్న ప్రదర్శనలను వీక్షిస్తూ కనిపించారు. తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రధాని పర్యటనకు హాజరుకాని విషయం తెలిసిందే. తెలంగాణ కార్యక్రమాల్లో ప్రధానిమోడీ రాష్ట్ర నాయకత్వాన్ని విమర్శించారు. కేంద్రం ప్రారంభించిన ప్రాజెక్టులను రాష్ట్రం అమలు చేయడంలేదని అడ్డుకుంటున్నదని నిప్పులు చెరిగారు. తెలంగాణ గవర్నర్ తమిలిసై సౌం దరరాజన్ ప్రధానితోపాటు పర్యటనలో పాల్గొన్నారు. రాష్ట్రనాయకత్వంపై ప్రధాని తీవ్రస్థాయిలో పరోక్ష విమర్శలుచేసారు. అదే తమిళనాడు పర్యటనలో భిన్నంగా కనిపించారు. తమిళనాడులో గవర్నర్ ఆర్ఎన్‌రవి ఇటీవలే రాజకీయ తుపానుకు తెరతీసారు. 2018నాటి యాంటి స్టెరిలైట్‌నిరసనలకు విదేశీ నిధులు అందాయని చెపుతున్నారు. ఇందుకుసంబంధించి డిఎంకె అప్పట్లోనే తీవ్రంగాప్రతిఘటించింది. కేంద్రంలో ఉన్న బిజెపి వల్ల రాష్ట్రాల సమాఖ్యతత్వానికి విఘాతం కలుగుతున్నదని డిఎంకె పదేపదే విమర్శలు కూడా చేసింది. ముఖ్యమంత్రి స్టాలిన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని విపక్ష ఐక్యతకు కృషిచేసారు. ఎన్‌డిఎ ప్రభుత్వానికి వ్యతి రేకంగా ఈ కూటమికి మద్దతు కూడా పలికారు. ముఖ్యమంత్రి లేఖరాసిన వెంటనే కావేరి డెల్టారీజియన్‌లోని మూడు బొగ్గు బ్లాక్‌లను జాతీయస్థాయి వేలం ప్రక్రియనుంచి కేంద్రం తొలగించింది. ఇలాంటి వాతావరణంలో కూడా ప్రధాని మోడీ చెన్నై పర్యటనకు వచ్చారు. పిఎం పర్యటించిన ప్రతిచోటా ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పాల్గొనడమే కాకుండా చెన్నై ఎయిర్‌పోర్టు కొత్తటెర్మినల్ ప్రారంభో త్సవంలో కూడా కీలకంగా వ్యవహరించారు. చెన్నై ఎయిర్‌పోర్టులో ప్రధాని మోడీకి స్టాలిన్ స్వాగతం పలికారు. గవర్నర్ ఆర్ఎన్‌రవితోపాటు పౌరవిమానయానమంత్రి జ్యోతిరాదిత్య సింధియాలతో కలిసి కొత్త టెర్మినల్‌చుట్టూ కొంతసేపు నడిచి పరిశీలనచేసారు. అలాగే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైలు ప్రారంభోత్సవంలో కూడా ప్రధానివెంటనే ఎంకె స్టాలిన్ కనిపించారు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ప్రధాని మోడీ రాష్ట్ర విశిష్ట అతిథిగా రావడంతో ఆయనకు స్వాగతం పలకడం మన బాధ్యత అని డిఎంకె వర్గాలు చెపుతూ అందుకే సిఎం స్టాలిన్ అన్నింటా ఆయన వెన్నంటే ఉన్నారని సమర్థించింది.

# ఐపిఎల్ బుకీ అనిల్‌జై సింఘానిని అరెస్టు చేసిన ఇడి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఐపిఎల్ బుకీ అనిల్‌జైసింఘానిని మనీలాండరింగ్‌కేసులో అరెస్టుచేసారు. బెట్టింగ్‌ర్యాకెట్‌కు సూత్రధారి అని అధికారులు శనివారం ప్రకటించారు. జైసింఘాని, ఆయన కుమార్తె అనిక్షలు ఇటీవలే ముంబయి పోలీసులు అరెస్టు చేసారు. మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ భారత్య అమృత ఫడ్నవిస్‌కు ప్రైవేటు సందేశాలు పంపించి ఆమెకు నగదు ఆఫర్‌చేసి జైసింఘానిని కేసునుంచి రక్షించాలని కోరిన అంశం తెలిసిందే. దీనితో అమృత ఫడ్నవిస్ ఇందుకు తిరస్కరించారు. ఇదేవిషయమై ఆమెపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. ఇపుడు అహ్మదాబాద్ ఇడి అధికారులు ముంబయికోర్టును ట్రాన్సిట్ వారంట్ దాఖలుచేసి ఆమె తండ్రి జైసింఘానియాను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అహ్మదాబాద్‌కోర్టు ఆతనిపై నాన్‌బెయిల్‌బుల్ వారంట్ జారీచేసింది. 2015 మనీలాండరింగ్‌కేసు ఒకటి ఆయనపై ఇప్పటికీ నమోదయింది. ఐపిఎల్ మ్యా చ్‌లపై బెట్టింగ్ ర్యాకెట్‌నిర్వహించినట్లు ఇడి అభియోగాలున్నాయి. మధ్యప్రదేశ్ పోలీసులు కూడా ఆయనపై కేసునమోదయి ఉండటంతో అదుపులోకి తీసుకున్నారు. తండ్రి కుమార్తెలిద్దరూ కూడా కుట్రలు చేయడంలో దిట్ట అని తెలుస్తోంది. అమృత ఫడ్నవిస్‌తో స్నేహపూర్వక సంబంధాలు నెరపుతూ అనిక్ష తన తండ్రిపై ఉన్న క్రిమినల్ కేసులనుంచి రక్షించాలని ఆమె భర్త దేవేంద్ర ఫడ్నవిస్‌కు చెప్పిన రక్షణ కల్పిస్తే కోటి రూపాయలు ఇస్తామని కూడా ఆఫర్‌చేసినట్లు తేలింది. దక్షిణ ముంబయిలోని మలబార్ హిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఈమెపైనా తండ్రిపైనా కేసులునమోదుచేసారు. అనిక్షను గతనెల 17వ తేదీ అరెస్టుచేసారు. ఈనెల 27వ తేదీ బెయిల్‌మంజూరు అయింది. అనిల్‌జైసింఘానిని ముంబయి పోలీసులు గుజరాత్‌లో అరెస్టు చేసారు. ప్రస్తుతం జ్యుడిషియల్‌కస్టడీలో ఉన్న ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు తిరస్కరించింది.



# 10,11 తేదీల్లో అరుణాచల్‌లో పర్యటించనున్న అమిత్‌షా

## సరిహద్దు గ్రామాల అభివృద్ధికి పలు ప్రాజెక్టులకు శ్రీకారం




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ నెల 10,11 తేదీల్లో అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటించనున్నారు. భారత, చైనా సరిహద్దులోని కిబితూ అనే గ్రామంలో వైబ్రాంట్ విలేజెస్ ప్రోగ్రామ్(వివిపి)ను అమిత్‌షా ప్రారంభిస్తారు. ప్రధాని మోడీ నేతృత్వంలో వివిపి కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2022 నుంచి 2026 వరకు మూడేళ్లపాటు ఈ కార్యక్రమం కింద దేశ ఉత్తర సరిహద్దులోని 2967 గ్రామాల్ని సమగ్రంగా అభివృద్ధి చేయనున్నారు. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, కేంద్రపాలితప్రాంతం లడఖ్‌లోని 19 జిల్లాల పరిధిలోని గ్రామాలను అందుకు ఎంచుకున్నారు. ఈ కార్యక్రమం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.4800 కోట్లు కేటాయించింది. అందులో రూ.2500 కోట్లు రోడ్ల నిర్మాణం కోసం ఖర్చు చేయనున్నారు.

ఈ పథకం అమలు ద్వారా సరిహద్దు గ్రామాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్తాయని కేంద్రం చెబుతోంది. మౌలిక సదుపాయాల్ని మెరుగుపరిచి, ఉపాధి అవకాశాలను పెంపొందించడం ద్వారా ఆ గ్రామాల నుంచి వలసల్ని అరికట్టవచ్చని కేంద్రం భావిస్తోంది. ఆ గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ పథకాల్ని 100 శాతంమేర అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. తాగునీరు, విద్యుత్, మొబైల్, ఇంటర్‌నెట్, ఆరోగ్యకేంద్రాలులాంటి కనీస వసతుల్ని ఆ గ్రామాల్లో కల్పించ నున్నారు. అమిత్‌షా తన పర్యటనలో మౌలిక వసతులకు సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు.

# బోనీకపూర్ కారులో వెండి వస్తువులు స్వాధీనం

## కారుడ్రైవర్, మరో వ్యక్తిపై పోలీసులు ఎఫ్ఐఆర్

**బెంగళూరు, ఏప్రిల్ 8:** కర్ణాటకలో బాలివుడ్‌నిర్మాత బోనికపూర్‌కుచెందిన కారులో లభించిన వెండి వస్తువులను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. కర్ణాటకలో జరిగే ఎన్నికల తరుణంలో ఈ వస్తువులను స్వాధీనంచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కర్ణాటకలో ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఈనేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సంఘం తనిఖీలుపెంచింది. ఈ తనిఖీల్లోనే బాలివుడ్‌నిర్మాత బోనికపూర్‌కు చెందిన కారులో వెండి వస్తువులను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. కర్ణాటకలోని ధావణగేరే శివారులో హెబ్బళు టోల్‌సమీపంలో ఈసీ అధికారులు తనిఖీలుచేస్తుండగా బిఎండబ్ల్యుకారులో భారీగా వెండి వస్తువులను గుర్తించారు. ఐదు బాక్సుల్లో చెన్నైనుంచి ముంబయి తరలిస్తున్న ఈ వస్తువులకు సరైన పత్రాలుచూపించలేదుజ. దీనితో అధికారులు వాటిని స్వాధీనంచేసుకున్నారు. మొత్తం 66 కిలోల వెండిగిన్నెలు, స్పూన్లు, ప్లేట్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీటి విలువ 39 లక్షలరూపాయలుపైనే ఉంటుందని వెల్లడించారు. డ్రైవర్ సుల్తాన్‌ఖాన్, మరో వ్యక్తి హరిసింగ్‌పై పోలీసులు కేసునమోదుచేసారు. దర్యాప్తులో ఈకారు బాలివుడ్‌నిర్మాత బోనీకపూర్‌ది అని ఆయనకు చెందిన బేవ్యూ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థపై రిజిస్టరు అయి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ వస్తువులు బోనీ కపూర్‌కుటుంబానికి చెందినవేనని హరిసింగ్ వెల్లడించాడు. సరైన పత్రాలు లేకపోవడంవల్లనే సీజ్‌చేసామని అధికారులు తెలిపారు.





# జమ్ముశ్రీనగర్ హైవేపై కేంద్ర న్యాయశాఖ మంత్రికి తృటిలో తప్పిన ప్రమాదం

**శ్రీనగర్, ఏప్రిల్ 8:** కేంద్రన్యాయశాఖ మంత్రి కిరెన్‌రిజిజుప్రయాణిస్తున్న కాన్వాయ్‌లోని ఆయన వాహనాన్ని ఒక ట్రక్కు ఢీకొన్నది. జమ్ముకాశ్మీర్‌లోని ఉద్ధంపూర్‌లో న్యాయసేవా శిబిరంలో పాల్గొనేందుకు వెళుతున్న కిరెన్‌రిజిజు ప్రయాణిస్తున్న కారును ఒక ట్రక్కు వచ్చి అకస్మాత్తుగా ఢీకొట్టింది. దీనితో వెంటనే అప్రమత్తం అయిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే కారునుంచి కిరెన్‌రిజిజును కిందికి దించి వేరొక కారును ఏర్పాటుచేసారు. రాంబన్ ప్రాంతంలో జమ్ముశ్రీనగర్ హైవేపై ఈప్రమాదం జరిగింది. కేంద్రమంత్రి తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, దెబ్బతిన్న కారును కాన్వాయ్‌నుంచి వేరుచేసినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే సెక్యూరిటీ సిబ్బంది దెబ్బతిన్న వాహనంవద్దకు పరుగులు పెట్టి కారుడోర్లు ఓపెన్‌చేసి అందరినీ బయటకు రప్పించారు. భారీసంఖ్యలో సెక్యూరిటీ సిబ్బంది మోహరించి ఉండగా మంత్రి వాహనం నుంచి దిగి బయటికి వచ్చి ఊపిరిపీల్చుకున్నారు.

# ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక కులం కేటాయింపుపై దుమారం

## బీహార్ సాంఘికసంక్షేమ కులగణనపై సర్వత్రా విమర్శలు

**పాట్నా, ఏప్రిల్ 8:** బీహార్‌లోచేపట్టిన సామాజిక కులగణన ఇపుడు వివాదాలమయం అవుతోంది. ఈకులగణనలో ట్రాన్స్‌జెండర్లు లేదా హిజ్రాలుగా పేర్కొంటున్నవారికి ప్రత్యేకకులం కేటాయించడంపై దుమారం రేగుతోంది. ఆడ లేదా మగ అని లింగ పురుష తేడాలున్నవారిని ఒక ప్రత్యేక కులంగా ఎలా భావిస్తారని, ఇది వారిని అవమానించడమేనని హక్కుల సంఘాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. ఒక ప్రత్యేకకులంగా ట్రాన్స్‌జెండర్లనుపరిగణించి కోడ్‌ను కేటాయించారు. మొత్తం 215 కోడ్స్ నిర్ణయించగా ట్రాన్స్‌జెండర్లకు 22వ కోడ్ కేటాయించారు. ఏసామాజికవర్గంలో అయినా ట్రాన్స్‌జెండర్లు ఉంటారని, వారి విభాగాల్లో పొందుపరచకుండా ప్రత్యేక కులంగా ఎలా పరిగణిస్తారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మైథిల్, కన్యాకుబ్జ్, ఇతరబ్రాహ్మణ ఉపవర్గాలను బ్రాహ్మణులుగా ఒకే సామాజికవర్గంలో విలీనంచేసి 126 కోడ్‌ను కేటాయించారని, రాజ్‌పుతల్‌కు 169, భూమిహార్‌కు 142, కాయస్థ 21 కోడ్‌లను కేటాయించారు. ట్రాన్స్‌జెండర్లను వేరే కులంగా పేర్కొనడం ఇపుడు వివాదం అవుతోంది. వీరిని ప్రత్యేకకులంగా పేర్కొనడం క్రిమినల్‌చర్యలేనని బీహార్ దోస్తానాపార్ ఎన్జీవో వ్యవస్థాపకుడు రమేష్‌ప్రసాద్ అన్నారు.

# చిన్నారులపై ప్రభావం చూపుతున్న కొత్త వేరియంట్ ఎక్స్‌బిబి 1.16



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** దేశంలో తాజాగా కరోనా కేసులు పెరుగుదలకు ఎక్స్‌బిబి 1.16 లేదా ఆర్క్‌టురస్ అనే నూతన వేరియంట్ కారణమని గుర్తించారు. ఈ వేరియంట్ బారిన పడినవారిలో కొన్ని కొత్త లక్షణాల్ని కూడా వైద్య నిపుణులు గుర్తించారు. ఈ లక్షణాలు గత వేరియంట్ల వ్యాప్తిలో కనిపించలేదన్నారు. ఈ వేరియంట్ వల్ల అధికజ్వరం, దగ్గు, జలుబుతోపాటు కళ్లలో ఊసులు కట్టడం, దురదగా ఉండటం కొత్త లక్షణాలని ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ మాజీ కన్వీనర్ విపిన్‌ఎం వశిష్ఠ పేర్కొన్నారు. ఈ వైరస్ చిన్నారులపై ప్రభావం చూపుతోందన్నారు. ఈ ఏడాది జనవరిలో ఎక్స్‌బిబి 1.16 వేరియంట్ కేసులు రెండు నమోదు కాగా ఫిబ్రవరి, మార్చి నెలల్లో వాటి సంఖ్య వందల్లోకి చేరిందని ఇండియన్ సార్స్ కోవ్ 2 జీనోమిక్స్ కన్సార్టియం వెల్లడించింది. ఈ వేరియంట్లతో పోల్చితే ఎక్స్‌బిబి 1.16కి వేగంగా వ్యాప్తి చెందే లక్షణం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వారం రోజుల క్రితం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) ప్రతినిధి మరియా వాన్ ఖెర్కోవ్ మాట్లాడుతూ కొద్ది నెలలుగా కరోనా కొత్త వేరి యంట్ వ్యాప్తి చెందుతోంది. అది ప్రమాదకరంగా అనిపించనప్పటికీ రూపాంతరం చెంది బలపడేఅవకాశమున్నది, అందువల్ల మనం అప్రమత్తంగా ఉండాలి అన్నారు.

# నేటి నుంచి 4 రోజులు భారత్‌లో పర్యటించనున్న ఉక్రెయిన్ మంత్రి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ఉక్రెయిన్ విదేశాంగశాఖ డిప్యూటీమంత్రి ఎమైన్ జాపరోవా భారత్‌లో నాలుగురోజులపాటు పర్యటించనున్నారు. జాపరోవా ఏప్రిల్ 9 నుంచి 12వరకు మన దేశంలో పర్యటిస్తారని భారత విదేశాంగశాఖ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. గతేడాది ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ప్రారంభించిన తర్వాత ఉక్రెయిన్ నుంచి న్యూఢిల్లీకి అధికారిక ప్రతినిధులు రావడం ఇదే తొలిసారి అన్నది గమనార్హం. జాపరోవా తన పర్యటనలో భారత విదేశాంగశాఖ కార్య దర్శి(పశ్చిమ దేశాలు) సంజయ్‌వర్మతో సమావేశంకానున్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు, ఉక్రెయిన్‌తోపాటు ప్రపంచంలో నెలకొన్న తాజా పరిస్థితులపై వారి రువురూ చర్చించనున్నారు. విదేశాంగశాఖ సహాయమంత్రి మీనాక్షిలేఖి, డిప్యూటీ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ విక్రమ్ మిస్రీతోనూ జాపరోవా భేటీ కానున్నారు. ప్రధాని నరేంద్రమోడీని ఆమె ఉక్రెయిన్‌కు రావాలని ఆహ్వానించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం విషయంలో భారత్ తటస్థ వైఖరిని అవలంభిస్తోంది. దౌత్యపరమైన చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని ఇరుదేశాలకు సూచించింది. యుద్ధం మొదలైననాటి నుంచి ఇరు దేశాల అధ్యక్షులతో ప్రధాని మోడీ పలుమార్లు సంభాషించిన విషయం తెలిసిందే. యుద్ధానికి ఇది సమ యం కాదని, శాంతియుత పరిష్కారాలను అన్వేషించాలని మోడీ హితవు పలికారు.

# విదేశాల రాయబారుల సమావేశంలో పుతిన్ ప్రసంగానికి స్పందన కరవు

## సోషల్ మీడియాలో రష్యా అధ్యక్షుడిపై వ్యంగ్యాస్త్రాలు




**మాస్కో, ఏప్రిల్ 8:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇటీవల విదేశాల రాయ బారులతో నిర్వహించిన సమావేశంలో చేసిన ప్రసంగంపై విమర్శకులు వ్యంగ్యా స్త్రాలు సంధిస్తున్నారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఎవరూ చప్పట్లు కొట్టకపో వడాన్ని గుర్తు చేస్తూ హేళన చేస్తున్నారు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇటీవల రష్యాకు నూతనంగా నియమితులైన 17 దేశాల రాయ బారులు బుధవారం పుతిన్‌ను అధికారికంగా కలిశారు. ఆ సందర్భంగా గ్రాండ్ క్రెమ్లిన్ ప్యాలెస్‌లో జరిగిన కార్యక్రమంలో విదేశీ రాయబారులనుద్దేశించి పుతిన్ కొద్దిసేపు ప్రసంగించారు. అమెరికా, యూరప్ దేశాల రాయబారులపై పుతిన్ విమర్శలు గుప్పించారు. ఉక్రెయిన్‌పై సైనిక చర్య ప్రారంభించిన తర్వాత రష్యాతో పాశ్చాత్య దేశాల సంబంధాలు దెబ్బతినడానికి ఆ దేశాల రాయబారులే కారణమని పుతిన్ ఆరోపించారు. రష్యాకు నూతనంగా నియమితులైన అమెరికా రాయబారి లైనీ ట్రేసీని ఉద్దేశిస్తూ 2014లో ఉక్రెయిన్ తీర్మానానికి అమెరికా మద్దతు ఇవ్వడమే ప్రస్తుత సంక్షోభానికి దారితీసింద్ని అని పుతిన్ వ్యాఖ్యానించారు. పుతిన్ ప్రసంగం ముగిసిన తర్వాత అక్కడ ఉన్నవారిలో ఎవ్వరూ చప్పట్లు కొట్టలేదు. పుతిన్ కాసేపు నవ్వుతూ ఎదురు చూసినప్పటికీ రాయబారుల నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. దాంతో, పుతిన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. రష్యా అధికారిక మీడియా ఈ వీడియోను కొంత ఎడిట్ చేసి విడుదల చేయగా..పుతిన్ విమర్శకులు దీనిపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. దాంతో, ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. రష్యా స్వతంత్ర మీడియా సంస్థ మెడుజా ఈ వీడియోను ప్రసారం చేసింది. దీనిని ఉక్రెయిన్ హోంశాఖ సలహాదారు ఆంటన్ గెరాషెంకో తన ట్విట్టర్ ఖాతాలో షేర్ చేస్తూ పుతిన్ని ఎద్దేవా చేశారు. మెడుజా ఎండి కూడా దీనిపై స్పందిస్తూ..గతేడాది జరిగిన విదేశీ రాయబారుల కార్యక్రమంలోనూ పుతిన్ ప్రసంగానికి ఎవరూ చప్పట్లు కొట్టలేదు. అప్పుడు కూడా క్రెమ్లిన్ ఆ వీడియోను ఎడిట్ చేసి బయటకు విడుదల చేసింది అని తెలిపారు.

# నాటు నాటు పాట, డ్యాన్స్‌కు కొరియా ఆర్థికమంత్రి ప్రశంసలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ఆస్కార్ అవార్డును అందుకున్న ట్రిపుల్ ఆర్ చిత్రంలోని నాటునాటు పాటను దక్షిణకొరియా ఆర్థిక మంత్రి ఎంతో మెచ్చుకున్నారు. జి20 సమావేశాల నేపథ్యంలో భారత్‌పర్యటనకు వచ్చిన ఆయన న్యూఢిల్లీలో భారత విదేశాంగమంత్రి జైశంకర్‌తోభేటీ అయ్యారు. ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటునాటు పాటతో భారత సంస్కృతి సాంప్రదాయాలుప్రపంచ వ్యాప్తం అయ్యాయని ఆయన అన్నారు. ఆ పాటకు ఇపుడు యావత్తుప్రపంచం ఊగిపోతోందని ప్రశంసించారు. అంతేకాకుండా మంత్రి స్వయంగా హిందీలో మాట్లాడారు. ఇటీవలి ఆస్కార్ పురస్కారంతో భారత్ తన సాంస్కృతిక పటిమను ప్రపంచానికి చాటిచెప్పిందని, అందులోభాగంగా నాటు నాటు పాట, ఆ పాటకు డాన్స్ ప్రపంచం మొత్తం ఆకట్టుకుందని పేర్కొన్నారు. దక్షిణకొరియా మంత్రి పార్క్‌జిన్ న్యూఢిల్లీలోజరిగిన సదస్సులో మాట్లాడుతూ మీ స్వాగతం నా హృదయాన్ని కదిలించింది. మీకు సదా ధన్యవాదాలు అని చెపుతూ భారత్ ఆర్థికవ్యవస్థ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశమని, దేశంలో యువజనాభా ప్రపంచంలోని అన్నిదేశాల్లో కంటే ఎక్కువ అని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ ఇపుడు కీలకపాత్రపోషిస్తోందని, జి20 అధ్యక్షస్థానంలో వ్యవహరిస్తున్న భారత్‌ప్రతిష్ట ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా మరింత ఇనుమడింపచేస్తుందన్నారు. దక్షిణకొరియా, భారత్‌లమధ్య ఒకేతరహా వ్యవస్థలు ఉన్నాయని, ప్రజాస్వామ్యం, ప్రకాశిస్తున్న ఆర్థికవ్యవస్థలతోపాటు సాంస్కృతిక శక్తిసామర్థ్యాలు వంటివి ఇండో పసిఫిక్‌ప్రాంతంలో శాంతి సామరస్య వాతావరణం ఏర్పడేందుకు దోహదం చేస్తున్నాయన్నారు.

# గంజాయిసాగును చట్టబద్ధం చేస్తున్న హిమాచల్



**సిమ్లా, ఏప్రిల్ 8:** హిమాచల్‌ప్రదేశ్‌ప్రభుత్వంగంజాయి సాగును చట్టబద్ధంచేసేందుకు ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. రాష్ట్రానికి ఈ గంజాయి సాగుద్వారా ఆదాయ వనరులు కూడా భారీగా పెరుగుతాయని, అంతేకాకుండా ఈ గంజాయివల్ల అనేక ఔషధ గుణాలున్నాయని, వీటినిసైతం ఔషధాల్లో వినియోగిస్తారన్నారు. ఇందుకోసం ఐదుగురు ఎమ్మెల్యేలతోకూడిన కమిటీని ఏర్పాటుచేసింది. అంతేకాకుండా రాష్ట్రాంలో పెచ్చుమీరిన మత్తుఉత్పత్తుల వినియోగంపైనా ఆందోళన వ్యక్తంచేసింది. అయితే గంజాయిసాగుకు సంబంధించి సాధ్యాసాధ్యాలు, రాబడుల పెంపుపై నివేదిక నెలరోజుల్లో ఇవ్వాలని ముఖ్యమంత్రి సుఖు ఆదేశాలు జారీ చేసారు. దేశంలో గంజాయి సాగును చట్టబద్ధంచేస్తున్న మొట్టమొదటి రాష్ట్రం హిమాచల్‌ప్రదేశ్ అని చెప్పారు. గుజరాత్; మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలోని కొన్ని జిల్లాల్లో కూడా ఈ గంజాయిసాగు విస్తృతంగా చేపట్టారని హిమాచల్‌సిఎం వెల్లడించారు.

# ప్రధానికి విమానాశ్రయంలో ఘనస్వాగతం



శనివారం బేగంపేట విమానాశ్రయంలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న గవర్నర్ తమిళిసై తదితరులు

**హైదరాబాద్ (బేగంపేట) ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీకి శనివారం బేగంపేట విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. భారత ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ప్రత్యేక విమా నంలో గం. 11.27లకు పిఎం బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానికి పలువురు ప్రముఖులు, బీజేపీ నేతలు, అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, అశ్వనీవైష్ణవ్, రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, డా.లక్ష్మణ్, ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ వెంకటనారాయణరెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్ చుగ్, గరికపాటి మోహన్‌రావు, మర్రి శశిధరరెడ్డి తదితరులు ప్రధాని మోడీకి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. వీరితోపాటు పలువురు

## బిజెపి రాష్ట్ర చీఫ్ బండి సంజయ్‌కు పిఎం స్పెషల్ ట్రీట్

అధికారులు కూడా ఉన్నారు. అనంతరం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో గం 11.40లకు బయలుదేరి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు తరలివెళ్లారు. తిరిగి మధ్యాహ్నం 1.40కి బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. భారత ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ప్రత్యేక విమానంలో గం 1.44నిలకు ప్రధాని మోడీ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ప్రధానికి వీడ్కోలు పలికారు. ప్రధాని బేగంపేట రాకపోకల సందర్భంగా బేగంపేట విమా నాశ్రయంతోపాటు విమానాశ్రయం చుట్టుపక్కల, ఆయన ప్రయాణిస్తున్న మార్గంలో భారీ భద్రతను ఏర్పాటు చేసారు. ప్రధాని హైదరాబాద్ రాక సందర్భంగా బేగంపేట విమా నాశ్రయాన్ని ప్రధాని ప్రత్యేక భద్రతా దళాలైన ఎస్పీజీ రెండు రోజుల ముందే తమ ఆధీనంలోకి తీసుకుంది. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ డాగ్‌స్క్వాడ్, బాంబ్‌స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహించారు. నగర పోలీసులు విమానాశ్రయ పరిసరాలతోపాటు ఆయన ప్రయాణించే మార్గాల్లో భద్రతను పర్యవేక్షించాయి.

**విమానాశ్రయం వద్ద పటిష్టమైన భద్రత**

ప్రధాని మోడీ రాక సందర్భంగా బేగంపేట విమానాశ్రయం వద్ద పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయడంతోపాటు అనుమతి ఉన్న వారిని మాత్రమే విమానాశ్రయం లోనికి అనుమతించారు. వేదిక ఎవరూ విమానాశ్రయానికి రాకుండా వారిని ముందస్తుగా పెరేడ్‌గ్రౌండ్‌కు రప్పించడంలో బిజెపి రాష్ట్ర పార్టీ నాయకత్వం విజయం సాధించిందని చెప్పవచ్చు.

**బండికి ప్రధాని మోడీ అభినందన**

బేగంపేట విమానాశ్రయానికి ప్రధాని మోడీ చేరుకున్న సమయంలో ముందుగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రి తలసాని, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన మోడీ ఆ తరువాత ఉన్న భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వద్దకు రాగానే బండి ప్రధానికి అభివాదం చేసారు. ఈ సందర్భంగా మోడీ, బండి సంజయ్ ఫోటో అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రధాని మోడీ బండి చేతులు పట్టుకుని అభినందించి నవ్వుతూ స్పెషల్‌ట్రీట్ ఇచ్చారు. ప్రత్యేక అభినందనలు చెప్పారు.

ఈ సమయంలో పక్కనే ఉన్న ఎంపీ లక్ష్మణ్, కిషన్‌రెడ్డి, మంత్రి తలసాని నవ్వుతూ కనిపించారు. వారంతా నమస్కారం చేయగా మోడీ కూడా నవ్వుతూ వారికి ప్రతినమస్కారం చేసారు. బండి ని ప్రధాని ప్రత్యేకంగా అభినందించడంలో కారణం లేకపోలేదు. పదో తరగతి పేపర్ లీక్ కేసులో ఆయన రెండు రోజులు జైలులో ఉండి వచ్చారు. బెయిల్‌పై బయటకు వచ్చిన వెంటనే ప్రధాని మోడీ హైదరాబాద్ రావడం, విమానాశ్రయంలో స్వాగతం పలకడం జరిగింది.ఈ క్రమంలోనే బండి ప్రధానికి నమస్కారం చేయగా ఆయన చేతులు పట్టుకుని మరీ మోడీ భరోసా ఇచ్చినట్లు నవ్వారు. ఈ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

**ప్రధాని రాకపోకల సమయంలో ట్రాఫిక్ నిలిపివేత**

ప్రధాని బేగంపేట విమానాశ్రయం నుంచి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకునే సమయంలో సికింద్రాబాద్ పెరేడ్‌గ్రౌండ్ నుంచి బేగంపేట విమానాశ్రయానికి చేరుకునే సమయంలో కొంత సేపటి వరకు ఇరువైపులా ట్రాఫిక్‌ను నిలిపివేసారు. భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్‌ను కొంతసేపు నిలిపివేసినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం ట్రాఫిక్ యధావిధిగా అనుమతించారు.

## ఎలా ఉన్నారు?

**బిజెపి కార్యాలయ సిబ్బందికి మోడీ ఆత్మీయ పలకరింపు**

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** నగర పర్యటనకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ..బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యాలయ సిబ్బందిని కలిశారు. అందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ అభివాదం చేశారు. ఆఫీస్‌లోని స్వీపర్, ఆఫీస్ బాయ్, డ్రైవర్ మొదలు అక్కడ పనిచేసే సిబ్బంది అందరినీ ఆప్యాయంగా పలకరించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ కుమార్ చొరవతో శనివారం కార్యాలయానికి చెందిన సుమారు 40 మంది ఆఫీస్ సిబ్బందిని కలిసేందుకు ప్రధాని మోడీ కార్యాలయం అనుమతిచ్చింది. దీంతో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి కార్యాలయ సిబ్బందిని వెంట బెట్టుకుని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫామ్ నెంబర్ 10 వద్దకు వచ్చారు. బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చిన మోడీ.. ప్లాట్‌ఫామ్ నెంబర్ 10 వద్దకు వస్తూ అక్కడున్న సిబ్బందికి అభివాదం చేశారు. 'మీరంతా ఎన్నేళ్ల నుంచి బిజెపి కార్యాలయంలో పనిచేస్తున్నారు? ఎలా ఉన్నారు?' అంటూ పలకరించారు. అనంతరం ఒక్కొక్కరి వద్దకు వచ్చి అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. దేవుడి లాంటి మోదీని కలిసే అవకాశం రావడం తమ అదృష్టమని ఆయా సిబ్బంది పేర్కొనడం గమనార్హం. మోదీని కలిసిన వారిలో బంగారు శ్రుతితోపాటు ఆఫీస్ ఇన్‌ఛార్జ్ కెవిఎల్ఎన్‌రాజు, కార్యాలయ కార్యదర్శి ఉమాశంకర్ తదితరులున్నారు.




ప్రధాని మోడీ రాకను నిరసిస్తూ ప్రదర్శన చేస్తున్న సిపిఐ కార్యకర్తలు. చిత్రంలో చాడ వెంకట్‌రెడ్డి, ఇ.టి.నర్సింహ తదితరులు

## ప్రధాని రాకను నిరసిస్తూ సిపిఐ నిరసన ప్రదర్శన..అరెస్టు

**ప్రధాని మోడీపై ధ్వజమెత్తిన చాడ వెంకట్‌రెడ్డి**

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** 8 యేళ్ల కాలంలో ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్ర విభజన హామీలను అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టడం సిగ్గుచేటని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ బిజెపి తెలంగాణ ప్రజలకు ద్రోహం చేస్తున్నదని, ద్రోహం చేసే పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. ప్రధాని నేరే ంద్రమోదీ హైదరాబాద్ రాకను నిరసిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ వద్ద శనివారం కార్యకర్తలు ప్లకార్డులు పట్టుకుని పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో చాడ వెంకట్‌రెడ్డితోపాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఇ.టి.నర్సింహ, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయకార్యదర్శులు కమతం యాదగిరి, స్టాలిన్‌తోపాటు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రదర్శనలో కార్యాకర్తలు 'మోదీహటావో-దేశ్ బచావ్', మోదీ గోబ్యాక్, నిరంకుశ మోదీ నశించాలని, విభవజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు కార్యకర్తలకు మధ్య వాగ్వివాదం, తోపులాట, తొక్కిసలాట జరిగింది. దీంతో అతి కష్టం మీద పోలీసులు నాయకులను, కార్యకర్తలు బలవంతంగా అరెస్టు చేశారు. అంతకు ముందు చాడ వెంకట్‌రెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణకుక బయ్యారం ఉక్కు పరిశ్రమ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మెడికల్ కాలేజీలు, ఐఐటి, ఐఐఎం, త్రిపుల్ ఐటి, గిరిజన యూనివర్సిటిలు ఇవ్వకుండా కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వి.ఎస్.బోస్, పి.ప్రేమ్‌పావని, బి.వెంకటేశం, జి.చంద్రమోహన్‌గౌడ్, పడాళి నళిని, నేర్లకంటి శ్రీకాంత్‌గౌడ, ఆర్.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## 12న రాష్ట్ర ప్రభుత్వ ఇఫ్తార్ విందు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 8:** ముస్లింలు పవిత్ర మాసంగా ఆచరించే రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఇఫ్తార్ విందును ఈనెల 12వ తేదీ సాయంత్రం ఎల్‌బి స్టేడియంలో నిర్వహించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. ఈ మేరకు సంబంధిత ఏర్పాట్లు చూడాల్సిందిగా తన కార్యదర్శి భూపాల్‌రెడ్డిని సిఎం ఆదేశించారు.

## ఎంసెట్‌కు 2.83 లక్షల దరఖాస్తులు

**అపరాధ రుసుంతో మే 2 వరకు అవకాశం**

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని ఇంజనీరింగ్ కోర్సులతోపాటు.. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్-2023కి దరఖాస్తు సంఖ్య రోజు రోజుకి పెరుగుతోంది. ఇంటర్ పరీక్షలు ముగియడంతో దరఖాస్తుల సంఖ్య పెరుగుతోంది.

శనివారం సాయంత్రం వరకు 2,83,128 మంది దరఖాస్తు చేసుకున్నట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఇంజనీరింగ్‌కి 1,81,693 మంది దరఖాస్తు చేసుకోగా.. అగ్రికల్చర్, పార్మసీకి 1,01,138 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసినట్టు ఎంసెట్- 2023 కన్వీనర్ తెలిపారు. ఈ నెల 11 నుంచి అపరాధ రుసుంతో దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 2 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు.

## ప్రకృతి వైద్యానికి కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ నిలిచేలా కృషి

**● వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** ప్రకృతి వైద్యానికి తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచేలా కృషి చేయాలని సిఎం కెసిఆర్ చెప్పారని వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. సనాతన భారతీయ వైద్యాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్నివిధాలుగా పనిచేస్తుందని వెల్లడించారు. హెల్త్‌హబ్‌అయిన హైదరాబాద్‌లో చికిత్స పొందేందుకు దేశ విదేశాల నుంచి ఇక్కడికి పేషెంట్లు వస్తుంటారని ఆయుష్ వైద్యం పొందేందుకు సైతం వచ్చేలా నేచర్ క్యూర్ దవాఖాన ఎదగాలన్నారు. ఈమేరకు శనివారం హైదరాబాద్ అమీర్‌పేట్‌లోని నేచర్ క్యూర్ దవాఖానాలో రూ.10కోట్లతో ఏర్పాటు చేసిన అత్యాధునిక వసతులు, అభివృద్ధి పనులను స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి,మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ రూ.10కోట్లతో ఈదవాఖాన అభివృద్ధి చేసుకున్నామని ఇంకా మరిన్ని నిధులు ఇస్తామన్నారు. కొత్తగా అభివృద్ధి చేసకుఉన్న ఈహాస్పిటల్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిఒక్కరూ లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని నిరంతరం శ్రమిస్తున్నారు. ఈక్రమంలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. తీవ్రమైన ఒత్తిడి, లైఫ్‌స్టయిల్ డిసీజెస్, ఇతర ఆరోగ్యసమస్యలతో సతమతమవుతున్న వారికి నేచర్ క్యూర్ దవాఖానా స్వాగతం పలుకుతుందన్నారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ 1949లోనే ఈదవాఖానను ఏర్పాటు చేశారని ,అయితే ఆదరణకు నోచుకోక నాటి ప్రభుత్వాలు పట్టించుకోక పేషెంట్లు ఇబ్బంది పడేవారని అన్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాలతో మంత్రి హరీష్‌రావు ఈహాస్పిటల్‌ను అద్భుతంగా తీర్చి దిద్దారని ప్రైవేట్‌కు దీటుగా దీనికి అభివృద్ధి చేయడం గొప్పవిషయమన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ నేచర్ క్యూర్ ఆసుపత్రిలో తాను కొన్నిరోజులు పేషెంట్‌గా ట్రీట్మెంట్ తీసుకున్నానని ఈఆసుపత్రిలో వారం రోజులు జాయిన్ అయినా ఆయుష్ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిఎస్ శాంతకుమారి, టిఎస్ఎంఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీని వాస్, డిప్యూటీ మేయర్ శ్రీలత, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణకు మోడీ ఏం చేశారు.. విభజన హామీలు ఏమయ్యాయి?

**మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య**

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** తెలంగాణాకు ప్రధాన మంత్రి నరేంద్రమోడి చేసింది ఏమిటో చెప్పాలని మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య మండిపడ్డారు. శనివారం పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రధాని మోడి అధికారిక కార్యక్రమాల్లో రాజకీయాలు చేసింది బిజెపి అన్నారు. మోడి అధికారిక కార్యక్రమాల్లో రాజకీయాలు మాట్లాడారన్నారు. రాష్ట్రసర్కార్ నిలదీయాల్సింది పోయి మౌనంగా ఉందన్నారు. వందేభారత్ రైలు ప్రారంభానికి వచ్చారన్నారు చేసింది కొంతే కానీ ప్రచారం మాత్రం బాగా చేసుకుంటున్నారన్నారు. అసలు తెలంగాణాకు చేసింది ఏమిటో చెప్పాలన్నారు. విభజన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

పిట్టల దొర లెక్క మాట్లాడుతున్నారన్నారు. అవినీతి జరుగుతుందని చెప్పారు. మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ ఏమైందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం వాటా ఏది అన్నారు. రోడ్ల గురించి మాట్లాడారని, రోడ్లేస్తే అభివృద్ధా? అన్నారు. భావితరాలకు భరోసా కల్పించే పథకాలు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. లిక్కర్ స్కాం ఏమైందని, దానిపై ఎందుకు స్పందించడం లేదన్నారు. బిఆర్ఎస్, బిజెపి ఇద్దరు మోసగాల్లే అన్నారు.

## ప్రధాని మోడీ పర్యటన వేళ హైదరాబాద్‌లో అసాధారణ భద్రత

**బేగంపేట, సికిందరాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్‌జాం**

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన వేళ హైదరాబాద్‌లో పోలీసులు అసాధారణ భద్రతను ఏర్పాటు చేశారు. కేవలం రెండు గంటల పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చిన మోది మొదట ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట్ విమానాశ్రయానికి రాగా అక్కడ ఆయనకు గవర్నర్ తమిళిసై, చీ ఫ్ సెక్రటరీ శాంతి కుమారి, మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఘన స్వాగతం పలికారు. ఆయనతో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సం జయ్, డిజిపి అంజనీ కుమార్, సిటీ కొత్వాల్ ఆనంద్ తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విమానాశ్రయం వద్ద బిజెపి నేతల సందడి, హడావిడితో హోరెత్తిపోయింది. అనంతరం అక్కడి నుంచి మోది నేరుగా రోడ్డు మార్గాన భారీ కాన్వాయ్‌తో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. మోది కాన్వాయ్‌లో భద్రత కోసం ఎస్‌పిజి కమెండోలతో పాటు రాష్ట్ర పోలీసులు కూడా పెద్ద సంఖ్యలో వుండడం గమనార్హం. కాగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మోదికి బిజెపి నేతలతో పాటు రైల్వే అ ధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

సికిందరాబాద్ నుంచి తిరుపతి వరకు కొత్తగా ఏ ర్పాటు చేసిన వందే భారత్ రైలును మోది ఈ సందర్భంగా లాంఛనంగా ప్రారంభించగా ఆ రైలులో వున్న విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. మోది పర్యటన వే ళ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌తో పాటు పరిసర ప్రాంతాలలో ఎస్‌పిజి కమెండోలు, సిటీ పోలీసులు, రైల్వే పోలీసులు పెద్ద సంఖ్యలో మొహరించారు. మో ది పర్యటన పురస్కరించుకుని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల రాకపోకలను చాలాసేపు నియంత్రించారు. రైల్వే స్టేషన్ మొత్తం ఎస్‌పిజి కమెండోలు తమ స్వాధీపంలో కి తీసుకోగా వారికి రైల్వే పోలీసులు సహాయంగా వున్నారు. హైదరాబాద్ పోలీసులు స్టేషన్ బయట పహారా కాశారు. మోది పర్యటన వేళ సికింద్రాబాద్ బయట వాహనాల రాకపోకలను గంటన్నరకు పైగా నిలిపివేశారు. ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహానాలను వేరే మార్గాల గుండా మళ్లించారు. దీంతో సికింద్రా బాద్ రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణీకులతో పాటు పరిసర ప్రాంతాలలో వుండే బస్తీల ప్రజలు సైతం ఇబ్బందులకు గురయ్యారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లలో వందే భారత్ రైలును ప్రారంభించిన తరువాత మోది నేరుగా పరేడ్ గ్రౌండ్స్‌కు వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఇందుకోసం పరేడ్ గ్రౌండ్స్ వద్ద కూడా భారీగా పోలీసులను మొహరించారు. పరేడ్ గ్రౌండ్స్‌ను ముందుగానే ఎస్‌పిజి కమెండోలు తమ స్వాధీనంలోకి తీసుకోవడంతో పాటు మోది ప్రసంగించిన స్టేజి, ముందు వరుస లో కూర్చునే విఐపిల లాంజిని కూడా కమెండోలు పర్యవేక్షించారు. పరేడ్ గ్రౌండ్స్‌లో మోది సభ బిజెపి శ్రేణులను ఉత్సాహపరిచింది. మోది సభ నే పథ్యంలో పరేడ్ గ్రౌండ్స్ పరిసర ప్రాంతాలలో భారీగా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పరేడ్ గ్రౌండ్స్‌లో బహిరంగ సభ ముగిశాక మోది నేరుగా రోడ్డు మార్గాన బేగంపేట్ విమానాశ్రయా నికి చేరుకోగా అక్కడ ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి శ్రీనివాస యాదవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తదితరులు వీడ్కోలు పలికారు. మోది పర్యటన ముగిసే సరికి మధ్యాహ్నం రెండు గంటల సమయం పట్టింది. అప్పటి వరకు బేగంపేట్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మోది పర్యటన వేళ నగరంలోని బేగంపేట్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, పరేడ్ గ్రౌండ్స్ పరిసర ప్రాంతాలలో గంటల తరబడి ట్రాఫిక్ ఆం క్షలు విధించడంతో ఈ మార్గాలలో ప్రయాణించిన వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. ఇదే సమయంలో ఈ ప్రాంతాలలో వుండే బస్తీల ప్రజలు సైతం ఇక్క ట్లకు లోనయ్యారు. అయితే మోది పర్యటన వేళ నిరసనలు చేబడతామని బిఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్ నేతలు ప్రకటించినా వారిని ఈ ప్రాంతాలకు దరిదాపుల రాకుం డా చూడడంలో పోలీసులు సఫలం అయ్యారు. ఇదే సమయంలో ప్రధాని పర్యటనలో ఎక్కడా ఎలాంటి అపశృతి లేకుండా చూడదంలోను విజయవంతమయ్యారు.

## కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.5వేల కోట్లు మంజూరు చేయాలి

**తెలంగాణ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్**



వివరాలు వెల్లడిస్తున్న తెలంగాణ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.5వేల కోట్లు మంజూరు చేయాలని తెలంగాణ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం నగరానికి వచ్చిన ప్రధాని మోదీకి ఈమెయిల్ ద్వారా వినతిపత్రాన్ని పంపారు. అనంతరం చిక్కడపల్లిలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో 40 లక్షల మంది గౌడ సామాజిక వర్గానికి చెందినవారున్నారని, వీరిలో 2.18లక్షల మంది ప్రజలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, ఎక్సైజ్ శాఖ పరిధిలో నిర్వహించే వైన్స్ అండ్ బార్‌లలో కల్లుగీత వృత్తిదారులకు 50శాతం కేటాయించాలని, ప్రతి సొసైటీకి పావలా వడ్డీతో రూ.25లక్షల రుణం మంజూరు చేయాలని, 50 సంవత్సరాలుపైబడిన కల్లుగీత వృత్తిదారులకు ప్రతినెలా రూ.5వేల ఫించన్ ఇవ్వాలని, చెట్లపై నుంచి పడి మరణించినా, గాయాలైనా రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, జనగామ జిల్లాకు సర్దార్‌సర్వాయి పాపన్నగౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని కోరారు.

## వేలం లేకుండా బొగ్గు బ్లాకులను బేషరతుగా సింగరేణికి కేటాయించాలి

**కార్మిక పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్**

**భావితరాల కోసం సింగరేణిని కాపాడుకోవాలి**

**మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్**

**నస్పూర్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 4 బొగ్గు బ్లాకులను వేలం లేకుడా బేషరతుగా సింగరేణి సంస్థకు కేటాయించాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ బాల్క సుమన్ డిమాండ్ చేశారు. బొగ్గు బ్లాక్‌ల వేలంను నిరసిస్తూ మంచిర్యాల జిల్లా నస్పూర్ లోని సిసిసి కార్నర్ వద్ద బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కెటిఆర్ పిలుపు మేరకు భారత రాష్ట్ర సమితి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సంయుక్తంగా చేపట్టిన మహాధర్నా కార్య క్రమానికి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలియజేశారు. మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్‌లు మాట్లాడుతూ బిజెపి హటావో సింగరేణి బచావో అనే నినాదం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ కార్మిక పక్షపాతి అని, కార్మికుల తల్లిదండ్రులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సౌకర్యం అందిస్తున్నారని, కారుణ్య నియామకాలతో ఎన్నో వేల కార్మికుల కుటుంబాలను వెలుగులు నింపారని అన్నారు. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రానికి తలమానికమని, సింగరేణిపై ఆధారపడి పలు బొగ్గు ఆధారిత పరిశ్రమలు, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మనుగడ సాగిస్తున్నాయని తెలిపారు. టిఎస్పిఎస్సీ, పదవతరగతి ప్రశ్నపత్రాల లీకేజీలో బిజెపి కార్యకర్తలు ప్రధాన సూత్రధారులుగా ఉన్నారన్నారు. సింగరేణి కార్మికులు ఉగ్ర నరసింహుని అవతారం ఎత్తి బిజెపి నాయకులపై తిరగబడాలన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నింస్తుందని, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని ప్రయ త్నించి, అభాసుపాలు అయిం దని అన్నారు. లాభాల బాటలో పయనిస్తున్న సింగ రేణిని కొత్త బొగ్గు బ్లాకులు దక్కకుండా చేసి నష్టాల పాలు చేయాలని బిజెపి కుట్ర పన్నుతుందన్నారు. బొగ్గు బ్లాకుల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రధానికి ఎందుకు లేఖ రాయలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు, జోగు రామన్న, దుర్గం చిన్నయ్య, ఆత్రం సక్కు, బాపు రావు, జెడ్పీ చైర్మన్లు నల్లాల భాగ్యలక్ష్మీ, కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్‌రావు, పురాణం సతీష్ కుమార్, మాజీఎమ్మెల్యే గడ్డం అరవిందరెడ్డి సింగరేణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ నోటీసు వెనక్కి తీసుకోకపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటా

**మంత్రి కెటిఆర్‌కు రేవంత్‌రెడ్డి కౌంటర్**

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కె.తారకరామారావు ఇచ్చిన లీగల్ నోటీసుకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్పందించారు. తక్షణమే లీగల్ నోటీసులను వెనక్కి తీసుకోకపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కౌంటర్ ఇచ్చారు. లీగల్ నోటీసులకు సంబంధించి వివరాలను వెల్లడించారు. తెలంగాణ ఉద్యమమే ఉద్యోగాల కేంద్రంగా జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమంతో కెటిఆర్‌కు సంబంధం లేదని, ఈ దేశంలో లేనందున ఆ బాధ తెలియదన్నారు. టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగాల విషయంలో నిరుద్యోగుల తరుపున మాట్లాడానన్నారు. టిఎస్‌పిఎస్‌సి సాంకేతిక పరిజ్ఞానం ఐటి శాఖ అందిస్తుందని, అలాంటప్పుడు కెటిఆర్ తనకు సంబంధం లేదని ఎలా చెబుతాడన్నారు. నేరారోపణలు ఎదుర్కొంటున్న రాజశేఖరరెడ్డి నియామకం కూడా ఐటి శాఖ ద్వారానే జరిగిందన్నారు.

## తగ్గనున్న వరి దిగుబడి

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** పంట చేతికొస్తున్న ప్రస్తుత తరుణంలో ధాన్యం దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని రైతాంగం ఆందోళన చెందుతోంది. వరి చేలపై ప్రధానంగా అగ్గితెగులు, మొగి పురుగు, మెడవిరుపు చీడలు దాడి చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. పెద్దపల్లి, జగిత్యాల, కరీంనగర్, సిరిసిల్ల, కామారెడ్డి, ఖమ్మం తదితర జిల్లాల్లో నాటిన 35 రోజుల మధ్యలో వరి చేలకు మొగి పురుగు ఆశించింది. అప్పుడు పంటను రక్షించుకునేందుకు రైతులు రెండు సార్లు మందులు పిచికారీ చేశారు. ఆ తర్వాత అగ్గి తెగులు సోకడంతో మళ్లీ రెండు నుండి మూడు సార్లు మందులు పిచికారీ చేయాల్సి వచ్చింది.

## ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టులకు తొలిరోజు రాత పరీక్షలు ప్రశాంతం

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో జరుగుతున్న కొలువుల భర్తీల్లో భాగంగా ఎస్ఐ తత్సమాన పోస్టులు, ఏఎస్ఐ పోస్టులకు సంబంధించిన తుది రాత పరీక్షలు మొదటి రోజు శనివారం రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లోని ఎంపిక చేసిన కేంద్రాలలో ప్రశాంతంగా ముగిశాయి. రెండు రోజుల పాటు జరగనున్న ఈ పరీక్షలు ఆదివారం కూడా జరగనున్నాయి. ఎస్ఐ పోస్టుల వరకు వస్తే సివిల్, సాయుధ బలగం, టిఎస్ఎస్‌పి, ఎస్‌పిఎఫ్, పోలీసు రవా ణా, ఐటి, కమ్యూనికేషన్స్ తదితర విభాగాలలోని ఖాళీల భర్తీకి పోటీపడ్డ అభ్యర్థులు తుది రాత పరీక్షలు రాశారు. ఏఎస్ఐ పోస్టుల వరకు వస్తే ఫింగర్ ప్రింట్ బ్యూ రోలోని పోస్టుల భర్తీకి జరిగాయి. శనివారం నాటి మొదటి పేపర్ ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అర్థగణాంక శాస్త్రం, మెంటల్ ఎబిలి టి విభాగాలకు సంబంధించి జరగగా మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు జరిగే పరీక్ష ఆంగ్ల భాషకు సంబంధించి జరిగింది. ఇక ఆదివారం నాటి పరీక్ష ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జనరల్ స్టడీస్‌కు సంబంధించిది కాగా మధ్యాహ్నం రెండున్నర గంటల నుం చి సాయంత్రం ఐదున్నర గంటల వరకు జరిగే తెలుగు లేదా ఉర్దూ భాషకు సంబంధించి వుంటుంది. మొదటి రోజు పరీక్షలకు లక్ష మందికి పైగా హాజరైనట్లు సమాచారం. రెండవ రోజు పరీక్షలకు కూడా ఇంతే సంఖ్యలో హాజరయ్యే వీలుంది.

## పెరగనున్న ఉల్లి ధరలు!

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా ఉల్లి ధరలు భారీగా పడిపోగా, మళ్లీ పెరగనున్నాయి. ఇటీవల దేశ వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలు ప్రస్తుత రబీ సీజనుకు సంబంధించి ఉల్లి పంటను దెబ్బతీశాయి. ప్రధానంగా ఉల్లి మార్కెట్‌కు ప్రసిద్ధి గాంచిన మహారాష్ట్రలో ఉల్లి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. తెలంగాణకు మహారాష్ట్ర నుండి నిత్యం 40కు పైగా లారీల ఉల్లి వస్తుంది. ఈ నేపథ్యంలో దాని ప్రభావం ఇక్కడ ధరల మీద ఉంటే అవకాశం ఉంటుందని వ్యాపారవర్గాలు భావిస్తున్నాయి.

అయితే హర్యానా, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, కర్నాటక వంటి రాష్ట్రాల్లో ఉల్లి ఉత్పత్తి ఎక్కువగా ఉండటం ఒకింత ఉపశమనం కలిగించే వీలుందని చెబుతున్నాయి. ప్రస్తుతం మోడల్ ధర క్వింటాల్‌కు 825 రూపాయలు అయితే, నాణ్యమైన ఉల్లిపాయలు 1,000 రూపాయల కంటే ఎక్కువ ధర పలుకుతున్నాయి. కాగా మహారాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు 350 రూపాయల మేర సబ్సిడీ ఇవ్వడంతో ఈ ఏడాది ప్రారంభంలో ఉల్లి ధరలు ఐదేళ్ల కనిష్ట స్థాయి నుండి ఎత్తివేయబడ్డాయి. ఇది మార్చి 31 వరకూ అమల్లో ఉండగా, తదుపరి ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత రబీ ఉల్లిపాయలు నాణ్యమైనవిగా ఉండటంతో వాటికి ధరలు పెరిగే అవకాశం ఉందని మార్కెట్‌వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## భూదాన్ భూములను పేదలకు పంపిణీ చేయాలి

### సిపిఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

**కీసర, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** కీసరలో ఉన్న భూదాన్ భూములను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పేదలకు పంపిణీ చేయాలని, ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కీసర మండల కేంద్రంలోని ఆ గ్రామంలో భూదాన్ భూములను సిపిఐ భూపోరాటంలో భాగంగ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పేదలు పెద్ద ఎత్తున చేరుకుని గుడిసెలు వేయటానికి దిగటంతో సమాచారం అందుకున్న పోలీసులు చేరుకుని వారిని గుడిసెలు వేయకుండా అడ్డుకున్నారు.

భూదాన్ భూములలో నాయకులు, పేదలు గుడిసెలు వేయకుండ వారిని పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, పేదలు భూదాన్ భూముల్లో భూఆక్రమణ చేసి గుడిసెలు వేయకుండ పోలీసులు అడ్డుకున్నారు.

ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు భూదాన్ భూములను పంపిణీ చేయాలని, ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని అన్నారు. 2007సంవత్సరం నుంచి భూదాన్ భూముల పంపిణీ కోసం సిపిఐ పోరాటాలు చేస్తుందన్నారు. కీసరలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించటం, భూదాన్ భూముల కబ్జాలకు ప్రయత్నించటంతో కీసర పోలీసులు స్పందించి వారిని అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఎన్.బాలమల్లేశ్, జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు దామోదర్‌రెడ్డి, ఉమామహేశ్, ఎస్.వెంకట్‌రెడ్డి, ఆర్.కృష్ణమూర్తి, టి.శంకర్, హరినాథ్, స్వామి, జె.లక్ష్మి, శంకర్‌రావు, ధర్మేంద్ర, మండలాల నాయకులు ఎన్.కృష్ణ, ఈశ్వర్, యాదగిరి, సహదేవ్, టి.రాములుగౌడ్, రచ్చ కిషన్, పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పేదలు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ నాయకుల అరెస్టు

### కాంగ్రెస్ సీనియర్ నేతలు మల్లు రవి, బెల్లయ్యనాయక్

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయడం లేదని, మోడిని ప్రశ్నిస్తూ నటిస్తూ వారికే అనుకూలంగా ఉంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నేతలు మల్లురవి, బెల్లయ్యనాయక్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్,బిజెపి మధ్య బంధం అందరికి అర్థం అవుతుందన్నారు. విభజన చట్టంలోని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐఐటీలు, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏమైనాయ్ అన్నారు. బిఆర్ఎస్ వాళ్లను ఎందుకు హౌజ్ అరెస్టు చేయలేదన్నారు. కాంగ్రెస్ వాళ్లనే ఎందుకు అరెస్టులు చేస్తున్నారన్నారు. కాళేశ్వరం అవినీతిపై ఎందుకు విచారణ జరిపించడం లేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఎప్పుడు మొదలు పెడతారో బిజెపి నాయకులే చెప్పాలన్నారు. సందర్భంగా వచ్చినప్పుడల్లా తెలంగాణని మోడి అవమాన పరుస్తున్నారన్నారు. ప్రధాని వస్తున్నారని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు బలమూరి వెంకట్‌లను, దళిత నేత అధ్యక్షులు ప్రీతమ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతరావు, సేవాదల్ చైర్మన్ ప్రసాద్‌లను అరెస్టులు చేశారు. ప్రధానమంత్రి వస్తుంటే రాష్ట్ర అవసరాలను వారి దృష్టికి తీసుకుని రావడం తప్పా అన్నారు.

# తెలంగాణకు ఎయిమ్స్ ఇవ్వడం మా ప్రభుత్వానికి దక్కిన అదృష్టం

- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
- రూ.1,336 కోట్లతో కొత్త భవనాలకు వర్చువల్‌గా భూమి పూజ

**బీబీనగర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** తెలంగాణకు ఎయిమ్స్ ఇవ్వడమనేది మా ప్రభుత్వానికి దక్కిన అదృష్టమని, అందులో భాగంగానే బీబీనగర్ ఎయిమ్స్‌కు రూ.1336 కోట్ల నిధులు ఇచ్చి నేడు ప్రారంభించుకోవడం జరిగిందని భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రి నూతన భవనాల నిర్మాణ పనులకు శనివారం ఆయన సికింద్రాబాద్ పేరెడ్ గ్రౌండ్స్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందరంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ గడిచిన 9 ఏళ్ల కాలంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కరోనా, రెండు దేశాల యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో కేంద్రం అభివృద్ధి చేస్తున్నదన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రధాని మోడీ తెలంగాణకు వచ్చారన్నారు. రూ.1336 కోట్లతో బీబీనగర్ ఎయిమ్స్‌లో కొత్త భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు.

**తెలంగాణకే తలమానికంగా నిలువనున్న బీబీనగర్ ఎయిమ్స్..**

దేశంలో ప్రాంతీయ అసమానతలు నివారించడానికి, నాణ్యమైన వైద్యం, విద్య కోసం సౌకర్యాలు కల్పించి తద్వారా సరసమైన విశ్వసనీయమూఐన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించేందుక ఉద్దేశించిన ప్రధాన మంత్రి యోజన పథకాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించడం జరిగింది. దీనిలో భాగంగానే దేశ వ్యాప్తంగా 22 కొత్త ఎయిమ్స్‌ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

తెలంగాణ రాష్ట్రంలోని హైద్రాబాద్‌కు కూతపెట్టు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ మండల కేంద్రంలో 201 ఎకరాల స్థలంలో ఎయిమ్స్ ఏర్పటుకు ప్రభత్వం చర్యలు పూనుకుంది. ప్రభుత్వం రూ.1336 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో 720 పడకలతో హాస్ప త్రి కాంప్లెక్స్, 100 సీట్లతో మెడికల్ కాలేజి, 60 సీట్లతో నర్సింగ్ కాలేజి, 30 పడకలతో ఆయూష్ బ్లాక్ రెసిడెన్షియల్ సిబ్బంది వసతి యుజిపిఎజి విద్యార ఉధలకు హాస్టల్ వసతి నైట్ షెల్టర్ గెస్ట్ హౌజ్ ఆడిటోరియం కమ్యూనిటి సెంటర్ భవనాలతో పాటు అనేక ఆధునికమైన భవనాల నిర్మాణంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పే విధంగా పచ్చదనం ఏర్పాట్లు చేస్తునటన్లు ఎయిమ్స్ డైరెక్టర్ డా॥వికాస్ బాటియా తెలిపారు.




వర్చువల్‌గా ఎయిమ్స్‌ను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

పూర్తి స్థాయి నిర్మాణం జరుపుకుని బీబీనగర్ ఎయిమ్స్ అందుబాటులోకి రావడంతో బీబీనగర్ ఎయిమ్స్ తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిల్వనుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రబుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో ఎయిమ్స్ పని చేస్తుందని ఆయన తెలిపారు.

# మహబూబ్‌నగర్‌లోనే కృష్ణా పుష్కరాలు

- మినీ శిల్పారామం అంటేనే ప్రత్యేకత ఉండాలి: ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మినీ ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డు పనులు పరిశీలన

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా వాసులు పుష్కరాల కోసం కృష్ణా నదికి వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ఉన్న పెద్ద చెరువు( మినీ ట్యాంక్‌బండ్)ను కృష్ణా నీటితో నింపాలని, భక్తులకు ఇక్కడే పుష్కరస్నానం చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. మహబూబ్‌నగర్ ట్యాంక్‌బండ్ పనులు, చెరువు కట్ట సుందరీకరణ పనులు, నెక్లెస్ రోడ్డు, ఐలాండ్, సస్పెన్షన్ బ్రిడ్జి పనులును మంత్రి శనివారం సాయంత్రం పరిశీలించారు. చెరువులో ఉన్న పూడికను ఎక్కువ వాహనాలతో తరలించి త్వరలోనే కృష్ణా జలాలతో నింపాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా పుష్కరాల కోసం ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే పుణ్యస్నానాలు ఆదచరించే అవకాశం కల్పించాలన్నారు. సస్పెన్షన్ బ్రిడ్జి నుంచి ఐలాండ్‌కు వద్దకు వెళ్లి అక్కడ చిన్న చిన్న ఫంక్షన్లు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పెద్ద చెరువులో ఈత, పడవ పోటీలు సైతం నిర్వహించేలా ఏర్పాట్లు చర్యలు తీసుకుంటామన్నారు. తుది దశకు చేరకున్న శిల్పారామం పనులను మంత్రి అధికారులతో కలిసి పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. మహబూబ్‌నగర్ అంటేనే పర్యాటకులకు స్వర్గధామంగా మార్చాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేశ్, పర్యాటక శాఖ ఎండీ మనోహర్ పాల్గొన్నారు.




మినీ శిల్పారామం పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# సికిందరాబాద్-తిరుపతి వందేభారత్ రైలును ప్రారంభించిన పిఎం

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** సికింద్రాబాద్...తిరుపతి మధ్య నడువనున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను శనివారం ప్రధాన మంత్రి నరేంద్రమోది సికింద్రాబాద్ స్టేషన్‌ల్లో జెండా ఊపి ప్రారంభించారు. 10వ నెంబర్ ఫ్లాట్‌ఫాం వద్ద ఆయన ట్రేన్‌ను ప్రారంభించారు. అదేవిదంగా ప్రధాని సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనులకు, ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్‌లో భాగంగా 13 ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్లను ప్రారంబించారు. మొత్తం రూ. 11వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని స్వీకారం చుట్టారు.

బేగంపేట్ విమానాశ్రయం నుంచి సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకున్న ప్రధాని మొదట వందేభారత్ ట్రైన్ ఎక్కి అనంతరం జెండా ఊపి రైలును ప్రారంభించారు. ప్రారం భోత్సవంలో రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్, గవర్నర్ తమిళిసై సౌందరాజన్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఉదయం 11.30 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీకి గవర్నర్ తిమిళి సా సౌందరాజన్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంయజ్,ఎంపీ డా.లక్ష్మణ్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్, ఎమ్మెల్యే ఇటల రాజేందర్ స్వాగతం పలికారు. బేగంపేట్ నుంచి ఎస్పీజీ దళాల ప్రత్యేక కాన్వాయ్ పర్యవేక్షణలో మోదీ సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకున్నారు.

> ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలికిన రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**రైల్వే స్కూలు విద్యార్థులతో మోడీ ఆత్మీయ పలకరింపు**

వందే భారత్ ట్రైన్ ప్రారంభోత్సవం సందర్భంగా రైల్లో ప్రయాణించేందుకు ట్రైన్ ఎక్కిన రైల్వే స్కూల్ విద్యార్థులను ప్రధాని ఎంతో ఆత్మీయంగా పలకరించి వారితో ముచ్చటించారు. అదేవిదంగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ ప్రారంబోత్సవం సందర్భంగా ఆయా రైల్వే స్టేషన్లలో ప్రజలు, బీజేపీ శ్రేణులు జాతీయ జెండాలతో ట్రెన్‌కు స్వాగతం పలికారు. మరికొందరు ట్రైన్ వద్దవ సెల్ఫీలు దిగి ఆనందం వ్యక్త పరిచారు.

**సికింద్రాబాద్ స్టేషన్‌లో బిజెపి కార్యాలయ సిబ్బందితో ముచ్చటించిన ప్రధాని మోడీ**

సికింద్రాబాద్ స్టేషన్‌ల్లో వివిధ అభివృద్ది పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధాని నరేంద్రమోదీ బిజేపీ కార్యాలయ సిబ్బందితో ఆప్యాయంగా పలకరిం చారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తీసుకున్న చొరవతో ఆఫీస్ సిబ్బందిని కలిసేందుకు పీఎం కార్యాలయం అనుమతినిచ్చింది. దీంతో స్టేషన్‌కు చేరుకున్న సిబ్బందితో మోదీ మాట్లాడారు.

ఎలా ఉన్నారంటూ వారి యోగక్షేమాలను అడిగారు. ఎన్నిఏళ్లుగా కార్యాలయంలో పనిచేస్తున్నారని వారిని అడిగారు. కార్యాలయంలో పనిచేస్తున్న డ్రైవర్, ఆఫీస్ స్వీపర్, ఆఫీస్ బాయ్,బంగారు శ్రుతి, ఆఫీస్ ఇంచార్జి కేవీఎస్ఎన్‌రాజు, ఉమాశంకర్‌తో పాటు అక్కడికి వచ్చి మరికొందరి సిబ్బందితో ఆప్యాయంగా ప్రధాని మాట్లాడారు. దేశప్రధానిని కలిసే అదృష్టం తమకు దక్కడం ఎంతో సంతోషాన్ని కల్గించిందని సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

## పత్తి విత్తనాల ధర పెంపు

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** పత్తి విత్తనాల ధరలను పెంచుతూ కేంద్రం నిర్ణయించింది. ప్రధానంగా బీజీ-2 పత్తి విత్తనాల ధరను ప్యాకెట్‌ఉ 43 రూపాయల చొప్పున పెంచింది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. పత్తిలో పురుగుల మందు చల్లకుండా చీడపీడలను తట్టుకునే విత్తనాలను మొనోశాంటో కంపెనీ దశాబ్దాల క్రితం మార్కెట్‌లో అందుబాటులోకి తెచ్చింది. తొలుత 450 గ్రాముల ప్యాకెట్‌ను 1,500 నుండి 2 వేల రూపాయల వరకూ ధర నిర్ణయించింది. అయితే కేంద్రం జోక్యంతో వీటి ధర 600 రూపాయల నుండి 700 రూపాయల వరకూ తగ్గించింది. తదుపరి 2017లో 800 రూపాయలు, 2018లో 740 రూపాయాలు, 2019, 2020లలో 730 రూపాయలుగా కేంద్రం ధరను నిర్ణయించింది. రాయిల్టీ గడువు ముగిసిన తర్వాత నుండి 2021లో 47 రూపాయలు, 2022లో 43 రూపాయలు చొప్పున కేంద్రం పెంచింది. 2023కు సంబంధించి ఇప్పుడు మళ్లీ 43 రూపాయల చొప్పున పత్తి విత్తన ధరలను పెంచింది.

## మళ్లీ తగ్గిన విద్యుత్ డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యుత్ వినియోగం మళ్లీ తగ్గుముఖం పట్టింది. ఈ నెల 1 వ తేదీ నుండి రాష్ట్రంలో విద్యుత్ వినియోగం జరిగిన తీరును పరిశీలిస్తే తగ్గుతోంది. ఈ నెల తొలి రోజు 14150 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ ఉండగా, అది ఇప్పటికి 13560 మెగావాట్లకు తగ్గింది. ఈ నెల 1న 14150 మెగావాట్లు, 2వ తేదీన 13590 మెగావాట్లు, 3వ తేదీన 14499 మెగావాట్లు, 4వ తేదీన 13755 మెగావాట్లు, 5వ తేదీన 13792 మెగావాట్లు, 6వ తేదీన 13849 మెగావాట్లు, 7వ తేదీన అది 13560 మెగావాట్లకు క్రమేపీ తగ్గుతూ వచ్చింది. కాగా రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా గత నెల 30వ తేదీన రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం జరిగింది. ఉదయం 11.01 గంటలకు 15497 మెగావాట్ల మేర అత్యధిక పీక్ డిమాండ్ ఏర్పడింది. గత నెల ప్రారంభం నుంచే 13 వేల నుండి 15 వేల మెగావాట్ల వరకూ ఒకరోజు ఎక్కువ, మరో రోజు తక్కువగా విద్యుత్ వినియోగం రికార్డవుతూ వస్తోంది.

## కల్తీకల్లు కిక్ తగ్గి.. దవాఖానా పాలు

### మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో బాధితులకు చికిత్స

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కల్తీ కల్లు కలకలం రేపింది. కల్తీ కల్లుకు అలవాటు పడిన కొందరు వింత ప్రవర్తనతో కుటుంబ సభ్యులను ఆందోళనకు గురిచేస్తుండడంతో ఆందోళన చెందిన కుటుంబీకులు వారిని మహబూబ్‌నగర్ జిల్లా జనరల్



దవాఖానకు అడ్మిట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే..మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మోతీనగర్‌తోపాటు బొక్కలోనిపల్లి గ్రామానికి చెందిన పలువురు స్థానికంగా నిత్యం కల్లు తాగడం అలవాటుగా ఉన్నది. అయితే చెట్ల నుంచి ఆశించిన స్థాయిలో కల్లు రాకపోవడంతో వ్యాపారులు డైజోఫాం, క్లోరోఫాం లాంటి మత్తు పదార్థాలు కలిపి కల్లు తయారుచేస్తుంటారు. దీంతో కల్తీ కల్లుకు బానిసై ఏరోజైనా మత్తులేని కల్లు లేని తాగితే నిద్రరాక ఇబ్బందులు పడుతున్నారు. మత్తులో తేడా వల్ల వింత ప్రవర్తనతో దవాఖాన పాల య్యారు. ఈక్రమంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి శనివారం ఉదయం వరకు పది మందికి వరకు అస్వస్థకు గురై మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానలో అడ్మిట్ అయిన పరిస్థితి నెలకొన్నది. ఇందులో ఆరుగురు కోలుకొని డిశ్చార్జి కాగా మరి కొందరు చికిత్స పొందుతున్నారని వారి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని, దవాఖాన సూపరింటెండెంట్ రాంకిషన్ తెలిపారు. ఈ మేరకు రూరల్ పోలీసులు కల్తీ కల్లు వ్యవహారంపై ఆరా తీస్తున్నట్లు సమాచారం.

## ఆశాజనకంగా కంది కొనుగోలు ధర

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** తెలంగాణలో కంది కొనుగోలు ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. ఈ ఏడాది కందులకు కనీస మద్దతు ధర 6,600 రూపాయలుగా ఉండటమే కాకుండా దానికి మించిన ధరలు వస్తున్నాయి. గత ఏడాది కందులకు మద్దతు ధర 6,300 రూపాయలు ఉండగా, ఈ ఏడాది దాన్ని 300 రూపాయలకు పెంచింది. రాష్ట్రంలోని 100 కొనుగోలు కేంద్రాల ద్వారా మార్క్‌ఫెడ్ కందులను సేకరిస్తోంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నాఫెడ్ రాష్ట్రంలోని మార్క్‌ఫెడ్ ద్వారా మొత్తం దిగుబడిలో 39.55 శాతం సేకరించడానికి గత నెలలోనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ లెక్కన ఈ సారి 70 వేల 20 టన్నుల కందులు కనీస మద్దతు ధరతో నాఫెడ్ కొనుగోలు చేస్తోంది.

కాగా రాష్ట్రంలో పప్పు ధాన్యాలలో వానాకాలంలో అధికంగా సాగయ్యే కందిని అత్యధికంగా వికారాబాద్ జిల్లాలో 1 లక్షా 42 వేల ఎకరాలు, సంగారెడ్డి జిల్లాలో 90 వేల 658 ఎకరాలు, నారాయణపేట్‌లో 77 వేల ఎకరాలు, అదిలాబాద్ జిల్లాలో 57 వేల ఎకరాలు, ములుగు జిల్లాలో 30 వేల ఎకరాల్లో సాగైంది. పంటల కోత పూర్తయితే ఒక్క సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 54 వేల 394 టన్నుల దిగుబడి వరకూ వచ్చే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ శాఖ అంచనా వేసింది.

# కోటి మందికి కంటి వెలుగు పరీక్షలు




- 16.33 లక్షల మందికి రీడింగ్ గ్లాసుల పంపిణీ
- జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో కంటివెలుగు శిబిరాల నిర్వహణ

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు వస్తున్నాయి. కంటి సమస్యలతో బాధపడేవారి ఇబ్బందులను తొలగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ప్రారంభించిన కంటివెలుగు శిబిరాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతున్నాయి.

కంటి పరీక్షలు చేయించుకునేందుకు నగరాలు, పట్టణాలకు, ఆసుపత్రులకు వెళ్లే అవసరం లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో జనావాసాల వద్ద కంటి వెలుగు శిబిరాలు నిర్వహించడంపట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు క్యాంపులకు యువతీ, యువకుల నుంచి వృద్ధుల వరకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నది. వయస్సు నిమిత్తం లేకుండా కంటి వెలుగు క్యాంపులకు వచ్చి కంటి పరీక్షలు చేయించుకుంటున్నారు. కంటి వెలుగు క్యాంపుల నిర్వహణలో ప్రజాప్రతినిధులు, అధికారులు చురుకైన పాత్ర వహిస్తూ ప్రజలు కంటి వెలుగు క్యాంపుల వద్ద సకాలంలో చేరుకునే విధంగా ముందస్తుగా అవగాహన కల్పించి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ క్యాంపు విజయవంతానికి కృషి చేస్తున్నారు. కంటి పరీక్షల నిర్వహణలో వచ్చే ఖర్చుకు భయపడో. అవగాహన లేక పరీక్షలు చేయించుకోని వారికి కంటి వెలుగు కార్యక్రమం ఒక వరంలా మారిందని, ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు అందించడంతో ప్రజలు సంబరపడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 వైద్య బృందాలతో కంటి పరీక్షలను నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో 1,01,65,529 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. ఇప్పటి వరకు 64.07 శాతం లక్ష్యాన్ని చేరుకోవడం జరిగింది. వీరిలో 47,70,757 మంది పురుషులు ఉండగా.. 53,85,293 మంది స్త్రీలు ఉన్నారు. 3,360 మంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 16,33,988 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. 12,31,523 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ కోసం గుర్తించడం జరిగింది. 72,99,858 మందికి ఎలాంటి కంటి సమస్యలు లేవని పరీక్షల్లో నిర్ధారణ అయింది. కంటి సమస్యలతో బాధపడుతున్న వారి దృష్టి లోపాలను నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అంధత్వ రహిత సమాజాన్ని నిర్మించాలనే గొప్ప సంకల్పంతో జనవరి 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి సమస్యలు దూరమవుతున్నాయని ప్రజలు సంబురపడుతున్నారు. దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా చేపట్టని ఒక బృహత్తర కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాల్లో ఉన్న బఫర్ బృందాలతో ఉద్యోగులకు, జర్నలిస్టులకు, పోలీసులకు, న్యాయవాదులకు, వివిధ వర్గాల వారికి ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. అంధత్వంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరిని గుర్తించి కంటి వెలుగులో చూపించుకునేలా కృషి చేయాలని మండల కార్యాలయాలు, గ్రామపంచాయతీలు దోహదపడాలని, ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి గ్రామంలోని ఇంటి ఇంటికి వెళ్లి, అవగాహన కల్పించి కంటి వెలుగు శిబిరాలకు వచ్చేలా చూడాలని, కరపత్రాలతో అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది. అలాగే వైద్య సిబ్బంది ఆశావర్కర్లు, ప్రజా ప్రతినిధులు అందరూ కూడా సమిష్టిగా కృషి చేసి శిబిరాలకు కంటి పరీక్షలతో బాధపడుతున్న వారిని తరలిస్తున్నారు.

# ఫ్యాన్స్‌కు ఇంట్రెస్టింగ్ అప్‌డేట్

టాలీవుడ్ స్టార్ హీరోలు పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్, పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ హీరోలుగా ఇపుడు తమదైన సాలిడ్ లైనప్‌లో బిజీగా ఉన్న సంగతి విదితమే.. ఈ ఇద్దరూ ప్రస్తుతం ఒకే నిర్మాణ సంస్థతోకలిసి పనిచేస్తున్నారు..ఇది అభిమానులకు ఎంతగానో ట్రీట్ అవుతుంది..ఈ సినిమాల నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తాజాగా ఇద్దరు హీరోస్ సినిమాలపై

ఆసక్తికరమైన అప్‌డేట్ ఇచ్చారు. మొదటగా పవన్, సముద్రఖని ప్రాజెక్టుపై అతి త్వరలోనే అదిరేటి అప్‌డేట్ అందించబోతున్నామని కన్ఫర్మ్‌చేశారు. మరోవైపు ప్రభాస్ అభిమానులకు మారుతి తో తాము చేస్తున్న సినిమా ష్యూర్‌షాట్‌గా టార్గెట్ మిస్ అవ్వకుండా హిట్ అవుతుందని కాన్ఫిడెన్స్ వ్యక్తం చేశారు. దీంతో వీరి బ్యానర్ నుంచి ఈ రెండు సాలిడ్ అప్‌డేట్స్ ఫ్యాన్స్‌లో మంచి ఆసక్తిని రేకెత్తించాయి.

# రాఘవ లారెన్స్ 'రుద్రుడు' ట్రైలర్




యాక్టర్, కొరియోగ్రాఫర్, ఫిల్మ్‌మేకర్ రాఘవ లారెన్స్ హీరోగా కతిరేసన్ దర్శకత్వంలో రాబోతున్న యాక్షన్ థ్రిల్లర్ రుద్రుడు.. ఈనెల 14న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్‌కు సిద్ధమైంది.. ఈచిత్రం తెలుగు, తమిళ, భాషల్లో విడుదల కానుంది.. లారెన్స్ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయి న్‌గా నటిస్తుండగా, శరత్‌కుమార్ కీలక పాత్రలో కన్పించనున్నారు. ఫైవ్ స్టార్ క్రియేషన్స్ ఎల్‌ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. కతిరేశన్ సమర్పకులుగా వ్యవహరిస్తు న్నారు. పిక్సెల్ స్టూడియోస్ ప్రొడ్యూసర్ ఠాగూర్ మధు ఈ సినిమాను ఎపి, తెలంగాణ థియేట్రికల్ హక్కులను పొందారు.. ఈసినిమా ఆడియో ఆల్బమ్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది.. తాజాగా థియేట్రికల్ ట్రైలర్‌నువిడుదల చేశారు. రాఘవ లారెన్స్ కుటుంబంతో సంతోషకర మైన జీవితాన్ని గడుపుతుంటారు.. తనకి ఇష్టమైన అమ్మాయి ప్రియా భవానీ శంకర్‌ను పెళ్లిచేసు కుంటాడు.. అయితే శరత్‌కుమార్ తన జీవితంలోకి ఎంట్రీ ఇవ్వటంతో కష్టాలు మొదలవుతాయి.. అయినప్పటికీ, ధృడంగా నిలబడి, క్రిమినల్‌ను పట్టుకోవాలని నిర్ణయించు కుంటాడు.. సినిమాలో ఎంటర్‌టైన్‌మెంట్, రొమాన్స్, యాక్షన్, డ్రామా ఉండేలా చూసుకున్నారు కతిరేసన్.అన్నివర్గాలకు సంబంధించిన అంశాలతో కూడిన పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్ ఇది..రాఘవ లారెన్స్ సాలిడ్ పెర్ఫామెన్స్‌తో ఆకుట్టకున్నారు.. అతని డ్యాన్స్ ఎప్పటిలాగే సూపర్బ్‌గా ఉంది.. స్టంట్ సన్ని వేశాలు అద్భుతంగా కొరియోగ్రఫీ చేశారు. ప్రియాభవానీ శంకర్ హీరోయిన్‌గా ఆకట్టుకుంది.. శరత్‌కుమార్ విలన్ పాత్రలో కన్పించారు. జివి ప్రకాష్‌కుమార్ బ్యాగ్రౌండ్ స్కోర్, ఆర్‌డి రాజశేఖర్ ఐఎస్‌సి సినిమాటోగ్రఫీ బిగ్ ఎసెట్‌గా నిలిచింది..



న్యూ ఈవెంట్ పిక్: హైదరాబాద్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో బాలీవుడ్ సీనియర్ భామ కరిష్మాకపూర్

# ఆసక్తికరంగా 'విడుదల1' ట్రైలర్



తాజాగా తమిళ సినిమా వద్ద వచ్చి సెన్సే షనల్ హిట్‌గా నిలిచిన అవైటెడ్ మూవీ 'విడుదలై పార్ట్ 1'.. ప్రముఖ దర్శకుడు వెట్రిమారనన తెరకెక్కించి ఈచిత్రంలో నటుడు, కమెడియన్ సూరి మెయిన్‌లీడ్‌లో నటించారు. మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఓ కీలకపాత్రలో నటించారు. తమిళ నాట అద్భుత విజయం సాధించిన ఈ సినిమాను తెలుగులో దిగ్గజ నిర్మాత అల్లు అర వింద్ రిలీజ్ చేస్తుండగా, ఇపుడు ఈసినిమా తెలుగు వెర్షన్ టైటిల్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ ఎంతో ఆసక్తిగా వెట్రి మారన్ స్టైల్‌లో అత్యంత సహజంగా ఉంది.. తనని తాను నిరూ పించుకోవాలని చూసే చిన్నపాటి కానిస్టేబుల్‌గా సూరి ఇంటెన్స్ పెర్ఫామెన్స్‌ను కనబర్చారు. అంతేకాదు సమాన హక్కులు కోసం పోరాడే విప్లవ నాయకుడిగా విజయ్ సేతుపతి మరోసారి తనలోని విలక్షణతను చూపిం చారు. ట్రైలర్‌లో మ్యాస్ట్రో ఇళయరాజా మ్యూజిక్ వింటేజ్ మోడ్‌లోకి సినిమాకి తగ్గట్టుగా ఆసక్తిగా ఉంది.. ఓవరాల్‌గా అయితే ఈసినిమా ట్రైలర్ మంచి ప్రామిసింగ్‌గా ఉంది.

# గూగుల్‌ను రిపేర్ చేయాలన్నా గురువే కావాలి

## 'స్వాతంత్రోద్యమం-తెలుగు సినిమా- ప్రముఖులు' ఆవిష్కరణలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

సంజయ్ కిశోర్ సేకరించి, రచించి రూపకల్పన చేసిన 'స్వాతంత్రోద్యమం-తెలుగు సినిమా- ప్రముఖులు' పుస్తకావిష్కరణ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది.. శనివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఈపుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు.. అనంతరం మాట్లాడుతూ, తెలుగు సినిమా పరిశ్రమ స్వాతంత్ర్యం రాకముందు నుంచి ఉందన్నారు. అందుకే ఈ పుస్తక రచయిత సంజయ్ కిశోర్ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న తెలుగు సినిమా ప్రముఖులు, అప్పటి పరిస్థితులు, సినిమాల గురించిన చక్కటి విశ్లేషణ చేశార న్నారు. ఇలాంటి పుస్తకాలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరం అన్నారు.. ఒకపుడు ఒక సభ నిర్వహిస్తున్నామంటే ఎక్కడెక్కడి నుంచో ప్రజలు పాల్గొనేవారని, ఇపుడు ఏ సభ అయినా నిర్వహిస్తూ





మూడు బీలు సమకూర్చాలి అంటున్నారని అన్నారు. మూడు బిలు అంటే బస్సు, బిరియాని, బాటిల్ ఈ మూడు ఉంటేనే సమావేశాలకు హాజరవుతున్నారన్నారు. ఇవన్నీ వింటుంటే మన దేశం ఎక్కడికి పోతుంది అని బాధ కలుగుతోందన్నారు. గూగుల్‌ను రిపేర్ చేయాలన్నా గురువే కావాలన్నారు. అంటూ గురువు గొప్పతనాన్ని ముచ్చటించారు. ఇలాంటి పుస్తకాన్ని వీడియో రూపంలో తీసుకురావటానికి సంజ య్ కిశోర్‌ని ప్రయత్నించమని కోరుతున్నానని అన్నారు.. రచయిత సంజయ్ కిశోర్ మాట్లా డుతూ, ఒక సందర్భంలో కెవి రమణాచారిగారిని కలిసినపుడు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లపూర్త యిన సందర్భంగా భారత ప్రభుత్వం అజాదికా అమృత్ మహోత్సవ్ అనే కార్యక్రమం చేస్తుందని, నువ్వుకూడ ఏదన్నా చెయ్యి అన్నారన్నారు.. నాకు సినిమాపై నాలెడ్జ్ ఉండటంతో ఆరునెల్లో స్వాతంత్ర్యంలో పాల్గొన్న మన సినిమా పెద్దల గురించి రాద్దామని అనుకుని ఈ పుస్తక ప్రయాణం మొదలుపెట్టా నన్నారు.. దాదాపు ఒకటిన్నర సంవత్సర కాలం పట్టిందన్నారు. నేను ఏ కార్యక్రమం చేసినా నన్ను నమ్మి ఆర్థికసాయం చేసే కిమ్స్ అధి నేత బొల్లినేని కృష్ణయ్యగారు, సదరన్ ఇంజనీరింగ్ కంపెనీ అధినేత రాజశేఖర్ గారు సాయం చేశారన్నారు. వెంకయ్యనాయుడు గారి చేతుల మీదుగా ఈ పుస్తకం ఆవిష్కరణ కావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.. కార్యక్రమంలో సభాధ్యక్షుడు కెవి రమణాచారి, దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, మండలి బుద్ధ ప్రసాద్ తదితరులు మాట్లాడారు. ప్రముఖ గాయనీమణులు, సినిమా పెద్దలతోపాటు జొన్నలగడ్డ రామకృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



న్యూ ఫోటో లుక్: జాన్వీకపూర్

# యుఎస్‌లో భారీ వసూళ్లు

నాచురల్ స్టార్ నాని హీరోగా కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటంచిన బ్లాక్‌బస్టర్ మూవీ దసరా.. ఈచిత్రానికి శ్రీకాంత్ ఓదెదల దర్శకత్వం వహించారు. తాజాగా భారీ హిట్ అందుకున్న ఈ చిత్రం పాన్‌ఇండియాస్థాయిలో విడుదలై నాని కెరీర్‌లో పెద్దహిట్‌గా నిలిచింది.. ఈ సాలిడ్ మూవీ



విజయం యుఎస్‌లో కూడ సూపర్‌స్ట్రాంగ్‌గా కంటిన్యూ అవటం విశేషం. యుఎస్‌లో డిఫిఎట్‌గా 2 మిలియన్ డాలర్స్ క్లబ్‌లో దసరా చేరుతుందని అందరూ అనుకోగా ఆ మార్క్‌కి అతిచేరువలో దసరా కన్పిస్తోంది. తాజాగా ఈసినిమా 1.9 మిలియన్ మార్క్‌కు వచ్చేసింది.. అంటే ఇక 2 మిలియన్‌కి ఎంతో దూరంలో లేదని చెప్పకనే చెబుతోంది.. ఆ సాలిడ్ ప్రాజెక్టుకి సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు. ఎస్‌ఎల్‌వి సినిమాస్ నిర్మించిన సంగతి విదితమే.

# డాక్టర్ నరేష్ 'మళ్లీ పెళ్లి' టీజర్

నవరసరాయ డాక్టర్ నరేష్ వికె పరిశ్రమలో 50 గోల్డెన్ ఇయర్స్‌ను పూర్తిచేసుకున్నారు. నరేష్, పవిత్రా లోకేష్ కలిసి నటిస్తున్న గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు మళ్లీ పెళ్లి.. విడుదలకు సిద్ధమవుతోంది. తెలుగు, కన్నడ భాషల్లో మెగా మేకర్ ఎంఎస్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇంతకుముందు విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్, గ్లింప్స్‌లో లీడ్‌పెయిర్ అందమైన కెమిస్ట్రీ ఆకట్టుకుంది.. తాజాగా ఈచిత్రం టీజర్ గురించి



అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. టీజర్‌ను ఏప్రిల్ 13న విడుదల చేయనున్నారు. నరేష్, పవిత్ర లోకేష్ అందమైన చిరునవ్వుతో లవ్ సింబర్ చూపిస్తూ కన్పించారు.. నరేష్ సూట్ వేసుకోగా, పవిత్ర లోకేష్ చీరలో ఆకట్టుకున్నారు. జయసుధ, శరత్‌బాబు కీలకపాత్రల్లో కన్పించనున్నారు. ఈచిత్రంలో వనిత విజయకుమార్, అనన్య నాగళ్ల, రోషన్, రవివర్మ, అన్నపూర్ణ, భద్రం, యుక్త, ప్రవీణ్ యండమూరి, మధు తదితరులు నటిస్తున్నారు. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నారు.. అరుల్‌దేవ్ బ్యాగ్రౌండన స్కోర్ అందిస్తున్నారు.. ఈచిత్రం ఈవేసవిలో విడుదల కానుంది..

# 'మిసెస్ ఇండియా గ్లోబల్' ఫైనల్‌కు అంకిత ఠాకూర్



పెగాసిస్ నిర్వహిస్తున్న మిసెస్ ఇండియా గ్లోబల్ ఫైనల్స్ దశకు చేరుకుంది.. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సినీతార అంకిత ఠాకూర్ ఫైనల్స్‌కు చేరుకుంది.. ఈనెల 11న కేరళలోని కొచ్చిలో ఫైనల్స్ జరగనున్నాయి.. ఈ సందర్భంగా అంకిత ఠాకూర్ హైదరాబాద్‌లోని ఫిలిం చాంబర్‌లో మీడియాతో మాట్లాడింది.. తెలంగాణ ఫిల్మ్‌ఛాంబర్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణగౌడ్‌తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అంకిత ఠాకూర్ మాట్లాడుతూ, ఫైనల్స్‌కు చేరుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు.. తెలంగాణ ప్రజలంతా ఓటింగ్ ద్వారా తనకు సపోర్ట్‌చేయాలని కోరారు.. కొచ్చిలో ఈనెల 11న ఫైనల్స్ జరగనున్నాయని తెలిపారు.. మిస్ ఏసియా తెలంగాణ మా అసోసియేషన్ అధ్యక్షుడు రష్మీ ఠాకూర్ మాట్లాడుతూ, పెగాసిస్ నిర్వహిస్తున్న మిసెస్ ఇండియా గ్లోబల్ ఫైనల్స్‌కు చేరుకున్న అంకిత ఠాకూర్‌కు తనకు కజిన్ అవతుం



దన్నారు. కొంతకాలంగా తనకు నేను ట్రైనీగా ఉన్నానని తెలిపారు. కచ్చితంగా ఆమె మిస్ ఇండియా గ్లోబల్ క్రౌన్ గెలుచుకుని వస్తుందన్న నమ్మకం ఉందన్నారు. తెలుగు ప్రజలంతా ఆమెకు సపోర్ట్‌చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రతాని మాట్లాడుతూ, అంకితా ఠాకూర్‌కు ముందుగా శుభాకాంక్షలు అని అన్నారు. కచ్చితంగా ఆమె టైటిల్ గెలుచుకు వస్తుందన్న నమ్మకం ఉందన్నారు. తెలుగువారందరూ ఆమెకు ఓట్లు వేసి మద్దతు తెలపాలన్నారు. ప్రస్తుతం రష్మీ ఠాకూర్, అంకిత






శనివారం చెన్నైలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో తమిళనాడు సిఎం స్టాలిన్ తదితరులు

# 11,360 కోట్ల అభివృద్ధి పనులు

» ఎయిర్‌పోర్టులో గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సిఎస్ శాంతికుమారి, డిజిపి మహేందర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,సోయం బాపూరావుతో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు,అధికారులు మోదీకి స్వాగతం పలికారు. బేగంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్న ప్రధాని... సికింద్రాబాద్-తిరుపతి మధ్య నడిచే వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి పరేడ్ మైదానానికి చేరుకున్న ప్రధాని మోడీ... అక్కడ ఏర్పాటు చేసిన సభా వేదికపై నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.రూ.11వేల 360 కోట్ల విలువ చేసే వివిధ ప్రాజెక్టులను ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రైల్వేలు,రహదారి,ఆరోగ్య రంగాల్లో పనుల్ని ప్రారంభించారు. హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాల సబర్బన్ పరిధిలో 13 కొత్త ఎంఎంటిఎస్ సర్వీసులను ప్రధాని ప్రారంభించారు. రెండో దశలో భాగంగా మేడ్చల్-సికింద్రాబాద్- ఉందానగర్, మేడ్చల్-సికింద్రాబాద్-తెల్లాపూర్ మధ్య ఈ రైళ్లు అందుబాటులోకి వచ్చాయి. అనంతరం బీబీనగర్ ఎయిమ్స్ నూతన భవన సముదాయం నిర్మాణానికి ప్రధాని సభా వేదిక నుంచే వర్చువల్‌గా అంకురార్పణ చేశారు.

**సికింద్రాబాద్ రైల్వేస్టేషనన ఆధునీకరణ పనులకు శంకుస్థాపన:** రూ.720 కోట్లతో మూడు దశల్లో చేపట్టే సికింద్రబాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులకూ ప్రధాని శంకుస్థాపన చేశారు. మొదటి దశ పనులు 16 నెలల్లో,రెండో దశ 28,మూడో దశ పనులు 36 నెలల్లో పూర్తి కానున్నాయి. రూ.1410 కోట్ల నిధులతో దాదాపు 85.24 కి.మీ. మేర సికింద్రాబాద్-మహబూబ్‌నగర్ ప్రాజెక్టు డబ్లింగ్ విద్యుదీకరణను ఈ సందర్భంగా మోడీ జాతికి అంకితం చేశారు.

రూ.7,864 కోట్లతో జాతీయ రహదారుల విస్తరణ రూ.7వేల 864 కోట్లతో చేపట్టే... 6 జాతీయ రహదారుల విస్తరణకూ ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. అక్కల్‌కోట్-కర్నూలు, మహబూబ్‌నగర్-చించోలి,కల్వకుర్తి-కొల్లాపూర్‌చ,నిజాంపేట్-నారాయణఖేడ్-బీదర్‌తో పాటు ఖమ్మం-దేవరపల్లి మధ్య జాతీయ రహదారలను ఇందులో భాగంగా నిర్మించనున్నారు. ఖమ్మం-దేవరపల్లి రహదారిని 4వరుసులతో గ్రీన్‌ఫీల్డ్ కారిడార్‌గా నిర్మంచనున్నారు. మహబూబ్‌నగర్-చించోలి మార్గాన్ని రూ.1334 కోట్లతో రెండు ప్యాకేజీలుగా విస్తరించనున్నారు. మిగిలిన నాలుగు రహదారుల పనులను ఒక్కో ప్యాకేజీగా చేపట్టనున్నారు.

## మరో రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతి

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి మరో రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) అనుమతించింది. కామారెడ్డి, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాల్లో గవర్నమెంట్ మెడికల్ కాలేజీలకు అనుమతిస్తూ ఎన్ఎంసీకి చెందిన మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డు(ఎంఏఆర్‌బీ) అనుమతిస్తూ లేఖ రాసింది. రెండు మెడికల్ కాలేజీల్లోనూ 100 మెడికల్ సీట్లతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించడానికి అనుమతి ఇచ్చింది. 2023-24 విద్యా సంవత్సరం నుంచి మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలకు చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది.

**హర్షం ప్రకటించిన మంత్రి హరీష్ రావు:** తెలంగాణ రాష్ట్రంలో మరో రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతి వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావు హర్షం ప్రకటించారు. మరో 2 మెడికల్ కాలేజీలను అనుమతి రావడంతో ఆరోగ్య తెలంగాణ సాధించడం మరింత సులభతరం కానుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు మరింత మెరుగుపడటానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.

## చెన్నైలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన పిఎం మోడీ

**చెన్నై, ఏప్రిల్ 8:** చెన్నైనుంచి కోయంబత్తూరువెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైలును ఎంజిఆర్ సెంట్రల్ స్టేషన్‌నుంచి ప్రధానిమోడీశనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, గవర్నర్ ఆర్ఎన్‌రవి, కేంద్ర రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్‌లు కూడా పాల్గొన్నారు. 130 కిలోమీటర్ల దూరం ఉన్న కోయంబత్తూరుకు ప్రయాణ కాలం 1.20 గంటలు తగ్గుతుందని రైల్వే వెల్లడించింది. రాష్ట్రంలో రెండో వందేభారత్‌రైలును ప్రారంభించారు. మొట్టమొదటిరైలును తమిళనాడునుంచే ప్రారంభించారు. చెన్నైనుంచి బెంగళూరుమీదుగా మైసూరుకు ఈరైలును నడిపారు. ఈరైలువల్ల టెక్స్‌టైల్, పారిశ్రాయిక యూనిట్లకు ఎంతోమేలు జరుగుతుందని, కోయబంత్తూరు,సేలమ్, ఈరోడ్, తిరుప్పూరు ప్రాంతాలప్రజలకు మరింత ప్రయోజనకారి అవుతుందన్నారు. అలాగేప్రధాని తిరుతైపుండి అగస్తియంపల్లి సెక్షన్ డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ డెమూ సర్వీస్ కేంద్రాన్నికూడా ప్రారంభించారు. 294 కోట్లతో ఈ 37 కిలోమీటర్ల బ్రాడ్‌గేజ్‌సెక్షన్‌ను కూడా నిర్మించారు. తాంబరం సెంగోట్టయి స్టేషన్లమధ్య వారానికి మూడుసార్లునడిచే ఎక్స్‌ప్రెస్ సర్వీసును కూడా పిఎం మోడీ ప్రారంభించారు. దీనివల్ల డెల్టాజిల్లాలు తీరువారూర్, తంజావూర్, అంబసముద్రం జిల్లాలకు మేలుజరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. వందేభారత్‌రైలుప్రారంభోత్సవ సందర్భంగా అనేకమంది స్కూలుపిల్లలు స్టేషన్‌కు తరలివచ్చారు. వీరందరితోనూ ప్రధాని ముచ్చటించారు. ఒక పద్యం పోటీల్లో ఈ విద్యార్థులు గెలవడంతో వీరందరినీ ఈరైలులో ప్రయాణించేందుకు అనుమతించారు. ఐఐటి మద్రాసు విద్యార్థులతో కూడా ప్రధాని ముచ్చటించారు.

# పొలం అనేది మన జీవన విధానం, నమస్తే అన్నది మన సంస్కారం : చంద్రబోస్

## వైభవంగా ముగిసిన యవనిక-2023' నాటకోత్సవం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** తెలంగాణ పాటకు, మాటకు, యాసకు తార్కాణం చంద్రబోస్, అస్కార్ అవార్డు వచ్చిందంటే అది యావత్ తెలంగాణ ప్రజలకు వచ్చినట్లేనని, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించింది ప్రజల సమస్యల పరిష్కారం కోసమేనని స్పష్టం చేస్తూ, అస్కార్ అవార్డు సాధించిన నాటునాటు పాటలో ప్రతీ పదము మన తెలంగాణ భాషా, యాస, సంస్కృతి, సాహిత్యం, రచయిత శ్రమ కనబడుతుందని, చంద్రబోస్‌కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మక జాతీయ వేదిక రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 3రోజులపాటు తెలంగాణ సంగీత నాటక అకాడమీ సారథ్యంలో 'యవనిక-2023' శీర్షికన నిర్వహించిన నాటకోత్సవం నటిత ముగిసింది. 3వ చివరిరోజు శనివారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ విశిష్ట అతిథులుగా తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ దీపికారెడ్డి, ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, సాంస్కృతిక, క్రీడా, పంచాయితీరాజ్, పర్యాటక శాఖల ముఖ్యకార్యదర్శి డా. సందీప్‌కుమార్ సుల్తానియా, రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కార్పొరేషన్ ఛైర్మన్ రవీందర్‌సింగ్ తదితరులు పాల్గొని ముందుగా ఇటీవల తెలుగుపాట నాటు నాటు నాటుకు అస్కార్ అవార్డు అందుకున్న ప్రముఖ సినీగేయ రచయిత చంద్రబోస్‌ను; ఈనాటి నాటకోత్సవంలో ప్రదర్శింపబడిన కలనేత నాటకం; అల్ఫా నాటిక కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు. చంద్రబోస్ తన స్పందనలో అస్కార్ వేదికపై తొట్టతొలిగా ప్రదర్శింపబడిన పదం నమస్తే, నాటునాటు పాటలోని మొదటి పదం పొలం అని, పొలం అనేది మన జీవన విధానం, నమస్తే అన్నది మన జీవన సంస్కారమని, ఈ రెండింటి సందేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన సన్నివేశం వేదికగా లభించడం తెలుగు కవిగా గర్విస్తున్నా అన్నారు. తెలంగాణ మాటలను, పదాలను రుచిచూపించే అవకాశం రావడం తన అదృష్టమన్నారు. నాటునాటుపాట 19వ శతాబ్దానికి కాబట్టి అందులో తెలుగు, తెలంగాణ పదాలు సమ్మిళితమై ఉన్నాయన్నారు. తెలుగుభాషలోని మాధుర్యం, తెలంగాణ భాషలోని పరిమళం, సుగంధం పాటలో ఉన్నందుకే యావత్ ప్రపంచాన్ని అలరించిందని, ప్రజలు ఊగిపోయేందుకు కారణం పాటలోని నాదశక్తి అంతర్గొప్పదని, విశ్వమాధుర్యాన్ని మార్మోగుతుందని అభివర్ణించారు. చివరిగా నాటునాటునాటు స్వయంగా అద్భుతంగా పాడి విచ్చేసిన జనసందోహాన్ని ఉర్రూతలూగించారు. సభకుముందు అలెక్స్ రచన, బి.ఎం.రెడ్డి దర్శకత్వంలో విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ సమర్పణలో కలనేత నాటకం; సభానంతరం మెర్సీ మార్గరెట్ రచన, అజయ్ మంకెనపల్లి కథ దర్శకత్వంలో ప్రధాన పాత్రల్లో యువనటులు కృష్ణసరన్, కిరీటి, సాయి, ఈశ్వర్, మనోహర్ కావలి, గణేష్, హార్షిణి, భవాని, పవన్‌టోనీ, ప్రీతంలు అయా పాత్రలు పోషించగా అల్ఫా నాటికలు అద్భుతంగా ప్రదర్శింపబడి విచ్చేసిన అశేష ప్రజానీక కరతాళధ్వనుల మధ్య శుభాభినందనలు పొందాయి.



చంద్రబోస్‌ను సత్కరిస్తున్న వినోద్‌కుమార్, దీపికారెడ్డి, మామిడిహరికృష్ణ, సందీప్‌కుమార్, రవీందర్‌సింగ్‌లు

## సికింద్రాబాద్ - తిరుపతి వందేభారత్‌కు పచ్చజెండా

» చేరుకున్న ప్రధాని మొదట వందేభారత్ ట్రైన్ ఎక్కి అనంతరం జెండా ఊపి రైలును ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఉదయం 11.30 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీకి గవర్నర్ తమిళి సై సౌందరరాజన్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,ఎంపీ డా.లక్ష్మణ్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ స్వాగతం పలికారు. బేగంపేట్ నుంచి ఎస్పీజీ దళాల ప్రత్యేక కాన్వాయ్ పర్యవేక్షణలో మోదీ సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకున్నారు.

**రైల్వే స్కూల్లో చదివే విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన ప్రధాని నరేంద్రమోడీ:** వందే భారత్ ట్రైన్ ప్రారంభోత్సవం సందర్భంగా రైల్లో ప్రయాణించేందుకు ట్రైన్ ఎక్కిన రైల్వే స్కూల్ విద్యార్థులను ప్రధాని ఎంతో ఆత్మీయంగా పలకరించి వారితో ముచ్చటించారు. అదేవిదంగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ ప్రారంబోత్సవం సందర్భంగా ఆయా రైల్వే స్టేషన్లలో ప్రజలు, బీజేపీ శ్రేణులు జాతీయ జెండాలతో ట్రైన్‌కు స్వాగతం పలికారు. మరికొందరు ట్రైన్ వద్దవ సెల్ఫీలు దిగి ఆనందం వ్యక్తం పరిచారు.

**సికింద్రాబాద్ స్టేషన్‌లో బీజేపీ కార్యాలయ సిబ్బందితో ముచ్చటించిన ప్రధాని మోదీ:** సికింద్రాబాద్ స్టేషన్‌లో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధాని నరేంద్రమోదీ బీజేపీ కార్యాలయ సిబ్బందిని ఆప్యాయంగా పలకరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తీసుకున్న చొరవతో ఆఫీస్ సిబ్బందిని కలిసేందుకు పీఎం కార్యాలయం అనుమతి నిచ్చింది. దీంతో స్టేషన్‌కు చేరుకున్న సిబ్బందితో మోదీ మాట్లాడారు. ఎలా ఉన్నారంటూ వారి యోగక్షేమాలను అడిగారు. ఎన్నేళ్లుగా కార్యాలయంలో పనిచేస్తున్నారని వారిని అడిగారు. కార్యాలయంలో పనిచేస్తున్న డ్రైవర్, ఆఫీస్ స్వీపర్, ఆఫీస్ బాయ్,బంగారు శ్రుతి,ఆఫీస్‌ఇంచార్జి కేవీఎస్ఎన్‌రాజు, ఉమాశంకర్‌తో పాటుఅక్కడికి వచ్చి మరికొందరి సిబ్బందితో ఆప్యాయంగా ప్రధాని మాట్లాడారు. దేశప్రధానిని కలిసే అదృష్టం తమకు దక్కడం ఎంతో సంతోషాన్ని కల్గించిందని సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

## కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న గవర్నర్

**కీసర, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వర స్వామిని రాష్ట్ర గవర్నర్ తమిళిసైసౌందర్యరాజన్ దంపతులు విచ్చేసి దర్శించుకున్నారు. శనివారం రాత్రి మేడ్చల్ జిల్లా కీసరగుట్టకు గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ దంపతులు విచ్చేసి శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేకంగ పూజలు చేశారు. ఆ తరువాత సాంప్రదాయ బద్దంగ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్‌లను ఆలయ చైర్మన్ తటాకం రమేశ్‌శర్మ, ఇఓ సుధాకర్‌రెడ్డిలు, పూజారులు సన్మానించి సత్క రించారు. ఆలయ పూజారులు గవర్నర్ దంపతులకు శ్రీస్వామి వారి ఆశీర్వచనం అందజేశారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ దంపతులు కీసరగుట్టను తరుచూ సందర్శించి శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకోవటం ప్రాధాన్యతను సంతరించుకుంది. కీసరగుట్టకు గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ విచ్చేయటం ఇదీ మూడోసారిగ చెప్పవచ్చు. గవర్నర్ ప్రతి సారి రాత్రి సమయంలో కీసరగుట్టకు విచ్చేసి దర్శించుకుని ఆ తరువాత వచ్చిన గంటలోపే ఆ వెంటనే వెళ్లటం జరుగుతుంది. శనివారంరాత్రి కీసరగుట్టకు వచ్చి శ్రీస్వామి వారిని దర్శించుకునివచ్చిన గంటలోనే గవర్నర్ దంపతులు తిరిగిహైదరాబాద్‌కు బయలు దేరారు.



కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ దంపతులను సన్మానించి సత్కరించిన న చైర్మన్ రమేశ్‌శర్మ, ఇఓ సుధాకర్‌రెడ్డి,పూజారులు

## నేడు సీపీఐ, సీపీఎం నాయకుల విస్తృతస్థాయి సమావేశం

### పాల్గొననున్న సీపీఐ, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శులు డి రాజా, సీతారాం ఏచూరి

**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న రెండు కమ్యూనిస్టు పార్టీల నాయకుల సమావేశం మొదటిసారి నేడు(ఆదివారం) హైదరాబాద్‌లో జరగనుంది. సీపీఐ, సీపీఎం రెండు కమ్యూనిస్టు పార్టీలు కూడా రానున్న సాధారణ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని.. అలాగే ప్రజా సమస్యలపై ఉమ్మడిగా పోరాటాలు చేస్తామన ప్రకటించిన నేపథ్యంలో నేడు జరగబోయే సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. సమావేశంలో మండల స్థాయి నాయకుల నుంచి రాష్ట్రస్థాయి నాయకుల వరకు సుమారు 8వేల మంది వరకు ఈ సమావేశంలో పాల్గొననున్నట్టు నాయకులు చెబుతున్నారు. మొదటిసారిగా రెండు కమ్యూనిస్టు పార్టీల నాయకులస్థాయి సమావేశం జరగనుంది. ఇది రెండు కమ్యూనిస్టు పార్టీల కలయికకు మొదటినాంది కావొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి పాల్గొంటారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు, సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అధ్యక్షతన సమావేశం జరగనుంది.

# రాష్ట్ర సహకారం లేకున్నా ఎంఎంటిఎస్ ప్రారంభిస్తున్నాం

## పెరేడ్ గ్రౌండ్స్ సభలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్8:** ఇప్పటి వరకు దేశంలో 14 వందే భారత్ రైళ్లను ప్రారంభించామని,అందులో రెండు తెలంగాణకు ప్రధాని బహుమతిగా ఇచ్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల సభలో ఆయన ప్రసంగించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు శంకుస్థాపన చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్ నిలిచిపోయిందని, కేంద్ర ప్రభుత్వం మేడ్చల్ వరకు ఎంఎంటిఎస్‌ను స్టార్ట్ చేస్తోందని తెలిపారు. రాష్ట్రం సహకారం లేకున్నా... ఎంఎంటిఎస్ ప్రారంభిస్తున్నామన్నారు. మహబూబ్‌నగర్ రైల్వే డబ్లింగ్,హైవేలు,బీబీనగర్ ఎయిమ్స్ వంటి వాటికి ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు చేస్తున్నారని చెప్పారు. తెలంగాణను అన్ని రకాలుగా ఆదుకుంటున్న... ప్రధాని నరేంద్రమోడీని రాష్ట్ర ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ ప్రజలకు చాలా రకాల మౌలిక వసతులు కల్పించేందుకు ప్రధాని మోడీ హైదరాబాద్ వచ్చారని కిషన్‌రెడ్డి చెప్పారు. తెలంగాణలో ప్రతి హిందువు ఎప్పుడో ఒకసారి తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకోవాలని అనుకుంటారు. వారి సౌకర్యార్థం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి తిరుపతి వరకూ వందే భారత్ రైలును మోడీ అంకితం చేశారని తెలిపారు. రూ.700 కోట్ల ఖర్చుతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను వచ్చే 40 ఏళ్ల వరకూ ప్రయాణికుల రద్దీకి సరిపోయేలా వరల్డ్ క్లాస్ స్టేషన్‌గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మహబూబ్‌నగర్‌కు ఇప్పటి వరకు సింగిల్ లైన్ మాత్రమే ఉందని, ఎంఎంటిఎస్-2 ప్రాజెక్టు ఆగితే ఇది కొనసాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదని, బిజెపి ఎంపీలమంతా ప్రధాని మోడీని అడిగి నిధులు తీసుకొచ్చామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి అన్ని రాష్ట్రాలు సమానమే,తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనేది ప్రదాని సంకల్పమని అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. లక్ష కోట్లకు పైగా తెలంగాణకు జాతీయ రహదారుల నిర్మాణాలకు ప్రధాని మోడీ నిధులు ఇచ్చారని చెప్పారు. కేంద్ర రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు నాలుగువేల కోట్లు కేటాయించామన్నారు. తెలంగాణ ప్రజలకు ఎంతో లాభం చేశారని, రాష్ట్ర ప్రజలు మోడీకి మద్దతు తెలపాలని కోరారు. ఈ సభలో రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్టవ్ కూడా ప్రసంగించారు.




## తెలంగాణలో కూల్ రూఫ్ పాలసీ 2023-28 అమలుకు ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థలలో కూల్ రూఫ్ పాలసీని అమలు చేసేందుకు నిర్ణయించారు. అందులో భాగంగానే 2023-28 నాటికి ఈ పాలసీని అమలు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం పట్టణాలు, స్థానిక సంస్థలలో ఈ పాలసీని అమలు చేయనున్నారు. దీనికి సంబంధించిన నియమ నిబంధనలను పురపాలక శాఖ డైరక్టర్ డా.ఎన్.సత్యనారాయణ జారీ చేశారు.

## విశాఖకు రావాల్సిందిగా కెసిఆర్‌కు ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్8:** విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ మంత్రి రాజశేఖర్ కో కన్వీనర్ నీరుకొండ రామచంద్రరావు ప్రతినిధి మంత్రి మురళీకృష్ణరావు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైఎస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్‌తో భేటీ అయ్యారు. శనివారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో వినోద్‌కుమార్‌తో సమావేశమైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పోరాట కమిటీ చైర్మన్, ప్రతినిధులు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని సందర్శించి కార్మికులు చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలిపేందుకు తెలంగాణ రాష్ట్ర సిఎం కెసిఆర్‌ను ఆహ్వానించేందుకు ఆ ప్రతినిధులు వినోద్‌కుమార్‌ను కలిశారు. సుమారు రూ. నాలుగు లక్షల కోట్ల విలువ చేసే ఆస్తులు కలిగి ఉన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నిర్వీర్యం చేసి ఆదానీ సంస్థకు అప్పనంగా ధారాదత్తం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని పరిరక్షణ కమిటీ ప్రతినిధులు ఆరోపించారు. జాతి సంపద అయిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకునేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని వారు స్పష్టం చేశారు. పోరాట కమిటీ ఉద్యమానికి బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని వినోద్ పేర్కొన్నారు. పోరాట కమిటీ ఆహ్వానాన్ని సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని వారికి ఆయన హామీ ఇచ్చారు.

# చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ముంబయి ఇండియన్స్ చిత్తు

## అర్ధ సెంచరీతో అదరగొట్టిన అజింక్యా రహానే




**ముంబయి, ఏప్రిల్ 8:** ఐపిఎల్ 16 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ముంబయి ఇండియన్స్ చిత్తయింది. ముంబయి వేదికగా జరిగిన మ్యాచ్‌లో ధోనీ సేన 7 వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్‌పై ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన ముంబయి ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. ఆ లక్ష్యాన్ని ధోనీ సేన 18.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. చెన్నై సూపర్ కింగ్స్‌లో అజింక్యా రహానే 27 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 61 పరుగులు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. రుతురాజ్ గైక్వాడ్ 36 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో 40 పరుగులు, శివమ్‌దూబే 26బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో 28 పరుగులు, అంబటి రాముడు 16 బంతుల్లో 3 ఫోర్లతో 20 పరుగులు చేశాడు. ముంబయి ఇండియన్స్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ 13 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్‌తో 21 పరుగులు చేశాడు. క్రీజులో ఎక్కువసేపు నిలవలేకపోయాడు.

తిలక్‌శర్మ 18 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో 22 పరుగులు, హృతిక్ షోకీన్ 18 పరుగులు(నాటౌట్), ఇషాన్ కిషన్ 21 బంతుల్లో 5 ఫోర్లతో 32 పరుగులు, టిమ్ డేవిడ్ 22 బంతుల్లో ఒక ఫోర్, 2 సిక్స్‌లతో 31 పరుగులు, అర్షద్‌ఖాన్ 2, ట్రిస్టాన్ స్టబ్స్ 5, పీయూష్ చావ్లా(నాటౌట్) 5 పరుగులు చేశాడు. చెన్నై బౌలర్లలో రవీంద్ర జడేజా 20 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. తుషార్ దేశ్‌పాండే 2, శాంటర్న్ 2, మగాలా ఒక వికెట్ పడగొట్టారు.

# హైదరాబాద్‌లో అతి పెద్ద రంజాన్ ఎక్స్‌పో



**హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** ఆనం మీర్జా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో అతి పెద్ద రంజాన్ ఎక్స్‌పో ప్రారంభమైంది. బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సానియా మీర్జా సోదరి ఆనం మీర్జా ఆధ్వర్యంలో మొహిదీపట్నంలోని కింగ్ ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను బాలీవుడ్ నటి కరిష్మాకపూర్ ప్రారంభించినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎక్స్‌పోను 14 రోజుల పాటు ఈ నెల 21వ వరకూ జరగనుంది. ఇందులో పిల్లలు, మహిళలతో పాటు, అన్ని వయస్సుల వారు ఇష్టపడే ప్యాషన్ దుస్తులే కాకుండా రంజాన్ పండుగకు అవసరమయ్యే అన్ని రకాల వస్తువుల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. అబండేన్స్ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో అన్ మీర్జా, ఆమె భర్త క్రికెటర్ అసదుద్దీన్ మొహద్‌తో కలిసి రెండో ఏడు ఈ వేడుకను నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లో అతి పెద్ద ఎక్స్‌పోను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా కరిష్మాకపూర్ అన్నారు. రంజాన్ మాసంలో అందరికీ ఇష్టమైన ఈ ఎక్స్‌పో నగర వాసులకు అందుబాటులోకి తీసుకురాడం జరిగిందని అనమ్ మీర్జా అన్నారు.

## దొంగ రాజకీయాలు, మొండివైఖరితో తెలంగాణకు అన్యాయం

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** దొరగారి రాజకీయాలు, మొండివైఖరితో తెలంగాణకు అన్యాయమే జరుగుతుందని వైఎస్సాఆర్ తెలంగాణకు అన్యాయం జరుగుతుందని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. తొమ్మిది సంవత్సరాలుకావోస్తున్న విభజన హామీలు నెవరేర్చకపోవడం బాధకరం అన్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు ప్రత్యేక కేటాయింపులు లేవన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు కాళేశ్వరం కెసిఆర్‌కు ఏటిఎం అనిబిజెపి లీడర్లు బకాయిస్తున్నారని, కానీ విచారణ చేయడం లేదన్నారు. వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ కాళేశ్వరం అవినీతిపై ఢిల్లీకి వెళ్లి పోరాటం చేసిందన్నారు. కాగ్, సిబిఐకి ఫిర్యాదు చేసినా ఇంత వరకు చర్యలు లేవన్నారు. మీ రాజకీయ స్వార్థం కోసం తెలంగాణ ప్రజలు సొమ్మును పణంగా పెట్టడం విచారకరం అన్నారు.

## మోడీ ప్రసంగం తెలంగాణపై ఆక్రోశంతోనే సాగింది: వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్8:** తెలంగాణ రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ మళ్లీ మొండి చేయి ఇచ్చారని, హైదరాబాద్ పర్యనటలో రాష్ట్రానకి ఉపయోగపడే ఒక్క మంచి ముచ్చట కూడా ప్రకటన చేయలేదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ ఆరోపించారు. మోడీ ప్రసంగ అంతా తెలంగాణపై అక్రోషంతోనే సాగిందన్నారు. మోడీ ప్రసంగం పేలవంగా సాగిందని, ప్రధానికి సంకుచిత మనస్తత్వం ఉంటే ఎలా? అని ప్రశ్నించారు.కేంద్రం వద్ద గత ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్రానికి రావాల్సిన 14 జాతీయ రహదారులను మంజూరు చేస్తున్నట్లు మోడీ ప్రకటిస్తారని ఆశించామని కానీ ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కాళేశ్వరం,పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు మోడీ జాతీయ హోదా ప్రకటిస్తారని ఆశ నిరాశగానే మిగిలిపోయిందన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాటాలు చేసి,జైళ్లకు వెళ్లి,ప్రజల చేత ఎన్నుకోబడిన చరిత్ర ఉన్న బిఆర్ఎస్ పార్టీపై కుటుంబ పాలన అంటూ కామెంట్ చేసే అర్హత ప్రధాని నరేంద్రమోడీకి లేదన్నారు.బిజెపిలో దేశ వ్యాప్తంగా కేంద్రంలోని మంత్రులు,ఆయా రాష్ట్రాల్లోని బిజెపి నాయకుల కుటుంబ సభ్యులు అధికారాన్ని అనుభవిస్తున్నారని ఇదినిజంకాదా అనిప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలను వేధింపులకు గురిచేస్తూ అధికారంలోకి రావడమే బిజెపి లక్ష్యమనిఆరోపించారు. రాష్ట్రానికి మోడీ బద్ధశత్రువని, అభివృద్ధికి కేంద్రమే సహకరించడంలేదని ఎద్దేవా చేశారు.

## అభివృద్ధిపై చర్చకు మేం సిద్ధం.. ప్రధాని సిద్ధమా?

### మోడీపై మంత్రులు తలసాని,గంగుల,శ్రీనివాస్‌గౌడ్ విమర్శలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్8:** ప్రధాని నరేంద్రమోడీ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చి రాజకీయాలు చేయడం మంచిది కాదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రధాని తమతో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం ఎందులో సహకరించలేదో ప్రధాని చెప్పాలన్నారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభం కోసం సికింద్రాబాద్ వచ్చిన ప్రధాని మోడీ... రాష్ట్ర సర్కార్‌పై తీవ్రమైన విమర్శలు గుప్పించారు. ప్రధాని చేసిన ఆరోపణలపై తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇతర మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్‌లతో కలిసి ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలోని అవినీతిపరులను చేర్చుకుని పునీతులను చేస్తున్నది బిజెపి అని ధ్వజమెత్తారు. అదానీపై ప్రపంచమంతా మాట్లాడుతుంటే ప్రధాని మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ వచ్చి మరీ తిట్టాలా ఢిల్లీలో కూర్చొని తిట్టొచ్చు కదా అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. తెలంగాణలో ఏ ప్రాజెక్టుకి పైసా కూడా ఇవ్వని మోడీ కనిపిస్తుందా? 24 గంటలు కరెంట్ ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ. దీనిపై ప్రధాని బహిరంగ చర్చకు సిద్ధమా? బిజెపిలో కుటుంబ పాలన లేదా? కర్ణాటకలో అవినీతిపై ప్రధాని ఎందుకు మాట్లాడరు? భారత్ బయోటెక్‌కు ప్రధాని వచ్చినప్పుడు సీఎం కెసిఆర్‌ను ఎందుకు పిలవలేదు, అక్కడి నుండే కదా ప్రధాని-సిఎం మధ్య దూరం పెరిగింది అని తలసాని తెలిపారు. తిరుపతికి ఇప్పటికే అనేక రైళ్లు ఉన్నాయని, కొత్తగా రైలునివేసి ప్రారంభించడమేమిటని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ అయితే, మోడీ కుటుంబం అదానీ,కెసిఆర్ గురించి మాట్లాడే అర్హత మోడీకి ఉందా అని ప్రశ్నించారు.

# ఢిల్లీ కేపిటల్స్‌పై రాజస్థాన్ రాయల్స్ గెలుపు



## హ్యాట్రిక్ ఓటమి మూటగట్టుకున్న ఢిల్లీజట్టు

**గువాహతి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ రాతమారలేదు. ఐపిఎల్ 2023లో మరో ఓటమి మూటగట్టుకుంది. రాజస్థాన్ రాయల్స్‌తోశనివారం జరిగిన పోరులో ఢిల్లీకేపిటల్స్ 57 పరుగుల తేడాతో ఓడిపోయింది. పరాజయాలతో హ్యాట్రిక్ పూర్తిచేసింది. 200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 142 పరుగులుచేసింది. డేవిడ్ వార్నర్ 55 బంతుల్లో 65 పరుగులుచేసాడు. ఏడుఫోర్లు కూడా రాబట్టి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రాజస్థాన్ బౌలర్లలోట్రెంట్ బౌల్ట్ చాహల్‌లు చెరో మూడు వికెట్లతో మెరుపులు మెరిపించారు. అశ్విన్‌కు రెండు వికెట్లు దక్కాయి. భారత లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకేపిటల్స్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. తొలి ఓవర్ వేసిన బౌల్ట్ పృథ్వీషా, మనీశ్‌పాండేలను వరుసబంతుల్లో ఔట్‌చేసాడు. రైలీ రోసో 14 పరుగులతో మరోసారి విఫలం అయ్యాడు. లలిత్‌యాదవ్ 24 బంతుల్లో 38 పరుగులుచేసి ఐదు బౌండరీలు సాధించాడు. మరో ఎండ్‌లో వార్నర్ నెమ్మదిగా ఆడాడు. దాంతో అవసరమైన రన్‌రేట్ ఓవర్‌ఓవర్‌కు పెరుగుతూ వచ్చింది.
నాలుగో వికెట్‌కు వార్నర్‌తోకలిసి 64 పరుగులు జోడించిన తర్వాత లలిత్‌యాదవ్ ఔట్ అయ్యాడు. కాసేపటికే అక్షర్‌పటేల్ రెండు, రోవహన్‌పావెల్ రెండు పరుగులతో వెంటవెంటనే ఔట్ అయ్యారు. వార్నర్ నిలబడ్డా మరీ నెమ్మదిగా ఆడటంతో అర్థ సెంచరీచేసాడే తప్ప జట్టును గెలిపించలేదు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 199 పరుగులుచేసింది. జోస్ బట్లర్ 51 బంతుల్లో 79 పరుగులుచేసాడు. 11 ఫోర్లు, ఒకసిక్స్‌కూడా సాధించాడు. మరో ఓపెనర్ యశస్విజైస్వాల్ 31 బంతుల్లోనే 60 పరుగులుచేసాడు. 11ఫోర్లు ఒకసిక్స్ సాధించాడు. ఢిల్లీ బౌలర్లపై బౌండరీల వర్షంకురిపించాడు. చివరిలో షిమ్రన్ హిట్‌మెయిర్ 21 బంతుల్లో 39 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు.
రాయల్స్‌లో ఓపెనర్లు జైస్వాల్‌శుభారంభంచేసాడు. ఖలీల్ అహ్మద్‌వేసిన తొలి ఓవర్‌లో జైస్వాల్ ఫోర్లు కుపి రించాడు. ఢిల్లీ కేపిటల్స్‌ను ఓ ఆట ఆడుకున్నాడు. రాజస్థాన్ స్కోరు బోర్డు రాకెట్‌వేగంతో దూసుకు పోయింది. తొలి వికెట్‌కు 98 పరుగులుజోడించిన తర్వాత జైస్వాల్ ఔట్ అయ్యాడు. కాసేపటికే కెప్టెన్ సంజూ శాంసన్ డకౌట్‌కాగా రియాన్‌పరాగ్ ఏడుపరుగులతో నిరాశ పరిచారు. అప్పటివరకూ నెమ్మదిగా ఆడిన జోస్ బట్లర్ జోరుపెంచి ఫోర్ల వర్షం కురిపించాడు. హెట్‌మెయిర్ కూడా రెచ్చిపోవడంతో రాయల్స్ స్కోరు పరుగులుపెట్టింది. రాజస్థాన్‌కు భారీ స్కోరు వచ్చింది.



# ధోనీ కెప్టెన్సీపై నోడౌట్

## చికాకు రప్పించడంలో నంబర్ వన్: రాబిన్ ఊతప్ప

**చెన్నై:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఎంఎస్ ధోనీ నేతృత్వంలోని చెన్నై సూపర్‌కింగ్స్ ఈరోజు ముంబయి ఇండియన్స్‌తో తలపడుతోంది. గుజరాత్ టైటాన్స్‌చేతిలో ఓడిన చెన్నై లఖ్‌నవూమీద పోరాడి 12 పరుగుల తేడాతో విజయం సాధించింది తొలిమ్యాచ్‌లో విజయం అనంతరం ధోనీ కెప్టెన్సీ పై టీమిండియా మాజీక్రికెటర్ వీరేంద్రసెహ్వాగ్ అసంతృప్తి వ్యక్తంచేసారు. ఇంతకుముందున్న పదునైన కెప్టెన్సీ పటిమలేదన్నాడు. అయితే సెహ్వాగ్ వ్యాఖ్యలకు విభిన్నంగా మాజీ ఆటగాడు రాబిన్ ఊతప్ప స్పందించాడు. ధోనీ కెప్టెన్సీ సామర్థ్యంపై ఎలాంటి అనుమానాలు అనవసరమన్నాడు. ధోనీ ప్రత్యర్థిగా ఆడాలంటే చాలా చికాకు వస్తుందని అన్నాడు. గతంలో సిఎస్కేకుప్రత్యర్థిగా చాలా మ్యాచ్‌లు ఆడానని, నాకు ఎప్పుడూ చికాకు వచ్చేదని, ధోనీ ఆడే సమయంలో తాను ఇరిటేట్ అయ్యేవాడినని ఒక మ్యాచ్‌లో హేజిల్‌వుడ్ బౌలింగ్‌చేస్తే ఫైన్‌లెగ్‌లో ఎవరినీ ఉంచేవాడుకాదని, ఒకే ఆఫ్‌సైడ్‌వేస్తాడు కాబటి బౌండరీ కొట్టాలని భావించేవాడినని కానీ అదే బంతికి పెవిలియన్‌కు చేరా. ఎక్కడికైతే కొట్టకూడదని బ్యాటర్లు భావిస్తారో ఆవైపే ఆడేలా చేయడం ధోనీ ప్రత్యేకత. బ్యాటర్‌మైండ్‌తో ఎంఎస్ ఆడతాడు. విభిన్నంగా ఆలోచించే అవకాశం బ్యాటర్లకు ఇవ్వడు. బౌలర్లకు ఎన్నో ఛాన్స్‌లిస్తాడని, ఎక్కడ వేయాలని వారు భావిస్తారో ముందే పసిగట్టేస్తాడని దేవదుత్ పడిక్కల్ బంతిని పైకి లేపేస్తాడు. ఆతడు ఆలాంటి షాట్లు బాగా ఆడతాడు. ఇలాంటి షాట్లనే ఆడేలా ఆతడిపై ఒత్తిడితెచ్చి మరీధోనీ తన బౌలర్లతో వికెట్ తీయిస్తాడు. దీనితో ఫైన్‌లెగ్ స్థానంనుంచి ఫీల్డర్‌ను లెగ్‌గల్లీప్లేస్‌కు తెస్తాడని ఊతప్ప అన్నాడు. గతసీజన్‌లో చెన్నైకు ఆడిన ఊతప్ప అంతకుముందు రాజస్థాన్ రాయల్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు,ముంబయి ఇండియన్స్‌కు కూడా ఆడాడు.

## ఐకాన్‌స్టార్‌కు వార్నర్ వెరైటీ బర్త్‌డే విషెస్



**న్యూఢిల్లీ:** ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు సినిమాలంటే ఎంత ఇష్టమో వేరే చెప్పాల్సిన పనిలేదు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌నటించిన పుష్ప, అలవైకుంఠపురంలో సినిమాలను వార్నర్ బాగా ఫాలో అయ్యాడు. వైకుంఠపురం సినిమాలోని బుట్టబొమ్మ పాటకు మైదానంలో కాలుకదిపాడుకూడా. అలాగే క్రికెటర్లలో మొట్టమొదటిసారి పుష్పస్టైల్‌చూపించిందికూడా వార్నరే. వార్నర్ ఒక్కడే కాదు ఆతడి పిల్లలకు కూడా ఇష్టం. అందుకే అల్లు అర్జున్ బర్త్‌డే సందర్భంగా ఆతనికి విడియోద్వారా ఆసీస్‌స్టార్ విషెస్ పంపాడు. హ్యాపి బర్త్‌డే టు అల్లు అర్జున్ అని వార్నర్ పేర్కొనట్లుగా విడియో ఉంది. ఇక చివరిలో అయితే ఆతని చిన్నారి కూతురుకూడా హ్యాపిబర్త్‌డే టుయు పుష్ప అని విషెస్ చెప్పింది. తాముకూడా పుష్ప2 కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని వార్నర్ ఈవిడియోలో చెప్పాడు. ఈవిడియోను ఫ్యాన్స్ నెట్టింట వైరల్‌చేస్తున్నారు. అల్లు అర్జున్‌క్రేజ్ మామూలుగా లేదనిఈ విడియో సాక్ష్యం చాలని ఫ్యాన్స్ పోస్టులు వెల్లువెత్తించారు.

## ఐపిఎల్ సీజన్లలో వార్నర్ రికార్డ్‌బ్రేక్



**గువాహతి:** ఢిల్లీ కేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ ఐపిఎల్‌లో అరుదైన మైలురాయిని చేరాడు. రాజస్థాన్ రాయల్స్‌తోజరిగిన మ్యాచ్‌లో 33 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద వార్నర్ ఐపిఎల్‌లో ఆరువేల పరుగుల మార్క్ అందుకున్నాడు. 165 ఇన్నింగ్స్‌లోనే వార్నర్ ఈ ఫీట్ సాధించాడు. కోహ్లీ, ధావన్‌ల రికార్డును బ్రేక్ చేసి ఐపిఎల్‌లో అతితక్కువ ఇన్నింగ్స్‌లో ఆరువేల పరుగుల మార్క్ అందుకున్న తొలి విదేశీ ఆటగాడిగానిలిచాడు.
ఇదే ఆరువేల పరుగూల మార్క్ అందుకోడానికి కోహ్లీ 188 ఇన్నింగ్స్, శిఖర్‌ధావన్ 199 ఇన్నింగ్స్‌లు తీసుకున్నారు. కానీ వార్నర్‌కు మాత్రం 165 ఇన్నింగ్స్‌లోనే రికార్డు దక్కింది. ఇక ఐపిఎల్‌లో అత్యధికపరుగులచేసిన జాబితాలో వార్నర్‌మూడోస్థానంలో ఉన్నాడు. తొలిస్థానంలో కోహ్లీ 6727 పరుగులు, 225 మ్యాచ్‌లతో ఉంటే శిఖర్‌ధావన్ 6370 పరుగులు 208 మ్యాచ్‌లతో రెండోస్థానంలోనిలిచాడు. ఐపిఎల్‌లో నాలుగువేలకంటే ఎక్కువ పరుగులుచేసిన బ్యాటర్లలో వార్నర్ బ్యాటింగ్ యావరేజ్‌ది బెస్ట్ అని చెప్పాలి. వార్నర్ సగటు 42.28 కాగా, స్ట్రైక్‌రేట్ 140.08గా ఉంది. ఇకస్ట్రైక్‌రేట్ పరంగా ఎబి డివిలియర్స్ 151.68, క్రిస్‌గేల్ 148.906 తర్వాత వార్నర్‌కు మాత్రమే 140 స్ట్రైక్‌రేట్ కలిగి ఉన్నట్లు తేలింది.

## ఐపిఎల్ మ్యాచ్‌లో కావ్యమారన్ హిప్‌హిప్ హుర్రే



**ముంబయి:** ఐపిఎల్ 16వ సీజన్‌లో రెండో ఓటమిని సన్‌రైజర్స్ చవిచూసినా ఆ జట్టు ఫ్రాంచైజీ యజమాని కావ్యమారన్‌మాత్రం చిరునవ్వుతోనే కనిపిస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో లక్నో జట్టు విజయం సాధించింది. హైదరాబాద్ ఓడినా సన్‌రైజర్స్ యజమాని కావ్య మారన్‌మాత్రం నెట్టింట్లో వైరల్ అవుతోంది. హైదరాబాద్ నిర్దేశించిన 122 పరుగుల లక్ష్యఛేదనకు లక్నో బ్యాటర్లు బరిలోకి దిగారు. అయితే మంచి ఫామ్‌లో ఉన్న కైల్ మేయర్స్ రెండుఫోర్లు కొట్టి ఊపుమీదున్నాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లోను అర్థశతకాలు బాదిన మేయర్ మరోసారి భారీ స్కోరు చేస్తాడేమోనని అంతా భావించారు. ఇంపాక్ట్‌ప్లేయర్ ఫరూఖి వేసిన బంతికి భారీ షాట్‌కు యత్నించి మయాంక్ అగర్వాల్‌చేతికి చిక్కాడు. దీంతో 13 పరుగులకే మేయర్స్ పెవిలియన్‌కు చేరాడు. ఈ క్రమంలో కావ్య మారన్ ఆనందంతో చేసిన హంగామా సోషల్‌మీడియాలో వైరల్ అయింది. చివరికి మ్యాచ్ ఓడిపోవడంతో ఆమె సంతోషం అంతా ఆవిరైపోయింది. ప్రస్తుతం ఈ విడియోనెట్టింట వైరల్ అవుతోంది.

# ముద్రా రుణాలు రూ.23.2 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ప్రధాన మంత్రి ముద్రా యోజన పథకం (పిఎంఎంవై) కింద 40.82 కోట్ల మంది లబ్ధిదారులకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు రూ.23.2 లక్షల కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 8, 2015న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన పిఎంఎంవై పథకం ద్వారా చిన్న, సూక్ష్మ పారిశ్రామికవేత్తలకు 10 లక్షల రూపాయల రుణాన్ని అందిస్తారు. దీని కింద బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు అర్హులైన లబ్ధిదారులకు రుణాన్ని అందచేస్తాయి.




పిఎంఎంవై 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి మార్చి 24, 2023 నాటికి 40.82 కోట్లమంది లబ్ధిదారులకు సుమారు రూ.23.2 లక్షల కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అలాగే మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి ఎంఎస్‌ఎంఇల వృద్ధి భారీగా దోహదపడింది. దేశీయ ఉత్పత్తులు భారీగా పెరిగాయని కూడా ఆమె అన్నారు. పిఎంఎంవై అట్టడుగు స్థాయిలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాల కల్పనలో సహాయపడింది. ముఖ్యంగా ఈ పథకం కింద 68శాతం ఖాతాలు మహిళా పారిశ్రామికవేత్తలకు చెందినవి కాగా, 51 శాతం ఖాతాలు ఎస్‌సి, ఎస్‌టి, ఎబిసి వర్గాలకు చెందినవి. భారత్‌లో తయారీకి ఎంఎస్‌ఎంఇలు ఊతమిస్తున్నాయని, వాటి ఏర్పాటుకు ముద్ర యోజన పథకం ఉపయోగపడుతోందని చెప్పారు. ఈ పథకం వల్ల క్షేత్ర స్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపడడంతో పాటు దేశం ఆర్థికంవృద్ధి చెందుతోందని చెప్పారు. ఈ పథకంలో మూడు రకాల రుణాలుఉంటాయి. శిశు రుణాల కింద రూ.50వేల వరకు, కిశోర రుణాల కింద రూ.50వేల నుంచి రూ.5లక్షల వరకు, తరుణ్‌రుణాల కింద రూ.5-10లక్షల మేర ఆర్థికతోడ్పాటు అందిస్తారు. లబ్ధిదారులు మూల ధనంలో పది శాతాన్ని సమకూర్చుకుంటే, మిగతా 90శాతాన్ని రుణంగా అందుకోవచ్చు. అయితే మొత్తంరుణాల్లో 83శాతం రుణాలు శిశు రుణాలు ఉండగా, 15శాతం కిశోర్ రుణాలు ఉన్నాయి. తరుణ్ రుణాలు రెండు శాతం మాత్రమే ఉండడం విశేషం. కొవిడ్ సమ యంలో అడ్డంకులు ఎదురైనప్పటికీ ఈ పథకానికి సంబంధించి అనుకున్న లక్ష్యాలు సాధించినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

# వాణిజ్యం

## చందాకొచ్చర్ దంపతులపై సిబిఐ చార్జిషీట్

**ముంబై, ఏప్రిల్ 8:** ఐసిఐసిఐ బ్యాంకు మాజీఎండి, సిఇఒ చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్, విడియోకాన్ గ్రూప్ వ్యవస్థాపకుడు వేణుగోపాల్ ధూత్‌లపై సిబిఐ ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు అధికారులు శనివారం తెలిపారు. రూ.3,250 కోట్ల రుణం మోసం కేసులో భాగంగా భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్లు 120-బి నేరపూరిత కుట్ర, 409 నేరపూరిత విశ్వాస ఉల్లంఘన, అవినీతి నిరోధక చట్టంలోని నిబంధనల కింద



ఛార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. విడియోకాన్ గ్రూపునకు అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలతో ఐసిఐసిఐ బ్యాంకు సిఇఒగా 2018లో చందా కొచ్చర్ వైదొలిగారు. 2012లో బ్యాంకు సిఇఒ హోదాలో రూ.3,250 కోట్ల రుణం మంజూరు చేయడం, అది నిరర్థక ఆస్తిగా మారడంతో తద్వారా ఆమె కుటుంబం లబ్ధి పొందినట్లు సిబిఐ ఆరోపించింది. ఈ కేసులో భాగంగానే తాజాగా వేణుగోపాల్ ధూత్, చందాకొచ్చర్‌తో పాటు ఆమె భర్తపై సిబిఐ అధికారులు ఛార్జిషీట్ దాఖలు చేశారు.

# మాంద్యంలోనూ భారత్ వెలుగులు: ఐఎంఎఫ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు రోజురోజుకూ దారుణంగా మారుతున్నాయి. దీనికి కరోనా నుంచి రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వరకు అనేక కీలక కారణాలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రపంచ ఆర్థిక వృద్ధి ఎలా ఉండనుందనే దానిపై ఐఎంఎఫ్ చీఫ్ సంచలన ప్రకటన చేశారు. 2023లో ప్రపంచ ఆర్థిక వృద్ధి 3శాతం కంటే తక్కువగా ఉండనుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా తెలిపారు. మరికొంత కాలం పాటు ఆర్థిక కార్యకలాపాలు మందంగానే కొనసాగుతాయని ఆమె తెలిపారు. రానున్న ఐదేళ్లలో 3శాతం కంటే తక్కువ వృద్ధి నమోదు కానుందని వెల్లడించారు. 1990 నుంచి ఇది అత్యల్పంగా ఉంది. గడచిన రెండు దశాబ్దాల సగటు 3.8శాతం కంటే తాజా అంచనాలు తక్కువగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ యేడాది ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్, చైనాల వాటా సగం ఉంటుందని ఐఎంఎఫ్ తాజా నివేదికలో వెల్లడించింది. అల్పాదాయ దేశాలకు వృద్ధి మందగమనం చాలా పెద్ద దెబ్బ అని ఆమె అన్నారు. దీని కారణంగా ఆయా దేశాల్లో పేదరికం, ఆకలి కేకలు మరింతగా పెరగవచ్చని తెలిపారు. ఇలాంటి సందర్భంలో వచ్చే వారు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని అత్యంత ముఖ్యమైన సమస్యలను విధాన రూపకర్తలు చర్చించనున్నారు. భారీగా వడ్డీరేట్ల పెంపులు జరుగుతున్న క్రమంలో ఈ సమావేశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందినదేశాల్లో 90శాతం తమ వృద్ధి రేటులో తగ్గుదలను అంచనా వేస్తున్నాయని ఐఎంఎఫ్ చీఫ్ పేర్కొన్నారు. చిన్న దేశాలకు ఎగుమతుల డిమాండ్ తగ్గుదల కారణంగా రుణ ఖర్చులు అధికమైతాయని ఐఎంఎఫ్ తెలిపింది. అయితే 2008 సంక్షోభం తర్వాత గ్లోబల్ బ్యాంకింగ్ వ్యవస్థలో తాజా సంక్షోభం చాలా దేశాల్లో ప్రకంపనలు సృష్టించడంపై చర్చ కొనసాగుతోంది.




# బంగారం ధరల్లో అనిశ్చితి..

**ముంబై, ఏప్రిల్ 8:** భారత దేశంలో బంగారం ధరలలో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటున్నాయి. విపరీతంగా బంగారం ధరలు పెరగడం, ఆపై కొద్దిగా బంగారం ధరలు తగ్గడం నిత్యకృత్యంగా మారింది. బంగారం ధరలు 60వేల రూపాయల మార్కును చేరుకుంటాయని గత కొంతకాలంగా చెబుతున్నదే నిజమైంది. ప్రస్తుతం 60వేలను దాటి కొనసాగుతున్న బంగారం ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రజలకు బంగారం కొనుగోలు చేయాలని పరిస్థితిని తీసుకువచ్చాయి. ఇదిలా ఉండగా, శనివారం బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. దీంతో హైదరాబాద్‌లో శనివారం బంగారం ధర 22 క్యారెట్లు రూ.55,800గా ఉండగా, 24క్యారెట్ల 10గ్రాముల బంగారానికి రూ.60,870గా ట్రేడవుతున్నాయి. విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ తదితర ప్రధాన నగరాలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,800లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,870గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,950గా ఉండగా, 24 క్యారెట్లు 10గ్రాముల పసిడి ధర రూ.61,020గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,800గా ఉంది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 60,870గా కొనసాగుతోంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,850గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,920గా ఉంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి బంగారం ధరలలో తగ్గుదల పెద్దగా ఉంటుంది అన్న భావన నిపుణులలోనూ వ్యక్తం కావడం లేదు. అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలలో గణనీయంగా మార్పులు జరుగుతాయని భావిస్తున్నారు. బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు. బంగారం ధర 70వేల రూపాయలకు చేరుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని చెబుతున్న పరిస్థితి ఉంది. అంతర్జాతీయంగా ఉన్న పరిస్థితులతో పాటు, గత కొంతకాలంగా బంగారం ధరల ట్రెండ్ ఈ అనుమానానికి కారణంగా మారింది.




# వడ్డీరేట్లు పెంచిన కోటక్ మహీంద్రా

**ముంబై, ఏప్రిల్ 8:** ఇటీవల ఆర్‌బిఐ తీసుకున్న చర్యల కారణంగా ఎఫ్‌డిలపై వడ్డీని పెంచుతున్నట్లు కోటక్ మహీంద్రా బ్యాంకు వెల్ల డించింది. ఈ బ్యాంకు ఇప్పుడు 7 రోజుల నుంచి 10సంవత్సరాల్లో మెచ్యూర్‌అయ్యే డిపాజిట్లపై వడ్డీరేట్లను సాధారణ ప్రజలకు 2.75శాతం నుంచి 6.20 శాతానికి పెంచింది. అలాగే సీనియర్ సిటిజన్లకు 3.25శాతం నుంచి 6.70శాతం వరకు అందిస్తోంది. 390 రోజుల కంటే 12 నెలల 25 రోజుల నుంచి 2 సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు సాధారణ వ్యక్తులకు గరిష్టంగా 7.20శాతం వడ్డీ, సీనియర్ సిటి జన్లకు 7.70శాతం వడ్డీరేటు అందిస్తుంది. 91-120 రోజులమధ్య మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 4శాతం వడ్డీ లభిస్తుంది. అలాగే 180 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 6.50 శాతం అందిస్తుంది. అయితే 181రోజుల నుంచి 363 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 6శాతం వడ్డీరేటును అందిస్తుంది. 364 రోజుల్లో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు 6.25శాతం, 365 రోజుల నుంచి 389 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు 7శాతం వడ్డీ అందిస్తుంది. అలాగే 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై వడ్డీరేటు 7.00 శాతంగా ఉంది. మూడేళ్ల లేదా అంతకంటే ఎక్కువ కాలవ్యవధి ఉన్న డిపాజిట్లపై వడ్డీరేటు 6.50శాతం, కానీ నాలుగేళ్లలోపు ఉన్న డిపాజిట్లపై 6.25శాతం మాత్రమే వడ్డీ అందిస్తుంది. అయితే కోటక్ మహీంద్రా బ్యాంకు వద్ద ఫిక్స్‌డ్ డిపాజిట్ కనిష్టంగా రూ.5వేలతో ప్రారంభించ వచ్చు. అయితే దీనికి గరిష్ట పరిమితి లేదు. అలాగే ఖాతాదారులు నెట్ బ్యాంకింగ్ ద్వారా కూడా ఎఫ్‌డిల్లో పెట్టుబడి పెట్టవచ్చని బ్యాంకు తన వెబ్‌సైట్‌లో పేర్కొంది.




# చాట్‌జిపిటి నుంచి శాంసంగ్ రహస్యాలు లీక్

**సియోల్, ఏప్రిల్ 8:** ప్రముఖ సౌత్ కొరియా ఎలక్ట్రానిక్ దిగ్గజం శాంసంగ్‌కు చెందిన రహస్య సమాచారం చాట్‌జిపిటి చేతికి చిక్కింది. కంపెనీకి చెందిన రహస్య సమాచారాన్ని తెలుసుకునేందుకు వీలుగా శాంసంగ్ ఉద్యోగులు చాట్‌జిపిటికి అనుమతి ఇచ్చారు. ఇలా 20 రోజుల్లో మూడుసార్లు కాన్ఫిడెన్షియల్ డేటా చాట్‌జిపిటికి యాక్సెస్ ఇవ్వడంతో తప్పిదానికి కారణమైన ఉద్యోగుల్ని సంస్థ తొలగించినట్లు తెలుస్తోంది. కానీ ఉద్యోగుల తొలగింపుపై శాంసంగ్ స్పందించలేదు. సెమీ కండక్టర్ విభాగానికి చెందిన ఉద్యోగులకు ఆఫీస్ వర్క్ విషయంలో ఏదైనా సమస్యలు తలెత్తి వాటిని పరిష్కరించేందుకు వీలుగా చాట్‌జిపిటిని వినియోగించేందుకు శాంసంగ్ అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో ఆ విభాగంలో పనిచేసే ఓ ఉద్యోగి కొత్త ప్రోగ్రామ్ గురించి సోర్స్‌కోడ్ కావాలని చాట్‌బాట్‌ను కోరాడు. అందుకు శాంసంగ్ సెమీకండక్టర్‌కు సంబంధించిన అత్యంత సున్నితమైన డేటాను చాట్‌జిపిటికి షేర్ చేశాడు. ఈ అంశంపై శాంసంగ్ సిఇఒ హాన్ జోంగ్ హీ ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారని ఒక నివేదిక వెల్లడించింది. చాట్‌జిపిటి వినియోగం విషయంలో సిబ్బంది అలసత్వం వహించరాదని వార్నింగ్ ఇచ్చినట్లు పేర్కొంది. అంతేకాకుండా చాట్‌జిపిటి లాంటి థర్ట్ పార్టీ చాట్‌బాట్‌ల అవసరం లేకుండా సొంత చాట్‌బాట్‌లను తయారుచేసే పనిలో శాంసంగ్ నిమగ్నమైందని రిపోర్ట్ తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.